వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 12, జనవరి 2025 | 16 పేజీలు




# మల్లన్న జాతరకు వెళ్దొద్దామా..



**ఐనవోలు,ప్రభాతవార్త:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో రెండో పెద్ద జాతరగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ప్రతి ఏడాది మకర సంక్రాంతికి ముందు ఉత్సవాలు ప్రారంభమై ఉగాది వరకు అత్యంత వైభవంగా కొనసాగుతుండడం ఈ ఆలయ విశిష్టత. నేడు ధ్వజరోహణ కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం కాగా 13న భోగి పర్వదినం, 14న మకర సంక్రాంతి ఈ మూడు రోజుల్లో రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఇప్పటికే భక్తుల సౌకర్యార్థం కోసం ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా దేవాదాయ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు ఏర్పాట్లు చేయడంలో నిమగ్న మయ్యారు.



2 లో..

- ముస్తాబైన ఐనవోలు దేవస్థానం
- నేడు ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభం
- రేపు భోగి, 14న సంక్రాంతి రోజున ప్రధాన జాతర
- ఏర్పాట్లు చేస్తున్న అధికార యంత్రాంగం
- నిఘా నేత్రాల నీడలో మల్లన్న జాతర
- భారీ బందోబస్తు నిర్వహించనున్న పోలీసులు

# మరో యువకుడిని మింగేసిన బెట్టింగ్ యాప్

2 లో..





- వరంగల్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్‌తో మరో యువకుడు బలి..
- ఆన్‌లైన్ బెట్టింగ్‌తో రూ.30 లక్షలు పోగొట్టుకున్న లైశెట్టి రాజ్‌కుమార్..
- తండ్రిని రూ.4లక్షలు కావాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన యువకుడు..
- డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంట్లో ఉరేసుకుని చనిపోయిన రాజ్‌కుమార్

**హన్మకొండ బ్యూరో, ప్రభాత వార్త:** ఉద్యోగ అన్వేషణలో భాగంగా పట్నం పోయాడు. అక్కడ స్నేహితుల ద్వారా అంటిన ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం చివరకు ఆ యువకుడి ఆయువు మింగేసింది. ఆన్ లైన్ బెట్టింగ్స్‌కు బానిసగా మారిన యువకుడు.. అప్పుల భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన వరంగల్ జిల్లాలో జరిగింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ జిల్లాలో ఆన్‌లైన్ బెట్టింగ్ తో మరో యువకుడు బలి అయ్యాడు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో లైశెట్టి భాగ్యలక్ష్మి కుమారస్వామిల మూడవ కొడుకు లైశెట్టి రాజు కుమార్ (26) అనే యువకుడు..ఆన్ లైన్ బెట్టింగులో సుమారు రూ.30 లక్షలు పోగొట్టుకోవడంతో మనస్తాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు రాజ్ కుమార్ తండ్రి కుమారస్వామి కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.ఇతనికి ముగ్గురు కుమారులు..



16లో..

# పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ స్థాయిలో మెరుగుపరచాలి..

- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**ప్రభాతవార్త ,జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. మే 15 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల..

# తరగతి గదిలో దేశ భవిష్యత్..




2లో..



**హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త:** తరగతి గదిలో దేశ భవిష్యత్ నిర్దేశించ బడుతుందన్న మహా నుభావుల మాటలు నిజం చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి సేవకుడిగా వుండాలనే ఉన్నతమైన లక్ష్యంతో శాసన మండలి ఎన్నికల్లో వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ..

- దేశ రక్షణలో సైనికుడు.. సమాజ రక్షణలో టీచర్ ..
- ఒకరు బోర్డర్ కోసం మరొకరు సమాజం కోసం...
- వరంగల్ ,ఖమ్మం,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో .. సబ్బండ వర్గాల సోపతి .. సుందర్ రాజ్ యాదవ్..
- సన్నిహితుల సమక్షంలో స్వయం ప్రకటిత ...

# మల్లన్న జాతరకు వెళ్దొద్దామా...





మొదటిపేజీ తరువాయి

ఆలయ పరిసరాల్లో మూడు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఉండగా జాతరలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సబ్‌స్టేషన్ నుండి ప్రత్యేకంగా 200 కెవి ఫీడర్ ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉన్న మూడు బోర్లతో నీటిని నిల్వ చేసి టాప్స్ ద్వారా వదులుతున్నారు. మిషన్ భగీరథ నుండి తాగు నీటి కోసం నల్లాలతో పాటు ఆలయం నుండి ఐదుచోట్ల తాగునీటి కోసం ఏర్పాటు చేశారు. మూడు చోట్ల శాశ్వత మరుగు దొడ్లు ఏర్పాటు చేశారు. గత ఏడాది నుంచే మల్లన్న సదన్(వసతీ గృహాలు)విశాలమైన రేకుల షెడ్లు, అన్నదాన సత్రం అందుబాటులో ఉన్నాయి .జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 120 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులు ఆలయ పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకొని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించనున్నారు.

### సర్వాంగ సుందరంగా మల్లన్న క్షేత్రం

ఆలయాన్ని విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల సౌకర్యార్థం కోసం చలవ పం దిళ్లు,మునపటి కంటే భారీగా క్యూ లైన్లు, ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు సూచన మేరకు వీవీఐపీ దర్శనానికి టికెట్ కేటాయించి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేశారు. భక్తుల తాకిడిని తట్టుకునే విధంగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. స్నానాల కోసం టాప్స్, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు స్నానాల ఘట్టాల వద్ద తాత్కాలిక తడకలను ఏర్పాటు చేశారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి పది వాటర్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేయనున్నారు.

### వైద్య సేవలు....

డిఎంఅండ్‌హెచ్ఓ ఆధ్వర్యంలో ఆరుగురు డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు మూడు షిఫ్టుల వారిగా విధులు నిర్వహించనున్నారు. అలాగే 108 వాహనం అందుబాటులో ఉంచనున్నారు.

### పారిశుద్ధ్య నిర్వహణ....

పారిశుద్ధ్య నిర్వహణకు 450 మంది సిబ్బందిని వినియోగిస్తున్నారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి 150 మంది, పంచాయతీ రాజ్ శాఖ గ్రామ పంచాయతీల నుండి 200 మంది, ఆలయం నుండి వంద మందిని ఏర్పాటు చేశారు. చెత్తను బయటపడేయకుండా పలుచోట్ల కుండీలను ఏర్పాటు చేశారు. చెత్త సేకరణకు వివిధ గ్రామాల నుండి పది ట్రాక్టర్లను వినియోగించనున్నారు.

### పోలీస్ సేవలు....

పోలీసులు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా బందోబస్తును పర్యవేక్షిం చనున్నారు. జాతర పార్కింగ్ స్థలాలను ఖరారు చేసి రూట్ మ్యాప్ విడుదల చేశారు. ప్రధాన రోడ్లపై చెక్ పోస్టు సిద్ధం చేశారు. .120 సిసి కెమెరాలు, నిఘా బృందాలు, షీటీంలు పనిచేయనున్నాయి. ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, మామునూర్ ఎసిపి తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై పస్తం శ్రీనివాస్ నేతృత్వంలో సుమారు 400 మంది పోలీసులు సిబ్బంది వీధులు నిర్వహించనున్నారు.

### ఆర్టీసీ బస్సులు....

హనుమకొండతో పాటు మరిన్ని డిపోల నుండి ప్రత్యేక బస్సుల ద్వారా జాతరకు భక్తులను చేర్చను న్నారు. వరంగల్ నుండి ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు ఐనవోలు కు బయలుదేరనుంది.కాజీపేట నుండి బస్సులను ఏర్పాటు చేశారు. ఐనవోలు, కొమురవెల్లి, వేముల వాడకు భక్తులు వెళ్లే విధంగా రూట్ మ్యాప్ సిద్ధం చేశారు.

### ఉద్యోగులు విధులు....

జాతరలో మూడు రోజులపాటు ఆర్డిఓ , తాసిల్దార్ విక్రమ్ కుమార్, ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఆర్ఐలు,వీఆర్ఏలు పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది విధులు నిర్వహించనున్నారు.

### భక్తులకు అన్ని వసతులు కల్పించాం
### ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు

జాతరలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నాం. చలువ పందిలతో పాటు భక్తుల రద్దీ దృష్ట్యా గతం కుమించి క్యూ లైన్లను ఏర్పాటు చేశాం.విఐపిలను దక్షిణం వైపు దర్శనం చేయిస్తాం.ప్రధానంగా నీరు పారిశుద్ధం విద్యుత్ పై దృష్టి పెట్టి ఎలాంటి కొరత లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం.అందరి సహకారంతో జాతరను విజయవంతం చేస్తాం.



# తరగతి గదిలో దేశ భవిష్యత్..





మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ అభ్యర్థిగా రంగంలోకి దిగడానికి స్వయం ప్రకటిత సుందర్ రాజ్ యాదవ్ చేసారు. శనివారం హన్మకొండ జిల్లా కేంద్రంలో ఆయన సన్నిహితుల మధ్య విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన కెరియర్ మొదట కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ప్రారంభమైనది అని అన్నారు. మలి తెలంగాణ ఉద్యమంలో అన్ని రకాల సామాజిక శక్తులను కూడగట్టి తెలంగాణ ఉద్యమ పోరాటానికి తను పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. సమాజంలో ఉన్నతమైన స్థానం టీచర్ది అని అన్నారు. టీచర్ లేనిది ఎవరు తమ తమ లక్ష గమ్యస్థానాలు చేరుకోలేరని అన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలాం, అంబేద్కర్ లాంటి గురువులు తనకు ఆదర్శం అన్నారు. హ్యూమన్ రిసోర్చ్ మీద పెట్టుబడి పెడితే అది తిరిగి గవర్నమెంట్ కు చాలా రిటర్న్ ఆదాయం వస్తుంది అన్నారు. ఎడ్యుకేషన్ ప్రాజెక్టు మీద పెట్టుబడి తో వ్యవసాయం బాగుపడ్డట్టు విద్యా వ్యవస్థ మీద పెట్టుబడి దేశ అభివృద్ధికి తోడ్పడు తుందన్నారు. ప్రభుత్వాలు పాజిటివ్ కొనుగోలు ఆలోచించి విద్యా వ్యవస్థపై గురువు లపై ఎంత పెట్టుబడి పెట్టిన అది తిరిగి సమాజం రాష్ట్రం దేశం అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రైవేటు టీచర్ల సమస్యలు, ప్రభుత్వ టీచర్ల సమస్యలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ విద్యా సంస్థలు ప్రతినిదులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు ,తన సన్నితులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# బోధనలో ఆధునిక మెలుకువలు పాటించాలి
## ప్రొఫెసర్. జ్యోతి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :**



ప్రపంచవ్యాప్తంగా ఆధునిక విద్యా బోధన కొనసాగుతుందని దీనికనుగుణంగా బోధనలో ఆధునిక మెలుకువలు పాటించాల్సిన అవసరంఎంతైనా ఉందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంచార్జ్ రీజినల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పీజీ) బోధన అధ్యాపకుల బోధనా మెలుకువలు ఓరియంటేషన్ కార్యక్రమంలో ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులలో విద్యార్థులు ప్రతి ఆదివారం తరగతులకు హాజరవుతున్నారని, విద్యార్థులకు బోధన విషయంలో ఎలాంటి రాజీ లేకుండా తరగతులు నిర్వహించడం జరుగుతుందని, అధ్యాపకులు శాస్త్రీయ అవగాహనతో బోధన విధానాన్ని కొనసాగించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్, సోషల్ సైన్స్, కామర్స్, ఎంబీఏ, లైబ్రరీసైన్స్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ బోధన అధ్యాపకులు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సిబ్బంది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# మరో యువకుడిని మింగేసిన బెట్టింగ్ యాప్

మొదటిపేజీ తరువాయి

మూడవ కుమారుడు రాజ్ కుమార్ ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా హనుమకొండలో ఫ్రెండ్స్‌తో కలిసి ఉంటూ కోచింగ్‌కు వెళ్లేవాడు. ఈ క్రమంలో స్నేహితుల ద్వారా ఆన్ లైన్ లో పేకాట బెట్టింగ్‌లకు అలవాటు పడ్డాడు. అయితే, డిగ్రీ పూర్తి చేసుకొని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అతడు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడ్డాడు. గత వారం రోజుల నుంచి రూ.4 లక్షలు కావాలని తండ్రిని రాజు కుమార్ వేధించేవాడు.అయితే, లైశెట్టి



రాజు కుమార్‌కు తండ్రి డబ్బులు ఇవ్వకపోవడంతో పలుమార్లు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. ఉదయం ఇంటికి తాళం వేసి తండ్రి బయటకు వెళ్లాడు. దీంతో లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న యువకుడు మనస్థాపంతో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇక, తండ్రి ఇంటికి వచ్చి చూసేసరికి విగతజీవిగా కనిపించిన కొడుకును చూసి కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులకు సమాచారం అందించడంతో వచ్చి కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.తన



కుమారుడు లాంటి ఎంతోమంది యువకులు ఇటువంటి ఆన్‌లైన్ మోసాలకు బలైపోతున్నారని ప్రభుత్వం ఆన్‌లైన్ బెట్టింగ్‌లను రద్దుచేసి ఇలాంటి మోసాల నుండి యువతను రక్షించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. ఈజీ మనీ కోసం ఎంతోమంది బెట్టింగులు ఆడుతున్నారు. వాటికి బానిసలుగా మారి అప్పుల పాలవుతున్నారు. వాటిని ఎలా తీర్చాలో అర్థం కాక చివరికి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాము ఇబ్బందులు పడటమే కాకుండా కుటుంబం మెత్తాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్నారు. యువతీయువకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈజీ మనీ కోసం ఆన్‌లైన్ బెట్టింగుల జోలికి మాత్రం వెళ్లవద్దంటూ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీంల ఏర్పాటు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా

## కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీములు ఏర్పాటు తో పాటు, గ్రామ సభల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు గ్రామాల వారిగా టీముల ఏర్పాటు, గ్రామ సభల షెడ్యూల్ తయారు చేయు అంశాలపై రెవెన్యూ, పంచాయతి రాజ్, వ్యవసాయ, డిఆర్డీఓ, పౌర సరఫరాలు, గృహ నిర్మాణశాఖ, మండల ప్రత్యేక అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి లబ్ధిదారులకు ఈ నాలుగు పథకాలు అందించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. రైతు భరోసా వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే ఇవ్వాలని తెలిపారు. వ్యవసాయ భూముల్లో ఇండ్లు నిర్మాణాలు, గోదాముల నిర్మాణం, రియల్ ఎస్టేట్, నాలా కన్వర్షన్, మైనింగ్ చేయు తదితర భూములకు నిలిపి వేయాలని తెలిపారు. తదుపరి గ్రామ సభలు నిర్వహించి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఆధారంగా కనీసం నెలల్లో 20 రోజులు పని చేసిన వారిని అర్హులుగా తీసుకోవాలని సూచించారు. రేషన్ కార్డులు మండల స్థాయిలో ఎంపిడివోలు, తహసీల్దార్ లు, ప్రజాపాలన దరఖాస్తులు ప్రామాణికంగా తీసుకుని ఇంటి స్థలం ఉన్న పేదలకు, క్షేత్రస్థాయిలో విచారణ టీములు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు వివరాలు సేకరించి 24 వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి తుది జాబితా తయారు చేయాలని తెలిపారు. 25, 26 తేదీల వరకు డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల సమావేశంలో పథకాలు అమలుపై దిశానిర్దేశం చేశారని తెలిపారు. రైతు భరోసా 26 నుండి ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, సాగులో ఉన్న భూమికి మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి, టైమ్ లైన్ ప్రకారం వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, వ్యవసాయ, రెవెన్యూశాఖ అధికారులు విచారణ చేసి నాళాలు, లే అవుట్స్, ఇతరత్రా నిర్మాణాలు జరిగిన భూములు ధరణి నుండి తొలగించాలని గ్రామసభలు నిర్వహించి అర్హుల, అనర్హుల జాబితా తయారు చేయాలని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా వ్యవసాయానికి పనికి రాని భూములను తొలగించాలని ఆదేశించారు సూచించారు. వ్యవసాయ యోగ్యం లేని భూములను పోర్టల్ నుండి తొలగించాలని, గ్రామ సభలు నిర్వహించాలన్నారు. క్షేత్ర స్థాయిలో 1620 తేదీ వరకు విచారణకు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది తో టీములు ఏర్పాటు చేసి గ్రామసభలు నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలని, ప్రజలకు సమాచారం తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వెరిఫికేషన్, గ్రామ సభల షెడ్యూల్ తయారు చేయన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో వ్యవసాయ భూమి లేని



కుటుంబాలు కనీసం 20 రోజుల పనిదినాలు చేసి ఉండాలని, అట్టి కుటుంబాల వారు మాత్రమే అర్హులు న్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉన్న కుటుంబాలను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. 26 నుండి నూతన రేషన్ కార్డులు జారీకి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులు ఆధారంగా విచారణ చేయాలన్నారు. తహసీల్దార్. మండల స్థాయిలో నోడల్ అధికారులు గా ఉంటారని, తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారికి కులగణన జాబితా ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ, గ్రామసభలు నిర్వహణ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సర్వే 96 శాతం పూర్తి అయిందని, వాటిలో 5 శాతం సూపర్ చెక్ చేయాలని, అర్హుల జాబితా ప్రకారం గ్రామ సభలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులు 1.26.లక్షలు న్నాయని తెలియచేస్తూ గ్రీవెన్సు పోర్టల్ లో పిర్యాదు చేయొచ్చని గృహ నిర్మాణ శాఖ పిడి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించాలని అన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డిఓ నరేష్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, గృహ నిర్మాణశాఖ పిడి లోక్యానాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నది ఉన్నట్టు అంటే ఉలుకు ఎక్కువ.. కాంగ్రెస్ నాయకులు

మలహార్ రావు, జనవరి 11, ప్రభాతవార్త

ఎప్పుడు మీ నాయకుని మీద అర్ధరహిత ఆరోపణలు చేయలేదని, వాస్తవ ఆరోపణలే చేసామని అన్నారు...మీ నాయకుడు పుట్ట మధు గత పదేళ్ల అధికార పార్టీలో,అధికారంలో ఉన్నప్పుడు నిజంగా ప్రజల మీద ప్రేమే ఉంటే తాడిచర్ల డేంజర్ జోన్ లోని నివాస గృహాలను సేకరించి ఇళ్లకు నష్టపరిహారం ఇప్పించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే వాళ్ళు కదా అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు.మీరు మీ నాయకుడు పుట్ట మధు తాడిచర్ల డేంజర్ జోన్ ప్రజలకోసం ధర్నాలు చేశారా..? అబద్దానికి కూడా ఓ హద్దు ఉంటదని, మీరు నిజమైన ధర్నా చేస్తే మీ మీద ఏ ఏ సెక్షన్ల కింద కేసులు చేశారో పత్రికా ముఖంగా ప్రజలకు తెలియజేయాలనీ అన్నారుమీ స్వార్థ, ఆర్థిక ప్రయోజనాల కోసం అమాయక ప్రజలకు మాయ మాటలు చెప్పి మభ్యపెట్టి ధర్నా చేపించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు...మిమ్ములను పోలీస్ స్టేషన్ లో కూర్చోపెడితే భూనిర్వాశితుల కమిటీ అధ్యక్షుడు వచ్చి తన సొంత పూచీకత్తు మీద రాసి ఇచ్చి మిమ్ములను స్టేషన్ నుండి తీసుకువచ్చింది నిజం కాదా అని అన్నారు.పదేళ్లలో మా నాయకుడు ఎన్నో సమస్యలను పరిష్కరించారని అన్నారు,మీ నాయకుడు సమస్యలను పరిష్కరించలేదని సమస్యలను ఇంకా జఠిలం చేసాడని ఆరోపించారు.మీ నాయకుని అండదండలతో కింది స్థాయి మీ పార్టీ నాయకులు,కార్యకర్తలు



ఒక మాఫియాగా ఏర్పడి కాపురంలో అక్రమంగా ఇల్లులు కట్టించారని ,వాటికి ప్యాకేజీ రావాలంటే ఒక ఇంటికి 1.20.000 లంచం తీసుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.తాడిచర్ల డేంజర్ జోన్ లో వాస్తవంగా ఉండవలసిన ఇల్ల కన్నా మీ నాయకుని అండదండలతో గుత్తాలు పట్టి అక్రమ ఇల్లు కట్టి ఇంటి నెంబర్ కావాలంటే ఒక్కో ఇంటికి రూ.లు 30 వేలు వసూలు చేసింది మీ పార్టీ నాయకులు,కార్యకర్తలని అన్నారు...భూమి కోల్పోయిన వాళ్లకు రావాల్సిన ఉద్యోగాలను భూనిర్వాశితుల పొట్టమీద కొట్టి టిఆర్ ఎస్ పార్టీ ఖండువ కప్పుకున్నోళ్లకు ఇప్పించింది వాస్తవం అన్నారు. ..బొగ్గు నిలువలు వెలికి తీస్తున్న కంపెనీకి మీ నాయకుడు కొమ్ము కాస్తున్నది వాస్తవం అన్నారు...తాడిచర్ల డేంజర్ జోన్ ప్రజల మీద మీకు మీ నాయకునికి నిజంగా ప్రేమే ఉంటే పదేళ్లు ప్రభుత్వంలో ఉండి అధికారంలో ఉన్నప్పుడే న్యాయం చేసే వారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డ్ మెంబర్ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి మీ పార్టీ, మీనాయకుని ఉనికి కోసం అమాయక ప్రజలను నమ్మించడానికి తప్పా సీఎండిని కలవడంలో డేంజర్ జోన్ ప్రజలకు ఒరిగింది ఎంలేదని అన్నారు. నాయకునికి,ప్రజలకు,మీకు కూడా తెలును కాకపోతే మీ ఉనికి కోసం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు.మీలా,మీ నాయకునిలా నటిస్తూ..నమ్మిస్తూ..ప్రజలను మోసం చేయడం మాకు చాతకాదు. ఒకరు చేసిన పనిని మేమే చేశామని చెప్పుకునే సంస్కృతి మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలది,నాయకులది కాదు .. ..ఇప్పటికయినా మీరు మీ నాయకుడు అబద్దాలు ప్రచారం చేయడం బందుచేయండని హితవు పలికారు.

# మరణంలోనూ వీడని బంధం..

## - గంటల వ్యవధిలోనే భార్యాభర్త మృతి

పాలకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త :

జనగామ జిల్లా పాలకుర్తి మండలం తీగారంకు చెందిన బైకానీ కొమరయ్య(80)కు పాలకుర్తి కి చెందిన సోమక్క(75)తో సుమారు 60ఏళ్ల కిందట వివాహమైంది. వివాహంతో దాంపత్య జీవితం ఎంతో సుఖసంతోషాలతో సాగింది. కష్టసుఖాల్లోనూ ఒకరినొకరు తోడుగా నిలిచారు.



చివరకు కాలంసైతం వారిని కాటేసింది. సంతానం కలగకుండా అడ్డుపడింది. అయినా మొక్కవోని ధైర్యంతో జీవిత పోరాటాన్ని కొనసాగించారు. తమకు పిల్లలు లేరన్న బాధను దిగమింగుతూ ముందుకు సాగారు. వ్యవసాయాన్ని నమ్ముకుంటూ, ఇతరాత్ర పనులతో సుఖంగా జీవించసాగారు. ఆప్యాయతలకు మారుపేరుగా నిలిచిన సహచరులు, కుటుంబ సభ్యులు వారికి వెన్నంటే నిలిచారు. అయినా కాలం ఏదో ఒకరోజు వారిని విడదీయాలని పట్టుబట్టింది. శుక్రవారం మధ్యాహ్నం వృద్ధాప్య సమస్యలతో సోమక్క ఈ లోకాన్ని విడిచి వెళ్ళింది. ఆమెమరణ వార్త విని స్వయంగా చూసిన భర్త ఒక్కసారిగా జీవచ్ఛంలా ఉలుకు పలుకు లేకుండా మంచానికే పరిమితమయ్యారు. భార్యదహన సంస్కారాలు, ఇతర కార్యక్రమాలను కుటుంబ సభ్యులు, బంధువులు వైభవంగా నిర్వహించారు. సరిగ్గా12:00 గంటలు గడిచాయి. భార్యలేదన్న విషయం స్పష్టంగా అర్థమైంది. ఏంచేయాలో తెలియక ఒక్కొక్కరు వెళ్ళిపోతున్నారు. చివరకు ఆమె లేని ఈలోకంలో నేను ఉండలేను అంటూ భర్త కొమురయ్యకూడా తనువు చాలించారు. ఈ విషయం ఆ నోటా ఈ నోటా అందరికీ తెలియడంతో గ్రామంలో వారి మరణవార్తతో విషాద ఛాయలు నెలకొన్నాయి. కాగా, ఈసంఘటన ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది.

# బంజార తండాలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

కురవి,జనవరి11,ప్రభాతవార్త:

మండలంలోని బంజార తండాలో గ్రామపార్టీ అధ్యక్షుడు అంబటి



వీరభద్రం నూతనంగా ఏర్పడిన బంజర తండా గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుపక్షపాత ప్రభుత్వమని రాబోయే రోజుల్లో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మోహన్‌రావు, బండి శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రజినికాంత్, జనార్ధన్, సైదులు, ముత్తిలింగం, వెంకన్న, నాగన్న, శ్రీధర్, లక్ష్మీనారి, నాగన్న, సుఖేందర్‌రెడ్డి, ఉపేందర్, భద్రు, నాగార్జున, భీమా, రాములు, రెడ్య, వెంకన్న, నెహ్రు, నంద, రమేష్, హిరాని, సోని, లక్ష్మి, అంజ, బూబా, హుస్సెని తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ గోపాల్ పూర్ లో దారుణం

## గాల్లో కలిసిన గీత కార్మికుని ప్రాణాలు

### గుండెపోటుతో తాటిచెట్టు పై మృతి చెందిన గీత కార్మికుడు

హన్మకొండ బ్యూరో, డిసెంబర్ 11. ప్రభాత వార్త.

హన్మకొండ జిల్లా కేంద్రంలో పరిమళ కాలనీలో తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా గుండెపోటుకు గురైన బైరగోని యాదగిరి(59) తన ప్రాణాలు గాల్లో వదిలిన సంఘటన నగరంలో అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తాటిచెట్టు పైనుండి కిందకు వేలాడుతుండగా గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది

## -మరిపెడ ఎస్సై బొలగాని సతీష్‌కుమార్

మరిపెడ,జనవరి11,ప్రభాతవార్త:

క్రీడలతో యువతీ,యువకులకు దేహదారుఢ్యం పెంపొందుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ అన్నారు. శనివారం మండలంలోని గిరిపురం గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని ఓడిన వారు గెలుపు కోసం ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## స్వామి వారి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఐటీ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు

*కాళేశ్వరం, జనవరి 11, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం దక్షిణ కాశిగా పేరు గాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క 2025 క్యాలెండర్ ను శనివారం హైదరాబాద్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ఆవిష్కరించారు అనంతరం స్వామి వారి తీర్థప్రసాదలు అందజేశారు ఈ కార్యక్రమం లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ ఇ శ్రీధర్, రిజనల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఈఓ ఎ మారుతీ, బుర్రి శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు పనికంటి ఫణింద్ర శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## రేపు గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణం

*కాళేశ్వరం, జనవరి 11, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయం అయినటువంటి శ్రీ రామాలయంలో సోమవారం 10:30 గంటలకు గోదాదేవి రంగానాయక స్వామి కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున గ్రామ ప్రజలు. భక్తులు స్వామి వార్ల కళ్యాణములో సకాలంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించలని దేవస్థానం ఈఓ ఎ మారుతీ ఒక ప్రకటనలో తెలిపారు.

## వారం రోజుల్లో చెక్ డ్యామ్‌లోకి ఎస్సారెస్పీ జలాలు

**ఎమ్మెల్యే హామీతో రైతుల హర్షం.**

*చిట్యాల, జనవరి 11 ప్రభాతవార్త:*

మండలంలోని నవాబుపేట చలి వాగు చెక్ డ్యామ్ లోకి వారం రోజుల్లో ఎస్సారెస్పీ జలాలు రానున్నాయని రైతులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, కాల్వ లక్ష్మారెడ్డి, చెక్క నరసయ్య, కసిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ను కలిసి సాగునీరు అందించాలని కోరినట్లు చెప్పారు. యాసంగిలో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఎస్సారెస్పీ జలాలను చెక్ డ్యామ్ లోకి విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , ఎస్సీ ఈ, డి ఈ, లతో మాట్లాడి డిబిఎం 36 ద్వారా, వేములపల్లి, బంగ్లా పల్లి, మొగుళ్ళపల్లి మీదుగా చలి వాగు చెక్ డ్యామ్ లోకి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని వారు చెప్పారు. దీంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

*చిట్యాల, జనవరి 11 ప్రభాతవార్త:*



మండలంలోని చైనుపాక గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు నక్క భాస్కర్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు

**కాటారం డీఎస్పీ**

**గడ్డం రామ్మోహన్ రెడ్డి**

**గంగారం మూల రోడ్డులో**

**నాకాబంది..**

**12ఆటోలు,18 ద్విచక్ర వాహనాలు**

**సీజ్ చేసిన పోలీసులు**

*కాటారం, జనవరి 11, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల గంగారం మూల రోడ్డులో శనివారం సాయంత్రం కాటారం పోలీసులు నాకబండి కార్యక్రమాన్ని నిర్వహించారు కాటారం సిఐ నాగార్జున రావు పాల్గొని 12 ఆటోలను, 18 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు కాటారం ఎస్సై మీ యొక్క అభినవ్ తెలిపారు ఈ సందర్భంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు ట్రాఫిక్ రంగాలలో ఎవరు అతిక్రమించిన నూతన చట్టాల ప్రకారంగా కేసులు నమోదు అవుతాయని తెలిపారు నిషేధిత గంజాయి గుడుంబా ఇతరత్రా కార్యక్రమాలపై పోలీసులు ఉక్కు పాదం మోపడం జరుగుతుందని కావున అలాంటి వాటికి అలవాటు పడకుండా కాటారం సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు తావు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు పెట్టడం జరుగుతుందని నేర రహిత సమాజంలో ప్రతి గ్రామం ఉండే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు కార్యక్రమంలో కాటారం ఎస్సై మీ అక్క అభినవ్, కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్ మహాముత్తారం ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనువిందు చేసిన కొంగలు..

*మహాముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో బుర్రి చిన్న నర్సయ్య యాసంగి పొలం ట్రాక్టర్ తో దుక్కి దున్నుతుంటే తెల్ల కొంగలు కనువిద్దు చేసాయి. వాటి ఆహారం కోసం పోటీపడ్డాయి. తెల్ల కొంగల విహారంతో కనువిందు చేస్తూ చూపరులను ఆకట్టుకోవడం విశేషం.



## అడవి పంది దాడిలో ఇద్దరికీ గాయాలు

*మహాముత్తారం, జనవరి 11, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాము త్తారం మండలం లోని స్థంభంపల్లి (పిపి) గ్రామానికి చెందిన జాడి ముత్తయ్య, యామనపల్లి గ్రామానికి చెందిన రఘు శుక్రవారం రాత్రి కొత్తపల్లి నుండి స్థంభంపల్లి పీపీ కి మోటార్ సైకిల్ పై వస్తుండగా అడవి పందుల దాడిలో గాయ పడినట్లు తెలిపారు. క్షతగాత్రులు వైద్య సహాయంతో చికిత్స పొందుతున్నారు.

# జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ హత్యను ఖండిస్తున్నాము

**జర్నలిస్టుల భద్రత కోసం**

**ప్రత్యేక చట్టం తీసుకురావాలి**

**ప్రజా సంఘాల నాయకులు**

**డిమాండ్..**

*కాటారం, జనవరి 11, ప్రభాతవార్త*



కాటారంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు పీక కిరణ్, రాదండి దేవేందర్, కామర గట్టయ్య మాట్లాడుతూ..దేశంలో నానాటికి పత్రిక స్వేచ్ఛ దిగజారుతున్నదని, నిజాన్ని నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని దీంట్లో భాగంగానే చంద్రకర్ హత్య జరిగిందని పేర్కొన్నారు. చత్తీస్గడ్ రాష్ట్రం బస్తర్లో ఫ్రీలాన్స్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ బస్తర్ జంక్షన్ పేరిట యూట్యూబ్ ఛానల్ ద్వారా అక్కడి ఆదివాసి ప్రజలపై ప్రభుత్వాలు కొనసాగిస్తున్న మారణకాండను, అభివృద్ధి పేరుతో రాష్ట్రంలోని ఖనిజ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్న విధానాన్ని తన వార్తలు ద్వారా సమాజానికి తెలియజేస్తున్నాడని అన్నారు. ఆదివాసుల పైన దళితుల పైన, మైనార్టీల పైన మిషనరీలపైన జరుగుతున్న దాడులను వార్తల రూపంలో చూపిస్తున్నాడని అన్నారు. 120 కోట్ల రహదారి నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీసినందుకే అతన్ని ప్రభుత్వం హత్య చేసిందని,ఇందులో కుటుంబ సభ్యుల ప్రమేయం ఏమి లేదని,సదరు కాంట్రాక్టర్ అక్కడి బిజెపి ప్రభుత్వమే ఈ హత్యకు బాధ్యత వహించాలని అన్నారు. గత ఏడాది ఫ్రాన్స్ కు చెందిన రిపోర్టర్ వితౌట్ బోర్డర్స్ సంస్థ విడుదల చేసిన వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్ లో 180 దేశాలకు గాను భారతదేశం 159 స్థానంలో ఉన్నదని, పత్రికా స్వేచ్ఛ తీవ్ర ఆందోళనకరంగా ఉన్న 31 దేశాల్లో భారత్ కూడా ఉండడం, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే భారత్లో ఈ పరిస్థితులు ఇబ్బందికరమని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పత్రిక స్వేచ్ఛ కోసం ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ ది హిందూ ఎడిటర్ రామ్, హక్కుల నాయకులు ప్రశాంత్ భూషన్ లు సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయాన్ని మరవరాదని అన్నారు. ప్రభుత్వ విధానాలు ప్రశ్నించినందుకు గతంలో కల్బురి , గౌరీ లంకేష్ మొదలు ఇప్పుడు చంద్రకర్ వరకు ఎందరో జర్నలిస్టులు అసలు బాసారని అన్నారు. గతంలో గుజరాత్ మారణహోమం గురించి ప్రసారాలు చేసినందుకు బీబీసీ యాజమాన్యంపై ఐటి దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేసారని, ది హిందూ, ది వైర్, న్యూస్ క్లిక్ మీడియాలకు విదేశాల నుండి నిధులు వస్తున్నాయని తప్పులు కేసులతో అనేక ఆంక్షాలు విధించారని అన్నారు. ఇప్పటికైనా దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల పైన పైన జరుగుతున్న దాడులను, హత్యలను అరికట్టాలని, జర్నలిస్టుల భద్రత కోసం కఠినమైన ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫ్రీలాన్స్ జర్నలిస్టు చంద్రకర్ హత్య కేసు నిందుతులను కఠినంగా శిక్షించాలని, మృతుడు కుటుంబానికి 10 కోట్ల ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గట్ల రాజయ్య ముంజల బిక్షపతి లక్ష్మీనారాయణ యుగంధర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి సైన్సు ఫేయిర్ కి ఎంపికైన ఏకశిలా విద్యార్థులు

<u>*ప్రభాత వార్త హన్మకొండ (విద్యా విభాగం) జనవరి 11:*</u>

ఏకశిలా విద్యాసంస్థల విద్యార్థులు స్టేట్ లెవెల్ సైన్సు ఫెయిర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎన్నికయ్యారు. వారిని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా నుంచి ఎంపికైన రెండు ప్రాజెక్టులు కూడా ఏకశిలా విద్యాసంస్థలవె కావడం గర్వకారణం అని తెలియజేశారు . మా ఏకశిలా విద్యార్థినీ విద్యార్థులు కేవలం విద్యనే కాకుండా సైన్స్, సాంస్క ృతిక, క్రీడా రంగాలలో ఆల్రౌండ్ , అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలియజేశారు. విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యాలను వెలికి తీయడానికి అవసరమైనటువంటి వనరులను కల్పించి విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి ఉజ్వల భవిష్యత్తుకు ఏకశిలా విద్యాసంస్థలు బాటలు వేస్తున్నాయని తెలియజేశారు. అత్యాధునిక ప్రమాణాలతో కూడిన తరగతి గదులు, లాబరేటరీ మరియు క్రీడమైదానాలు కల్పించి, వారు ఏ రంగాల్లో రాణిస్తున్నారో గమనించి, గుర్తించి సరియైన శిక్షణ ఇచ్చి వారిని విజేతలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాయని తెలిపారు.వివరాలు స్టేట్ లెవెల్ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని (శీలితీజుశి) 202425 లో సదరన్ సైన్స్ ఫెయిర్ 2025 కి ఎన్నికైన ఏకశిల విద్యార్థిని పేరు మూల మన్వితరెడ్డి 9 వ తరగతి ఏకశిలా టెక్నో స్కూల్, పెంబర్తి, హసన్పర్తి, హనుమకొండ. సదరన్ సైన్స్ ఫెయిర్ 2025 జనవరి 21 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జరగనుంది. గైడ్ టీచర్ హెచ్ మాధవిప్రాజెక్టు పేరు : వ్యవసాయ సాగులో తక్కువ నీటితో ఎక్కువ తేమను పొందడం

వివరణ: సహజ సిద్ధంగా లభించే సముద్రపు నాచు మొక్కలతో అగర్ అనే పేస్టు తయారుచేయడం . దీని వాడడం వల్ల మొక్కలకు తక్కువ నేటితో ఎక్కువ తేమని కల్పించడమే కాకుండా సహజ రోజు కూడా ఉపయోగపడుతుంది జాతీయ స్థాయికి ఎంపిక అయిన ఇన్స్పైర్ 2024 విజేత కే.జస్సి 8వ తరగతి ఏకశిలా ఈ టెక్నో స్కూల్, పున్నేలు గైడ్ టీచర్ : జి రమేష్ ప్రాజెక్ట్ : ఎ గ్లోవ్ (చేతి తొడుగు) ఫర్ ఉమెన్ ప్రొడక్షన్ ప్రస్తుత కాలంలో మహిళలు ఆడపిల్లలపై ఎన్నో రకాలుగా అఘయిత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయి ఇటువంటి విపత్కర పరిస్థితులు ఉండే తమకు తామ రక్షించుకునేందుకు ఈ ప్రాజెక్టును రూపొందించడం జరిగింది




# సంక్రాంతి పండుగ సందర్భంగా భారీగా ప్రయాణాలు

## ప్రయాణికులతో కిటకిటలాడిన హనుమకొండ బస్టాండ్

## అంచనాలకు మించి ప్రయాణికులు రావడంతో భారీగా రవాణా ఏర్పాట్లు చేసిన ఆర్టీసీ అధికారులు

<u>*జనవరి 11, ప్రభాతవార్త బాలసముద్రం :*</u>

సంక్రాంతి పండుగ సందర్భంగా హన్మకొండ బస్టాండ్ లో ఇసుకవేస్తే రాలనంత మంది ప్రయాణికులతో క్రిక్కిరిసిపోయింది. ఆర్టీసీ అధికారులు ఊహించిన దాని కంటే అధిక సంఖ్యలో ప్రయాణికులు హనుమకొండ బస్టాండ్ కి రావడంతో అధికారులు భారీ ఏర్పాటు చేశారు. విషయం ఏమిటంటే గతవారం ఎలక్ట్రికల్ బస్సులు వరంగల్ టు డిపో కి 112 బస్సులు రావడంతో ఈసారి పెరిగిన ప్రయాణికుల సంఖ్య తగ్గట్టుగా బస్సులు ఉండటంతో అధికారులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. మరోపక్క వరంగల్ 1 డిపో, వరంగల్ 2 డిపో, హనుమకొండ డిపో, మరియు జిల్లాలోని 9 డిపోల అధికారులు ట్రాఫిక్ ని క్లియర్ చేయటంతో నిమగ్నమయ్యారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బస్సులను ఏర్పాటు చేశారు. అంతేకాక విధులు నిర్వహిస్తున్న ఆర్టీసీ డ్రైవర్లకు, కండక్టర్ లకు డ్యూటీ దిగిన వెంటనే వారికి డబుల్ డ్యూటీలు వేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు డ్రైవర్లకు కండక్టర్లకు సెక్యూరిటీ సిబ్బందికి భోజన ఏర్పాట్లు కూడా ఆర్టీసీ అధికారులు చేయడంతో డ్యూటీ దిగిన వెంటనే బస్టాండ్ లోనే భోంచేసి వెంటనే తిరిగి బస్సు ఎక్కి విధులు నిర్వహిస్తూ ప్రయాణికులను వారి గమ్యే స్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు పనిచేస్తున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు అంటూ రీజినల్ మేనేజర్ డి. విజయభాను డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ )కేశరాజు భానుకిరణ్ డిప్యూటీ మేనేజర్ మెకానికల్ మాధవరావులు డ్రైవర్ కండక్టర్లు సేవలను కొనియాడారు ఈ నెల 20 వరకు తిరుగు ప్రయాణం అయ్యేవరకు ఉద్యోగస్తులు తమ విధులను డబల్ డ్యూటీ చేసి ప్రయాణికులను చేరవేసి ఆర్టీసీకి మంచి పేరు తేవాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను ఒక ప్రకటనలో ఆర్టీసీ కార్మికులు కోరారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

<u>*హసన్ పర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త.*</u>

హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో హసన్ పర్తి మండల పరిధి లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశాడు. 26 మంది లబ్ధిదారులకు 26 లక్షల 3వేల 16 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపాడు. నిరుపేద ప్రజలకు ఎంతోఅండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని అన్నాడు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందని తెలిపాడు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.. ఐనవోలు మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసినా కానీ నా దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాననీ ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని అర్హులను ఎంపిక చేసి కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా ఏడాదికి 12,000 రూపాయలు ఉండి ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు మన ప్రభుత్వం జనవరి 26 తర్వాత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.... వచ్చే కొత్త సంవత్సరం నాటికి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నాను అన్నారు.. అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు తెలియజేయడం జరిగింది....ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్ రెడ్డి, ఆత్మకూరు తిలీది వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, 65 డివిజన్ అధ్యక్షుడు అయ్యాల రాంరెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్, మాజీ జెడ్ పి టి సి వెంకటేశ్వర్లు, బి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు మంద రాజు, మాజీ సర్పంచ్ మదన్ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, బత్తుల స్వాతి, మాజీ మండల యూత్ అధ్యక్షుడు సౌరంచరణ్, గొర్రె కిరణ్, భగత్, భూక్యా రాజు, పొన్నాల రఘు, వీసం సురేందర్ రెడ్డి హాసనపర్తి మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# పెరుగుతున్న ఆశావాహులు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన నాయకులు

<u>*జనవరి 11, ప్రభాత వార్త పరకాల*</u>

కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహించాలని ప్రభుత్వం యోచనలో ఉండడంతో ప్రధాన పార్టీల నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టారు. గత కొద్ది నెలల నుండే ప్రధాన పార్టీ నాయకులు పంచాయతీ ఎన్నికలపై దృష్టి సారించారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో గత కొద్ది నెలల నుండి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ,



బీఆర్ఎస్ పార్టీల నాయకులు గ్రామ పంచాయతీ పై దృష్టి సారించారు. ఇప్పటికే ఒకొక్క గ్రామంలో సర్పంచ్ కోసం దాదాపు 5 మందికి పైగా బరిలో ఉండడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు రోజురోజుకు ఆశావాదుల సంఖ్య పెరుగుతున్నట్టు తెలుస్తుంది. ఈసారి గట్టి పోటీ ఉంటుందని ఎక్కువ మంది సర్పంచ్ పదవి కోసం పోటీలో దిగనున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే దాదాపు సర్పంచ్ పదవి కోసం రేసులో ఉంటూ అంతర్గతంగా స్నేహితులతో ప్రజల్లో వెళ్లి పోటీ చేస్తున్నట్లు రహస్యంగా ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో ఈసారి కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిత్వం కోసం చాలామంది ప్రయత్నాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మెప్పు పొందేందుకు కృషి చేస్తున్నట్లు తెలుస్తుంది. కానీ ఈసారి జరిగే పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువ సంఖ్యలో బరిలో దిగనున్నట్లు ప్రచారం జరుగుతుంది. సర్పంచ్ పదవిపై గురిపెట్టి ఇప్పటి నుండే పలుకుబడి ఉన్న వ్యక్తులకు కలుస్తూ ప్రజల్లో కలుస్తూ కొందరు రహస్యంగా తమకు మద్దతు ఇవ్వాలని గెలిస్తే పంచాయతీ అభివృద్ధి చేస్తామని ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఫిబ్రవరిలో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహిస్తామని సమాలోచనలు ఉండడంతో ఆశావాదుల్లో మరింత ఉత్సాహం పెరిగినట్లు తెలుస్తుంది

# యువత క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలి.

## మాజీ వైస్ ఎంపీపి వంగల నారాయణరెడ్డి.


<u>*శాయంపేట,జనవరి 11, ప్రభాతవార్త:*</u>

యువత క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని శాయంపేట మాజీ వైస్ ఎంపీపీ వంగల నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ జట్టుకి శనివారం ఆయన (10,000)వేల స్పోర్ట్స్ టిషర్టు, లోయర్లు క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల్లో మానసిక ఉల్లాసం కలుగుతాయని అన్నారు. గెలుపు,ఓటమిలు సహజమని, క్రీడరను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు మారపల్లి మోహన్, మండల పట్టణ అధ్యక్షుడు గాదె రాజేందర్, మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, శంకర చారి, బెర్గు రాకేష్, రైజింగ్ స్టార్ యూత్ సభ్యులు నాగుల కళ్యాణ్, మురహరి సూర్య, బాసాని అఖిల్, బాల్నే నాగరాజ్ వున్నారు



# విధులు నిర్లక్ష్యం చేస్తున్న అసిస్టెంట్ రిజిస్టర్

**ఇష్టారీతిలో సెలవులు పెడుతున్న వైనం**
**11 తర్వాతనే వాట్సాప్ ద్వారా సీఎల్ అప్లై**
**అనుమతులు లేకనే హెడ్ క్వార్టర్లు విడిచి వెళ్తున్న వైనం**
**మెమో జారీ చేసిన ములుగు డిసిఓ సర్దార్ సింగ్**




**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారి అంటే ఎంతో నిబద్ధత అంకితభావంతో విధులు నిర్వర్తించాల్సి ఉండగా, ఉద్యోగం అంటే ఓ అధికారి నిర్లక్షియంగా వ్యవహరిస్తున్నారు. సదరు అధికారి ములుగు జిల్లా సహకార కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. టి. కృష్ణమూర్తి అనే అధికారి తన ఇష్టానుసారంగా సెలవ్లు పేరుతో అనుమతి లేకుండానే హెడ్ క్వార్టర్లు విడిచి పెడుతూ విధుల పట్ల నిర్లక్షియంగా వ్యవహరిస్తున్నారు. ముందస్తుగా సెలవు అప్లై చేసి లీవ్ సాంక్షన్ చేసుకుని వెళ్లాల్సి ఉండగా అవేమీ పాటించడం లేదు. ఎప్పుడు లీవ్ అప్లై చేసిన తన పై అధికారికి వాట్సాప్ ద్వారా అది 11 గంటల తర్వాత లీవ్ అప్లై చేస్తూ విధుల పట్ల నిర్లక్షియంగా వ్యవహరిస్తున్నారు. అతని వ్యవహారంపై విసిగివేసారిన ములుగు జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్ ఈనెల 10వ తేదీన సదరు అధికారికి మేము జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. భూపాలపల్లి జిల్లా నుండి ములుగు జిల్లాకు బదిలీపై వచ్చిన కృష్ణమూర్తి మొదట ఫీల్డ్ డ్యూటీస్ కావాలని కోరి ఫీల్డ్ డ్యూటీస్ చేసేవాడని తెలిసింది. ఆ తర్వాత మళ్లీ ఆఫీస్ సూపరిండెంట్ పనులు చేస్తానని కోరుతూ కార్యాలయంలో ఏ పని చక్కగా చేయకుండా నిత్యం అనధికారికంగా సెలవులు పెడుతూ విధులకు డుమ్మా కొడుతున్నట్లు సమాచారం. అసిస్టెంట్ రిజిస్టర్ గా పనిచేస్తున్న జిల్లా సహకార అధికారి వ్యవహారం పట్ల విసుగు చెందిన ములుగు డిసిఓ ఈనెల 10వ తేదీన సంజాయిషీ కోరుతూ మెమో జారీ చేశారు. డిసిఓ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న కృష్ణమూర్తి విధులు సక్రమంగా చేయకుండా సెలవులు పెడుతూ ఉండటంతో అతనికి అప్పగించిన ధాన్యం కొనుగోలు, కార్యాలయ నిర్వహణ అస్తవ్యస్తంగా మారినట్లు తెలిసింది. మెమో జారీ అయిన సమయం నుండి 24 గంటల్లో మెమో కు వివరణ ఇవ్వాలని సదరు మెమోలో డిసిఓ పేర్కొన్నట్లు సమాచారం.

# ములుగు వార్త

## జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ముగ్గుల పోటీలు జయప్రదం చేయండి



**ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :** జిల్లాస్థాయి కబడ్డీ మరియు ముగ్గుల పోటీలు జయప్రదం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి ఎల్ రవి అన్నారు. ఈ నెల 12,13 క్రీడల నిర్వహించి స్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ములుగు కబడ్డీ మొదటి బహుమతి రూ, 10,000 రెండవ బహుమతి రూ ,5000 గ్రామీణ స్థాయిలో క్రీడలను, క్రీడాకారులు ప్రోత్సహించడం కోసం వారి క్రీడ నైపుణ్యాన్ని సమాజానికి పరిచయం చేయడం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ అధ్వారంలో జిల్లాస్థాయి కబడ్డీ క్రీడలు ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించబడుచున్నవి . కావున ఆసక్తి ఆసక్తి కలిగిన విద్యార్థులు, యువకులు పాల్గొని జయప్రదం చేయగలరు.

## గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన పసర సిఐ

**అక్రమంగా తాటి చెట్లు నరికితే కేసులు తప్పవు**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా క్యాలెండర్ ను సి ఐ గద్దె రవీందర్, ఎస్ ఐ కమలాకర్ లతో కలిసి శనివారం నాడు పసర పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండాలని పస్రా సీఐ రవీందర్ అన్నారు. ములుగు జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్,పసర రాంపూర్ సొసైటీ అధ్యక్షుడు జక్కు రాజు గౌడ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సిఐ రవీందర్ ఎస్ఐ కమలాకర్ మాట్లాడుతూ కల్లుగీత వృత్తిని ప్రతిబింబించేలా క్యాలెండర్ ఉందని గౌడ కులస్తులు అందరూ ఐకమత్యంతో ఉండాలని ఏమైనా సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని అన్నారు. గీత కార్మికుల సమస్యలపై వారు స్పందిస్తూ చట్ట వ్యతిరేకంగా ఎవరైనా తాడిచెట్లు నరికినచో వారిపై చట్టరీత్యా చర్యలుతీసుకుంటామని అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం గౌడ కులస్తులందరికీ బైకులు ఇవ్వాలని ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని వృత్తి పింఛన్లు 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికీ ఎటువంటి షరతులు లేకుండా4 వేలు ఇవ్వాలని ఏజెన్సీ పేరుతో రద్దయిన సొసైటీలను పునరుద్ధించాలని ఇప్పుడు ఉన్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం లో ఏజెన్సీ కల్లు గీత కార్మికుల గురించి మాట్లాడిన మాటలు ఇప్పుడు అమలు చేయాలనీ వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దొనికల రాఘవులు గౌడ్, బైరివిక్రమ్ గౌడ్, వత్సవాయి సారయ్య గౌడ్, కాసగాని స్వామి గౌడ్, గండు రాంబాబు గౌడ్, జక్కు బిక్షపతి గౌడ్, బొమ్మగాని జగదీశ్వర్ గౌడ్ పూజరి సారంగంగౌడ్, బుర్ర వెంకన్నగౌడ్, దొనికల దామోదర్ గౌడ్,కక్కర్ల మహేష్ గౌడ్,మెరుగు సుధాకర్ గౌడ్, అన్నపురం ఉపేందర్ గౌడ్, దొనికల మల్లికార్జున గౌడ్, గీత కార్మికులు పాల్గొన్నారు.

# సంఘ విద్రోహశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఏ.ఎస్.పి. శివం ఉపాధ్యాయ.**



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త,** సంఘ విద్రోహశక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారు చెప్పే కల్లిబొల్లి మాయ మాటలతో వారి వలలో పడవద్దని ఏఎస్పీ శవ ఉపాధ్యాయ అన్నారు.గ్రామీణ యువత విద్యా, ఉద్యోగ,ఉపాధి రంగాలలో ముందుకు సాగాలని ఏ.ఎస్.పి. శివం ఉపాధ్యాయ అన్నారు. శనివారం నూగూరు వెంకటాపురం పోలీస్ సర్కిల్ పరిధిలోని, తిప్పాపురం జి.పి.లోని పెంకవాగు గ్రామాల ఆదివాసీల సమస్య లను గురించి ఏ.ఎస్.పి. అడిగి తెలుసుకున్నారు. కార్డన్ అండ్ సర్చ్ లో భాగంగా రెండు గ్రామాల ఆదివాసీలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో అటవీ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటారని, అటు వంటి అసాంఘిక శక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలియ పరచాలని అన్నారు.క్రీడలు దేహ దారుడ్యాన్ని, స్నేహ సంబంధాలను పెంపోందిస్తాయని , గ్రామీణ యువత క్రీడలు, విద్యా, ఉద్యోగం పట్ల ఆసక్తి చూపాలన్నారు. యువతకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు అపరిస్కృతంగా ఉంటే పోలీస్ శాఖకు తెలియపరచాలని, వాటిని సంబంధిత ప్రభుత్వ శాఖలకు తెలియపరచి, ప్రభుత్వపరమైన సమస్యలు పరిష్కరిస్తామని తెలి పారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న గిరిజన సంక్షేమ చట్టాలను, సంక్షేమ పదకాల పై అవగాహనతో సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ డిఎస్పీ సతీష్, వెంకటాపురం పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ కే.తిరుపతి రావు, ఆలుబాక సీఆర్పీఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## వెయ్యి గొంతులు,లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**.ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాతవార్త,** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వెయ్యి గొంతులు,లక్ష డప్పులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిస్తూ భారీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద కుమార్, జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి ఎంఆర్పిఎస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేం దుకు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మంద క్రిష్ణ మాదిగ, బృహత్ ప్రణాళికతో కార్యక్రమాన్ని చేపట్టారని, మాదిగ సోదరులు, సోదరీ మణులులందరూ లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్



విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. వెయ్యి డప్పులు లక్ష గొంతులు కార్యక్రమం ఆవశ్యకతను రాష్ట్ర నాయకులు మందకుమార్, జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యామ్ కార్యకర్తలకు సుదీర్ఘంగా ప్రసంగిస్తూ అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి వావిలాల సాంబశివ రావు,మండల అధ్యక్షులు తోకల శివ, సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్, రాష్ట్ర నాయకులు గుగ్గిల నరేందర్, సీనియర్ నాయకులు యాసం మహేష్, కోగిల మల్లికార్జున, నరేష్, పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుక్కలుచూపిస్తున్న చెక్కరతోగు ప్రాజెక్టు పనులు

**తాడ్వాయి ప్రభాతవార్త (జనవరి11)** కాకతీయుల కాలంలో నిర్మించిన చెక్కరతోగు ప్రాజెక్టుపనులు అటు అధికారులను ఇటు గ్రామస్తులను చుక్కలు చూపిస్తు న్నాయి. అధికారులు, గ్రామస్తుల మద్యలో సమన్వయ లోపం నెలకుంది. రాష్టాన్ని పాలించిన నలుగురు సి,ఎం లకాలందాటింది. సంబందితశాఖ అధికారులు మాత్రం ఈ చెక్కర తోగు ప్రాజెక్టు మరమ్మత్తు పనుల ఊసెత్తక పోవడం పర్సంటేజిల కాంక్షతోనె పట్టించు కోలెదనేది. తెలుస్తుంది. మండలంలోని బయ్యక్కపేట సమీపంలోగల పెద్దప్రాజెక్టు అధికారుల దృష్టిపడక అభివృద్ధికి నోచుకో లేదంటున్నారు. నీళ్లులేక సాగు అవడం లేదు.తోగు కిందగల ఆయకట్టు భూములకు సాగునీరు అందక పంటలు ఎండిపోయెది. ఈ విషయన్ని ఇటీవాల మంత్రి ములుగు వచ్చిన విషయం తెల్సుకుని రైతులు వెల్లి చెక్కరతోగు కాలువ మరమ్మత్తుల విషయాన్ని తెలిపారు. సంబందిత అధికారులకు చెప్పిగ్రామాన్ని సందర్సించి రైతులను అడిగి తెలుసు కోమ్మని మంత్రి ఆదేశించారు. రెండు వారాలపాటు అధికారులు రైతులమద్య అవగాహనలేక కాలువదగ్గరికి వెల్లక,వాయిదా పడింది .ఎట్టకేలకు కొత్తకాలువ నిర్మించాలని రైతులుకోరారు. అది కుదర దని, పాతకాలువను పరశీలించారు. ఎట్లా కుదర దని రైతులు అధికారులను ప్రశ్నించారు. పాతకాలువ పరశీలనకే మూడునెలలు పట్టింది. అనిఅధికారులు అనడంతో కొందరురైతులకు నచ్చలేదు. ఇద్దరిమద్యన అవగాహనలేక కొలతలు కొలుసుకుని అధికారులు వెల్లిపోయరు. ఇంతటితో చెక్కరతొగు ప్రాజెక్టుపనులు చుక్కల్లోకి ఎక్కినట్లయింది. కాలువ పనులు అవుతాయి కాలువ ద్వార నీళ్లువస్తాయని, బయ్యక్కపేట రైతులు ఎన్నోఆశలు పెట్టుకున్నారు. ఇప్పుడు అ ఆశలన్నీ నీరు గారి పోయినట్లె అనిరైతులు వాపోతున్నారు. మళ్లీకాలు వపనులు వాయిదాపడితె ఉన్న పంటలు కూడ సాగు పోయినట్లే అంటున్నారు. ఊరివరకైతె 500 ఎకరాలు బొల్లగూడెం దాకఅయితె 800ఎకరాలు భూములు సాగులోకి వస్తాయి. పంటలు పండక చాలమంది పనులు లబించక బతుకు దెరువుకోసం వెరె గ్రామాలకు వలసవెల్లారు.ప్రాజెక్టుతూము పాడైయింది. నీళ్లన్నివృథాగ పోతున్నాయని రైతులు అంటున్నారు. దేవుడు వరమిచ్చినా పూజారి దీవించలేదు. అనేచందంగా ఉందంటున్నారు. చెక్కెరతోగు ప్రాజెక్టులోకి వచ్చిన వాగు నీళ్ల తూము ద్వార వృథాగా పోతున్నాయి. నీళ్లనిలువ ఉన్నట్లయితె వేలాది ఎకరాలకు సాగునీళ్ల అందుతాయి. భూములు సాగాయి రెండుపంటలు పండుతాయి.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా..జరభద్రం !

**అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు**
**ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** సంక్రాంతి పండుగ సందర్భంగా సెలవు లుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని పసర ఎస్సై అచ్చు కమలాకర్ అన్నారు.ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసు కోవాలని సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నా మన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసు కోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు.. ఈ సందర్భంగా ఎస్సై మాటా ్లడుతూ, మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చాలా ప్రదేశాల్లో ఇప్పటికే సీసీ కెమెరాలను ఇన్ స్టాల్ చేశామని, ప్రజలు తమ కాలనీలు, ఇళ్ళ, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అన్నారు. పండక్కి ఊళ్లల్లోకి వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. వీలుంటే టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలని, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని,ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుక వెళ్లాలని అన్నారు. బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి.బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాలని,హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది కావున ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతస్తుందని, సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు,చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలిని,అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.ఇళ్లకు తాళాలు వేసి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించు కోవాలి.ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పసర ఎస్ ఐ అచ్చు . కమలాకర్ తెలిపారు

# స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ సత్తా చూపాలి

**ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**గ్రామాలలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఉత్సాహంగా పని చేయాలి**
**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సూర్య**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య విచ్చేశారు.ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి సూర్య మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎంతో కృషి చేశారని, అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు సత్త చూపాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన సంక్షేమ పథకాలు అందిస్తుంది వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి,మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు,రైతులకు 500 రూపాయల బోనస్,ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ,ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది,రాబోయే స్థానిక ఎన్నికలలో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పనిచేయాలని కోరారు,అలాగే మన అభిమాన నాయకురాలు మంత్రి వర్యులు సీతక్క మన యూత్ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటానని చాలా సార్లు ఎన్నో సందర్భాలలో చెప్పడం జరిగింది, యూత్ కాంగ్రెస్ అంటే ప్రభుత్వానికి సీతక్క కి గట్టి నమ్మకం ఉందని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని కోరారు ...ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈస్సార్ ఖాన్ , నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పెండెం శ్రీకాంత్, గొంది కిరణ్, చాపల కిషన్ రెడ్డి,మండల యూత్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గుండె శరత్,మణి చంద్, జక్కి వికాస్, గుండె రమేష్ మరియు తదితర జిల్లా,మండల,గ్రామ స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఆసుపత్రి ఆరోగ్య సేవలు!!

**ప్రతీసబ్ సెంంర్ పనీతీరు తనిఖీ**
**మలేరియ నివారణకు తగు చర్యలు**
**మెరుగైన వైద్యంతో తగ్గిన వ్యాధులు**



**తాడ్వాయి ప్రభాతవార్త(11 జనవరి)** మండలంలోని కాటాపురం ఆసుపత్రి ఆరోగ్య సేవలు మరింతపెరిగాయి. వైద్యులు,సిబ్బంది గ్రామాలో విస్త్రుతంగా పర్యటిస్తున్నారు. వైద్యాదికారి రంజీత్, మలేరియా సూపర్ వైజర్ వెంకటరెడ్డి స్టాఫ్ సూపర్ వైజర్ రాంబాయి వైద్యాదికారి వెంటవెల్లి గ్రామాలో పర్య టిస్తున్నారు. నర్సాపురం సబ్ సెంటర్ ను సందర్సించి తనిఖీచేశారు సబ్ సెంటర్ పనితీరును పరిశీలీంచారు ఇంకామెరుగు పడాలనిసూచ్చారు. అంతె కాకుండా గ్రామంలొ ప్రజలు ఆరోగ్యం ఏవిదంగా ఉందొ అడిగి తెల్సు కున్నారు. వారానికోమారు గ్రామంలో సందర్స నవిధంగా ఉందొ పరశిలించారు. అన్నిగ్రామాలలొ ఈసెంటర్ల నిర్వహన ఏవిధంగా ఉందొ ఈ సందర్స నలొ తెలుస్తుందన్నారు.రోజుకోక కేంద్రాన్ని సందర్సించడం సూచనలివ్వడం జరుగుతుందన్నారు. జాగారత్తగ పనిచేస్తు గ్రౌండ్ రిపోర్టును రపోందించి దగ్గర పెట్టు కోవాలని సబ్ సెంటర్లకు సూచించారు.కాటాపురం పరిదిలో దోమలబెడద కొద్దిపాటిగా తగ్గింది. దోమతెరలను పంపిని చేయాలని, పలుగ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.సబ్ సెంటర్ లొ పనితనం మెరుగుపడాలన్నారు.ప్రజలు చేరువయ్యొ వీదంగ పనీచేయలని సూచించారు. ప్రజలుకూడ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగ ఆసుపత్రికి వెల్లివైద్యం చేయించుకోవాలని సూచించారు.ఇకనుంచి సబ్ సెంటర్లపరిదిలో శానటేషన్ కూడ పరశీలించ బడుతుంది.ప్రజలు సబ్ సెంటర్లకు వచ్చేవిధంగా పని చేయాలని సూచించారు. పైఅధికారులు ఏసమయంలొ ఏగ్రామాన్ని సందర్సించునో, కాబట్టిరిపోర్టులు దగ్గరు ఉంచుకోవారని సూచించారు. సబ్ సెంటర్లలొ పనిచేసే వాల్లు అందు బాటులొ ఉంటెమంచిదన్నారు. ఏ ఎన్ ఎం లు రాజేశ్వరీ, చంద్రకళ ఉన్నారు.

## ఏటూరునాగారం వార్త

# క్రీడాకారులకు వాలీబాల్ కిట్ ను పంపిణి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

*ఏటూరునాగారం రూరల్, జనవరి 11(ప్రభాత వార్త ).*



మండలంలోని రాంపూర్ గ్రామ యువ క్రీడాకారులకు మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో రాంపూర్ యువ క్రీడాకారులకు ప్రోత్సాహంతో వాలీబాల్ కిట్ ను మండల కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ దేవులపల్లి విజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొండగోర్ల పోషయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధు, ముజామిల్, మండల సహాయ కార్యదర్శి ఈ్నస జనార్ధన్, సోనప కిరణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు, తొలేం అర్జున్, రొయ్యూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కావిరి మొండయ్య, శంకరాజ్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండగోర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఎండీ అప్సర్ పాషా, బ్లాక్ అధ్యక్షులు వసంత శ్రీనివాస్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మండల, టౌన్ వర్కింగ్ సరికొప్పుల శ్రీనివాస్, కొండర్ల మోహన్, జాడి సత్యనారాయణ, కె నర్సింహులు, జోడే నరసయ్య, శ్రీకాంత్, సాయిని ప్రవీణ్, ప్రభాకర్, కావిరి రాజేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో పారిశుద్య పనులు

**పనులను పరశీలించిన జిల్లాపంచాయితీ అధికారి**
**పంచాయితీ కార్యదర్సి ఆద్వర్యంలో పనులు**
**పరిశుభ్రంగా దేవతలగద్దెలు, భక్తుల విడిదిగృహలు.**

**తాడ్వాయి ప్రభాతవార్త (12జనవరి)** మినిమేడారం సమీపిస్తుంది పొరుగు



రాష్టాలకు చెందిన వేలాదిమంది భక్తులు మేడారాన్ని సందర్సిస్తున్నారు. భక్తులు బాగాఉన్న ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా పారిశుద్య పనులు చేపట్టారు. మూడురోజులుగ ఈపనులుచేస్తున్నారు. ఇదివరకు బుధ,గురు, ఆదివారం లలో భక్తులు వచ్చేది. మినిజాతర సమీపించడంతొ ప్రతీరోజువచ్చే భక్తులు జాతర ప్రాంతాలలో విడిదిగృహల్లో ఉంటున్నారు. జిల్లాపంచాయితీ అధికారి దేవరాజ్ మేడారాన్ని సందర్సించి పనులను పరశీలించారు. కార్మికులకు సూచనలిచ్చారు. పనులుఏవిదంగా చేయ్యాలే దుమ్ములేవకుండా భక్తులకు ఇబ్బంది ఏర్పడకుండా చేప్పారు. ఈపనులు పంచాయితీకార్యదర్సి కె సతీష్ కుమార్ ఆద్వర్యంలొ చేస్తున్నారు. కారోబార్ కూలీలటేమ్ లవెంబటి ఉంటిచేపిస్తున్నారు. రెడ్డిగూడెం, దేవతల గద్దెలు ఐటిడీఏ క్యాంపుకార్యాలయం విడిదిగృహలు ఈప్రాంతాలలో పనులుచేపిస్తూ, దుమ్మురాకుండా ట్రాక్టర్ తొనీళ్లుచల్లిస్తున్నారు. గద్దెలచుట్టు చేపట్టిన పనులతొ శుభ్రంగా ఉన్నాయి. మేడారంలోని జాతర పరిసరాలలో రోడ్లుపరిశుభ్రంగా ఉన్నాయి. ఈక్రమంలొ భక్తులు, పూజకరులు దర్స నానికి వస్తున్న ప్రముకులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. మినిజాతర ఇంకా నెలరోజూలె ఉన్నది. జిల్లాపంచాయితీ అధికారులు ముందస్తుగ పనులపై దృషట్టిపెట్టడం మిగతాశాఖల అధికారులకు కనువిప్పు కలిగేవిధంగా చేస్తున్నారని భక్తులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఈసారిమాత్రం పారిశుద్య పనులదే ముఖ్యమైనదిగా నిలుస్తుంది.కరెంటుఅదికారులు రాత్రిసమయంలో కూడసరఫరా చేస్తె పున్నమి వెన్నెల ఇప్పుడేవచ్చినట్లుగా ఉంటుంది.

# క్రేడాయి ప్రాపర్టి షో ప్రాంభించిన మంత్రి, ఎమ్మెల్యే...

*హన్మకొండ బ్యూరో. డిసెంబర్ 11. ప్రభాత వార్త.*

హనుమకొండ లోని వడ్డేపల్లి పి జి అర్ గార్డెన్స్ లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రేడాయి ప్రాపర్టి షో 3 ర్ డి ఎడిషన్ ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి ,రెడ్ రాష్ట్ర క్రాస్ ఈ ్ళమెంబర్ శ్రీనివాస్ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1999 ఢిల్లీలో ప్రారంభమైన క్రెడాయి సంస్థ అంచాలంచెలుగా ఎదుగుతూ దేశ వ్యాప్తంగా రావడం గొప్ప పరిణామం. అభివృద్ధి పరమైన కార్యక్రమాలతో పాటుగా సామజిక సేవ కార్యక్రమాలు చేయడం పట్ల మంత్రి అభినందించారు. సగటు మధ్యతరగతి కుటుంబానికి అనుగుణమైన కలల సౌదానికి క్రెడాయి సంస్థ ఒక అద్భుత వేదిక అని అన్నారు. ఈ సంస్థ లో గృహ నిర్మాణం తో పాటు గృహోపకారణాలు కూడా అందుబాటులో ఉండటం చాలా గొప్ప విశేషం అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు వారికి అనుగుణమైన అవకాశాలు కలుగుతాయని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని రంగాల అభివృద్ధికి సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయి. హైదరాబాద్ తరువాత అతిపెద్ద రెండో పెద్ద నగరం వరంగల్, హనుమకొండ, ఖాజీపేట త్రినగరం అని అన్నారు. ఇటీవలే ప్రజా ప్రభుత్వ నాయకత్వంలో 6000 వేల కోట్లతో అభివృద్ధి కార్యకమాలకు శ్రీకారం చుట్టిన విషయం గుర్తు చేసిన మంత్రి. రైలు మార్గం, ప్రధాన జాతీయ రహదారులు, విద్య రంగాల్లో కాకతీయ యూనివర్సిటీ, కిట్స్ , ఎన్ ఐ టీ, వైద్యరంగంలో ఏం జీ ఏం కాకతీయ మెడికల్ కాలేజ్ ఉన్నాయని అన్నారు. అన్ని విధాలుగా అభివృద్ధికి యోగ్యమైన ప్రాంతంగా హనుమకొండ నగరం ఉందని, ఇలాంటి ప్రపోర్టీ షో లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రియల్టర్, కన్స్ట్రక్షన్ లకు పూర్తి స్వేచ్ఛయుత వాతావరణం కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొంత మేర రియలస్టేట్ రంగం వెనక్కి తగ్గిందని రానున్న రోజుల్లో డబల్ స్పీడ్ లో పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి సంస్థ వరంగల్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి, నేషనల్ ఈసి మెంబర్ రామచంద్రారెడ్డి, క్రెడాయి వరంగల్ సంస్థ ఉపాధ్యక్షులు ఎన్. అమరేందర్ రెడ్డి, ఎస్. అమర్లింగేశ్వర్ రావు, ఎం. రవీందర్ రెడ్డి, సాధారణ కార్యదర్శి జె. మనోహర్, సంయుక్త కార్యదర్శి ఎల్. రజినీకాంత్ రెడ్డి, ఎం. రాజ్ కుమార్, జి. రాజేందర్ రెడ్డి కోశాధికారి ఎ. వెంకట మల్లా రెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ వరుణ్ కుమార్ అగర్వాల్ మరియు యూత్ వింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి

*దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త*

మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లకిడె లింగారావు గుండెపోటుతో మృతిచెందారు. శనివారం ప్రార్థీవ దేహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళ్లర్పించి సంతాపం తెలిపారు. మృతుడి భార్య రాధబాయి, కుమారులు రాజు, గోపి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో



నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు వేముల ఇంద్రదేవ్, హింగె రామారావు, కొత్తకొండ రవివర్మ, డ్యాగం శివాజీ, పెండెం రామానంద్, చెన్నూరి కిరణ్‌రెడ్డి, బండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లకిడె లింగారావు గుండెపోటుతో మృతిచెందాడు మృతుడి ప్రార్థీవ దేహానికి ఆరె సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, రైతు విమోచన సంస్థ మాజీ సర్పంచ్ నాగుర్ల వెంకటేశ్వర్లు పూలమాల వేసి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ పరామర్శలో ఆరె సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చందర్‌రావు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు చందర్‌రావు, జిల్లా గౌరవ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు గుండెకారి రవికుమార్, ఆరె సంఘం మండల అధ్యక్షుడు లాండె రమేష్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, రఘుపతి తదితరులు పాల్గొన్నారు. కాగా మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

# చదువుతోనే ఉన్నత లక్ష్యాయాలు నెరవేరుతాయి

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు.

*హసన్ పర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త.*

విద్యార్థి దశలో ఉన్నతంగా ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరాలంటే చదువు ఒక్కటే మార్గమని, దాని ద్వారానే లక్ష్యాలు నెరవేరుతాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపాడు. ద సర్టిల్ లాట్ ఆఫ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ సమీపం లోని మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ 3వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తొలుత విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ నడుమ పాఠశాలకు చేరుకున్న ఎమ్మెల్యే నాగరాజు యాజమాన్యం వారు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికి అనంతరం విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. ఎమ్మెల్యే చైర్మన్, అధ్యక్షులు డైరెక్టర్స్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశాడు. అందరి సహకారంతో అందరి ఆశీర్వాదంతో నేను ఎమ్మెల్యేగా గెలవడం నాగెలుపులో మొదటి రోజే చెప్పాను నేను ఎక్కువ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్, మెడికల్ అండ్ హెల్త్, అగ్రికల్చర్ తర్వాత డెవలప్మెంట్ చేస్తాను నేను గెలిసిన మొదటి రోజు లోనే చెప్పాను. తప్పనిసరిగా ఆ దిశగా పోతున్నాం. ప్రతి ప్రభుత్వ పాఠశాల, హాస్టల్ కూడా నేను తనిఖీ చేస్తూ వెళ్తూ బడుగు బలహీన వర్గాల పిల్లల అన్ని వసతులు కల్పిస్తూ వారికి అండగా ఉంటూ ప్రైవేట్ స్కూల్స్ తో పోటీపడుతూ గవర్నమెంట్ స్కూల్స్ కూడా ఇప్పుడు ముందుకు వస్తున్నాయి .చాలా సంతోషంగా ఉంది. గతంలో ప్రభుత్వ పాఠశాల వ్యవస్థ ఆ ఉపాధ్యాయుడు అదే గ్రామంలో ఉండేవాడు వారి పిల్లలను అదే స్కూల్లో చదివించేవాడు తన జ్ఞానాన్ని సంపదను అంత కూడా ఆ స్కూల్లో చదివే విద్యార్థుల కోసం వెచ్చించేవాడు ఎలాంటి బేషాలకు పోకుండా ఎలాంటి కాన్ఫిడెన్స్ అంటే పిల్లలకు తన యొక్క మొత్తం ఉన్న నాలెడ్జ్ అంతా తన కొడుకుకు ఎంత ప్రాధాన్యత ఇస్తాడో మిగతా పిల్లలకు కూడా అంత ప్రాధాన్యత ఇచ్చే గొప్ప వ్యక్తి ఉపాధ్యాయ వృత్తి. ఇప్పుడు అలాంటి వ్యవస్థ నుండి దూరం వెళ్ళిపోయాము అన్నారు. గ్లోబలైజేషన్ లో పోటీ పడాలంటే ఇంగ్లీష్ అనేది చాలా ముఖ్యం డెవలప్మెంట్ చేసుకోవడం ఇక్కడున్న ఇన్స్టిట్యూషన్ లో చూస్తుంటే ఈ ప్రాంతం అంతా కూడా చక్కటి వాతావరణంతో మొదటిగా మనం ఎంట్రెన్స్ లో ఎంటర్ కాగానే పిల్లలు వారి యొక్క మార్చ్ ఫాస్ట్, థాంక్స్ డిస్ప్లేన్ చాలా చక్కగా ఉందన్నారు. మన పిల్లలు అమ్మాయిలు, అబ్బాయిలు చాలా చక్కటి భరత నాట్యం సాంప్రదాయంగా మన యొక్క శివపార్వతుల నాట్యం చాలా చక్కగా ఉన్నాయని కొని ఆడారు. ఒక స్కూలుకు పంపించినంక మన బాధ్యత అయిపోతుందనుకోవడం పిల్లలు ఇంటికి వచ్చినప్పుడు గానీ అంటే పిల్లల్లో ప్రవర్తన పరివర్తన ఎలా ఉందని గమనించవలసిన బాధ్యత మన తల్లిదండ్రుల మీద కూడా ఉంటుంది అంతకంటే రెట్టింపు మన పిల్లవాడు హాలిడేస్ లో వచ్చినప్పుడు వారిని గమనించి వారు వారి యొక్క నడవడిక చాలా ఇంపార్టెంట్ ఎందుకంటే చాలా తొందరగా గ్రాఫ్ చేయగలరు చూస్తున్నాం ఈరోజుల్లో హాస్టల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కావున తల్లిదండ్రులను తప్పనిసరిగా వారికి కేటాయించవలసిన సమయం కేటాయించి వారితో మీరు తప్పనిసరిగా స్కూల్లో జరిగే కార్యక్రమాలు వారు చదివే చదువు వారు నేర్చుకునే విధానం చేసే విధానం నడవడిక అన్నిట్లో కూడా మీరు భాగస్వాములు కావాలని నేను వేదిక మీద మీ అందరిని తల్లిదండ్రులు ఎంత పెద్ద ఎత్తునవచ్చారు కాబట్టి నేను ఒకసారి మీ అందరికీ కూడా గుర్తు చేస్తున్నా. ఎందుకంటే మీరు ఇంటికి వచ్చేసరికి చాలా టీవీ ఎలక్ట్రానిక్ మీడియా చాలా పవర్ ఫుల్ అయిపోయింది దయచేసి నేను తల్లిదండ్రులకు చేసే విజ్ఞప్తి పిల్లల వారి భవిష్యత్తులో మంచి ఒక మంచి ఒక పొజిషన్ కి వచ్చే వరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని , ఉపాధ్యాయులందరి నీ కోరుతున్నాను. పిల్లల ఎమోషనల్ అంటే కొందరు ఫిజికల్లీ ఎమోషనల్ అయితారు, కొందరు మెంటల్ ఎమోషనల్ సోషల్ అవేర్నెస్ ఉంటారు. కాబట్టి వీళ్ళందర్నీ కలిపి ఇదొక దేవాలయం లాంటిది ఇంత మంచి ఒక వృక్షం కింద వస్తున్న పిల్లలు ఈ అట్మాస్ఫియర్ లో పిల్లలు బాగు చేసే మీపైన ఎంతో గురుతారమైన బాధ్యత ఉందని గుర్తు చేస్తున్నన్నాడు. దేశ భవిష్యత్తు తల్లిదండ్రులు మీపైన అపారమైన నమ్మకంతోని అపారమైన గౌరవంతోనే మీ దగ్గరికి మీ హాస్టల్లో వేస్తున్నారు. కాబట్టి పిల్లలు మంచిగా ఒక సొసైటీకి అందించవలసిన బాధ్యత మీది అని తెలియజేస్తూ స్కూల్స్ యజమానియానికి నేను నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ అలాగే పిల్లలకు, తల్లిదండ్రులకు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ మీ అందరూ కూడా మీ పిల్లల భవిష్యత్తు భావితరాలకు వారు అనుకున్న కోరికలు అన్ని కూడా సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జోస్ నేదుముద్దన్, స్కూల్ అధ్యక్షులు గంద్ర సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, నేదునూరి సునీల్ ,పిల్లల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య ఉద్యమంలో పరాక్రమ శాలి ఓబన్న

## -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

*నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త*

మొదటి తరం స్వతంత్ర్య సమరంలో వడ్డె ఓబన్న అతి పరాక్రమశాలి ధైర్యవంతుడని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం వడ్డె ఓబన్న 218వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంతా వారి జయంతిని అధికార పూర్వకంగా జరుపుకుంటున్నారు. వడ్డెర సంచార జాతి కులమునకు చెందిన వడ్డెర ఓబన్న రేనాటి ప్రాంతంలో ఈయన జన్మించారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో ఘర్షణలు జరిగాయి. ఘర్షణలు క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారి ఆ పోరాటాల్లో ముఖ్యమైనది ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాట పోరులో సైన్యాధ్యక్షుడుగా వడ్డెర ఓబన్న పోషించి వీరోచిత పాత్రను చరిత్రలో మర్చిపోని నిధి వడ్డెర్లకు ఓబన్న పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ పెండెం రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, కౌన్సిలర్ ఒర్సు అంజలి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు, డిఏలు వెంటనే విడుదల చేయాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి,

వరంగల్ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులు, అలాగే పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల ఐదు విడతల కరువు భత్యాలు వెంటనే విడుదల చేయాలని నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ అధ్యక్షతన టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన వరంగల్ ఉమ్మడి జిల్లా బాధ్యుల, ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సి రెడ్డి మాట్లాడుతూ చాలాకాలంగా రిటైర్ అయిన ఉపాధ్యాయుల బిల్లులు, ఉపాధ్యాయుల ముఖ్యమైన బిల్లులు, ఈ కుబేర్ లో చాలా కాలంగా పెండింగ్లో ఉన్నాయని బిల్లులు రాక చాలామంది ఉపాధ్యాయులు మానసిక వేదన అనుభవిస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి బిల్లులు ఉపాధ్యాయులు అకౌంట్లో జమ చేయాలని, అలాగే ఉపాధ్యాయులు చాలాకాలంగా కోరుతున్న పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కోసం ,ఉపాధ్యాయ హక్కుల కోసం ఉపాధ్యాయులు యొక్క అనేక సమస్యల కోసం గత ఆరు సంవత్సరాలుగా తాను పోరాటం చేస్తున్నానని, మండలి వేదికగా అనేక సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కొన్ని సమస్యలు పరిష్కరించామని, అలాగే పెండింగ్లో ఉన్న మరికొన్ని సమస్యల పరిష్కారం కోసం తనను మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు ఇవ్వాలని ,అలాగే ఉపాధ్యాయుల యొక్క సర్వీస్ రూల్స్ రూపొందించాలని, ఖాళీగా ఉన్న డీఈవో పోస్టులు భర్తీ చేయాలని ,డిప్యూటీ డీఈవోలు, డైట్ లెక్చరర్లు మొదలైన వాటిని పదోన్నతుల చేత భర్తీ చేయాలని అన్నారు. మరో ముఖ్య అతిథి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకగా గత ఆరు సంవత్సరాలుగా శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన ఉంటూ నీతిగా, నిజాయితీగా పోరాటం చేస్తున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ,కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు, సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలని అన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వాలని, గురుకుల ఉపాధ్యాయుల పనివేళలు మార్చాలని, గురుకుల పాఠశాలల్లో కేర్ టేకర్లను నియమించాలని , ఉపాధ్యాయులను బోధ నేతర పనులకు వాడుకోవద్దని డిమాండ్ చేశారు .టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు రంజిత్ కుమార్, సమ్మరావులు మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు .ఇంకా ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి కిరణ్ కుమార్, వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్ సదానంద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఏ విద్యా దేవి, సీతారాం, టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సిహెచ్ రవీందర్ రాజు, పెండెం రాజు, తాటికాయల కుమార్, సి సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు ఏ రాజారాం, చంద్రయ్య, మోజెస్, రవీందర్ పాక శ్రీనివాస్ , మల్లి,క్ బి. వెంకటేశ్వరరావు, నామోజు శ్రీనివాస్, తాబేటి కుమారస్వామి ,లింగమూర్తి, గిరిధరాచార్యులు, డి సమ్మక్క రేణుక, సుమలత, జి భాస్కరరావు, రాష్ట్ర నాయకులు శ్రీధర్ కుమార్ లోడి,జూనియర్ కాలేజ్ లెక్చరర్ల సంఘం నాయకులు ఆసనాల శ్రీనివాస్ ,మల్లారెడ్డి ,విజయ్ మోహన్ , తదితరులు పాల్గొన్నారు.




# రాబోయే రోజుల్లో జూ పార్క్ కు వైట్ టైగర్, లయన్స్ తీసుకువస్తాం

## అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేక

### కాకతీయ జూ పార్క్ లో నాలుగు జాతుల జంతువులు విడుదల

ప్రభాతవార్త ప్రతినిధి ,

వరంగల్ రాబోయే రోజుల్లో వరంగల్ కాకతీయ జూ పార్కు కు వైట్ టైగర్, లయన్స్ ను తీసుకువస్తామని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం హనుమకొండ హంటర్ రోడ్డు లోని కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్,హాఫ్, బార్కింగ్ డీర్లను రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ హంటర్ రోడ్డులోని వరంగల్ కాకతీయ జూ పార్కులో రెండు పులులు, రెండు బైసన్ , హఫ్ డీర్ , బార్కింగ్ డీర్ లను విడుదల చేసుకున్నామని అన్నారు. జూ లోకి వచ్చిన జంతువులతో మనం మమేకమైతే అవి ఆరోగ్యంగా ఉంటాయని మీకు మానసిక ఒత్తిడి ఉంటే ఈ జూ లో వాకింగ్ చేయాలని సూచించారు. టైగర్ బోన్ లో నుండి బయటకు రాగానే ఆనందం వేసింది మన ఇంట్లోకి కొత్త వ్యక్తి వచ్చిన విధంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో వైట్ టైగర్ , సింహాలను కూడా త్వరలోనే తీసుకువస్తామన్నారు . సందర్శకుల సంఖ్యను పెంచుకుంటామని హైదరాబాద్ తర్వాత పెద్ద జూ పార్క్ వరంగల్ లోని కాకతీయ జూ పార్క్ అని, ఇప్పటివరకు మీడియం జూ పార్కుగా ఉండేదని పేర్కొన్నారు. ప్రథమ శ్రేణి జూ పార్కుగా మార్చేందుకు కేంద్రం అనుమతి కోసం ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. కేంద్రం నుండి అనుమతి లభిస్తుందన్నారు. హైదరాబాద్ కి మించి ఇక్కడ జూ పార్క్ అభివృద్ధి చేసుకుందాం. జూ పార్కులో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల నిమిత్తం రూ. కోటి నిధులతో చేపట్టిన పనులకు శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించి కమిషనర్ కు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. ఫారెస్ట్ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. విలువైన వృక్షాలు ఉన్నాయని, జంతువులతో పాటు విలువైన వృక్ష సంపదను కాపాడుకోవాలన్నారు. వారం రోజులలో ప్రజా ప్రతినిధులు ఫారెస్ట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూ పార్క్ ను అభివృద్ధి చేసే విషయంలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎవరైనా పెంచుకునే వారు ఉన్నట్లయితే వారికి ఇచ్చే విధంగా అడాప్షన్ బ్రోచర్ ను విడుదల చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో జూ పార్కును మరింత పెద్దదిగా చేసేందుకు ఈ స్థలం సరిపోనట్లయితే బయటకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. ఈ విషయమై ఆలోచన చేసామని, దీనిపై కసరత్తు చేస్తున్నామని, సాధ్య అసాధ్యాలను పరిశీలిస్తున్నామన్నారు, స్థలము అవైలబిలిటీ ఉంటే కేంద్రం సహకరించి నిధులను కేటాయించినట్లయితే సాధ్యపడుతుందన్నారు. పెద్ద జూ పార్కు అంటే చాలా ఖర్చుతో కూడుకున్న దని, దానికి కేంద్రం అనుమతి కూడా కావాల్సి ఉంటుందన్నారు. ఇవన్నీ సాధ్యమైతే దేవునూరు గుట్టల వైపు పెద్ద ప్రదేశం ఉందన్నారు. అక్కడికి పంపేందుకు లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. కేంద్రం సహకరిస్తే నూరు శాతం అభివృద్ధి చేస్తామని, ఇప్పుడున్న జూపార్కును సందర్శకుల కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరింత అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తూ ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ ఫ్రీ జూ గా మార్చడం జరిగిందని, బట్ట సంచులను వినియోగించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జంతువులను, ప్రకృతిని కాపాడుకుంటేనే ఆనందంగా.. సంతోషంగా ఉంటామన్నారు. అడవిని కాపాడుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. సైన్స్ ఫెయిర్ మాదిరిగా జూ పార్క్ లో ని జంతువుల లపై పిల్లలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విషయంలో టికెట్ ధరలలో కన్సెషన్ ఇవ్వడం, కొంతమందిని ఫ్రీగా చూపించడం వాలంటీర్ గా తీసుకోవాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కాకతీయ జూ పార్క్ ప్రత్యేకతను సంతరించుకునే విధంగా అన్ని విధాల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. సిటీ మధ్యలో ఉన్న ఈ జూ పార్క్ బయటకి తరలించాలి 200 ఎకరాల స్థలం కేటాయించి కేంద్ర ప్రభుత్వం అనుమతించాలని కోరారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొండా సురేఖ అటవీ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు ఈ జూ అభివృద్ధి చెందిందని జూ లో 26 మూసి ఉన్న ఎన్ క్లోజర్ లు ఉన్నాయని స్కూల్ విద్యార్థులు ,ఫ్యామిలీ లు ఇక్కడికి రావాలని కోరారు.సంవత్సరానికి 24 లక్షల ఆదాయం వస్తుందని ఇక్కడ సీతాకోక చిలుక పార్క్ ఉందని 550 వన్యప్రాణులను రక్షించడం జరిగిందని జూ లో జంతువులను దత్తత తోసుకోవడానికి అవకాశం కల్పిస్తామని అన్నారు.ఆ జంతువుకు అయ్యే ఖర్చు నెల నెల ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీఎఫ్ఓలు లావణ్య,, అనూజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పై పూటకో మాట మాట్లాడడం.విడ్డూరం...

### తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు.వరికెల కిషన్ రావు.....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల.కిషన్ రావు రేవంత్ సర్కారు పై విరుసుక పడ్డారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వం పూటకో మాట మాట్లాడడం హాస్య స్పందనగా ఉందని ఎన్నికల ముందు రైతులకు ఇంచ్చిన మాట



మార్చి రూ.12 వేలు ఇస్త మనడం విడ్డూరంగా ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి( టీ ఆర్ ఆర్ ఎస్) తరుపున ఆయన డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు ఆధ్వర్యంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర సర్కారు రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను తప్పనిసరిగా 15000 ఇవ్వాలని కోరారు. తమది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ సర్కారు భరోసాలో కోతలు విధించడం సరికాదని పేర్కొన్నారు. రూ. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని కోరారు. సన్న వడ్లకు ప్రభుత్వం చెల్లించే బోనస్ సైతం రైతులకు పూర్తిస్థాయిలో అందడం లేదని, ప్రభుత్వం ఈ విషయమై దృష్టి సారించి మిగితా రైతులకు అందేల కృషి చెయ్యాలని ఈ సంధర్బంగా అన్నారు ఈ కార్యక్రమములో వరికెలకిషన్ రావు తో పాటు రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ రైతు రక్షణ సమితి ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కొక్కు .తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి రామారావు, కమలాపూర్ మండల అధ్యక్షుడు నూనె రమేష్, నాయకులు హింగె రవీందర్, స్వర్గం అనిల్, కాంపెల్లి రాజు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ పద్మాక్షి కాలనీలో పోలీసుల కార్డెన్ సెర్చ్

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మాక్షి కాలనీలో వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. పద్మాక్షి కాలనీలోని ప్రతి ఇంటిని సోదా చేశారు. అనుమానం గల వ్యక్తులు ద్విచక్ర వాహనాలు తదితర వాటిపై పోలీసులు దృష్టి సారించారు. అనుమానం గల వారిపై దర్యాప్తు చేశారు. హనుమకొండ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ వై సతీష్, కే యూ పోలీస్ స్టేషన్ సి ఎస్ హెచ్, ఓ ఎస్ రవి ,సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ రెడ్డి మరియు హనుమకొండ సబ్ డివిజన్ లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ ఆస్తులు దోచుకుంది కేటీఆర్ వన్‌ప్లస్ సిక్స్ కుటుంబం

**- ఉద్యమకాలంలో పదవులు సంపాదించిన కేసీఆర్ కుటుంబం**

**-డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ ప్రజల సొమ్ము, ఆస్తులు దోచుకుంది కేటీఆర్ వన్‌ప్లస్ సిక్స్ కుటుంబమని.. కానీ రేవంత్‌రెడ్డి కుటుంబంపై ఆపనిందనలు మోపడం సిగ్గుచేటని జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనకోసం ప్రథమంగా ఉద్యమకారున్ని నేను అని కొమ్మూరిప్రతాప్‌రెడ్డి తెలిపారు. కేసీఆర్ చేసింది దొంగ ఉద్యమం అని, సోనియాగాంధీ దయవల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని, అసలు తెలంగాణ రావడం కేసీఆర్‌కు ఇష్టం లేదని, తెలంగాణ వద్దని అడ్డుపడడంవల్లనే ఐదేళ్లు ఆలస్యమైందన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో కేసీఆర్ కుటుంబం పదవులు సంపాదించిందన్నారు. తెలంగాణ సాధించిన తరువాత ప్రజలను మోసంచేస్తూ అనేక అక్రమాలు అవినీతి మోసాలు, భూకబ్జాలకు చేసి కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయలు కూడబెట్టిందని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం ఉద్యమంచేసిన ఉద్యమకారులను అణచివేసి బయటకు పంపి కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు మంత్రి పదవులు కట్టబెట్టారన్నారు. రాష్ట్రం వచ్చాక తెలంగాణ రాజులా ఫాం హౌజ్‌లో పడుకొని పరిపాలన చేశావని దుయ్యబట్టారు. పదేళ్ల పరిపాలనలో పధ్నాలుగేళ్ల ఉద్యమంలో డబ్బులు, పదవులు తప్ప తెలంగాణ ప్రజల భాగోగులు పట్టలేదని విమర్శించారు. కాగా, ప్రస్తుతం పనిచేయని కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు అని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి వచ్చిన తరువాత ఏడాదిలోపే ఆరుగ్యారంటీలు అమలుచేస్తూ సంక్షేమ పాలన సాగిస్తుండగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, కానీ పచ్చకామర్ల వ్యక్తికి అందరూ పచ్చగానే కనిపిస్తారనే సామెతగా కేటీఆర్ దుర్మార్గంగా రేవంత్ రెడ్డి కుటుంబంపై వన్‌ప్లస్ సిక్స్ అంటూ అపనిందలు వేస్తున్నారని అది కేసీఆర్ కుటుంబానికి వన్‌ప్లస్ సిక్స్ వర్తిస్తుందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలుచేశారా, దళితులకు సీఎం పదవి ఇచ్చారా, మూడు ఎకరాల భూమి ఇచ్చారా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే ఏడులక్షల కోట్ల అప్పు, ఆస్తులు ఎక్కడున్నాయి అని, అన్నీ దోచుకున్న కేసీఆర్ ఇండ్లలో ఉన్నాయని ఆరోపించారు. 2014నుంచి 2023వరకు ప్రతిశాఖలో జరిగిన ప్రతీ అక్రమాన్ని బయటపెట్టాలన్నారు. ఈ ఫార్ములా రేసులో ఆర్‌బీఐ అనుమతిలేకుండా కోట్ల రూపాయలు దారాదత్తం చేశారని, కేటీఆర్ బలవంతంతోనే డబ్బులు ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ సెక్రటరీ చెప్పినా సిగ్గులేదా అని విమర్శించారు. ఇక కొండపోచమ్మ ప్రాజెక్టు నీరు కేసీఆర్ పొలానికి పోతున్నా ఏ రైతుపొలానికి రావడం లేదని, దీంతో ఆరువేలమంది నిరాశ్రయులను చేశారనానన్నరు. తెలంగాణకు ద్రోహంచేసిన పాపం ఊరికేపోదన్నారు. ఇక దొంగప్రాజెక్టు ఇరిగేషన్ ఫైనాన్స్ మినిస్టర్ హరీష్‌రావు దీనిపై విచారణచేసి బయటకు తీయాలన్నారు. దీనివల్ల ఇద్దరు దుర్మార్గులకు శిక్షవేయాలని, ఫార్ములా ఈరేసులో స్కాంచేసి దోషి అయిన కేటీఆర్‌ను తప్పకుండా జైలుకు పంపించాలన్నారు. సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ నాయకులు చెంచారపు బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన జర్నలిస్ట్ రాజ్‌కుమార్‌కు ధైర్యంచెప్పిన మాజీమంత్రి

**- అక్రమంగా అరెస్టుచేయడం అన్యాయం**

**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఆర్‌జీ టీవీ రాజ్‌కుమార్ అక్రమ అరెస్టుపట్ల శనివారం జనగామ సబ్‌జైలులో ఉన్న రాజ్‌కుమార్‌ను ములాకత్ ద్వారా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి ధైర్యం చెప్పారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి పాలనలో అరాచకాలు చేసి లొంగతీసుకునే ప్రయత్నంచేస్తున్నారని, గత పదేళ్లలో ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరిగాయా అన్నారు. హరీష్‌రావు, కేటీఆర్‌తోపాటు తనపై కూడా కేసులు తోడాలని చూశారుకానీ ఏమీ దొరకలేదన్నారు. రేవంత్‌రెడ్డి గుణం తనకు తెలుసునని, కక్ష పూరితంగా ఉంటుందని ఆరోపించారు. రాజ్‌టీవీ ఒక గిరిజన బిడ్డలు పెట్టినటువంటి పబ్లిక్ వాయిస్ ఛానల్ అని, ప్రజలవద్దనుంచి తీసుకున్న వాయిస్‌ను యూట్యూబ్, సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. కాగా, ఈ ఛానల్ వారు గతంలో కాంగ్రెస్‌పార్టీకి సపోర్టు చేశారని, కానీ ఈ ప్రభుత్వ పాలనలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుకు అన్యాయం చేస్తున్నాడని తెలుసుకుని ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియచేశారని, దీంతో సదరు ఆర్‌జీ టీవీ గిరిజన జర్నలిస్టులను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం అన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇప్పటికే ముగ్గురు గిరిజన బిడ్డలపై అక్రమ కేసులతో అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని, అందులో భాగంగానే ఒక గిరిజన బిడ్డ పాలకుర్తి పోలీస్‌స్టేషన్ సాక్షిగా చనిపోవడం జరిగిందని, పాలన చేతకాక ఇలా ప్రభుత్వం ప్రజలను ఇబ్బందిపెడుతుందని ఆరోపించారు. పోలీసులను బెదిరించి అక్రమ కేసులు పెట్టడం మానాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాసారోకోలు చేస్తామన్నారు. ఈ అక్రమ బెదిరింపులు, కేసులకు భయపడేది లేదని, అక్రమంగా అరెస్టు చేసిన ఆర్‌జీ టీవీ రాజ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని వారు ఈసందర్భంగా డిమాండ్‌చేశారు. అన్యాయంగా పేద కుటుంబ గిరిజన యువకుడిపై కేసులు పెట్టడం సరికాదని, వెంటనే కేసు విత్‌డ్రా చేసుకొని అతడిని విడుదల చేయాలని లేనిపక్షంలో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ, పాలకుర్తి బీఆర్‌ఎస్ నాయకులు, జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, కోతిప్రవీణ్, ఊడుగుల నర్సింహులు, రావుల తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## స్థానికసంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను అధికమెజార్టీతో గెలిపించుకోవాలి

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, జనవరి 11 ప్రభాతవార్త :*

రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్ట అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే స్థానిసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటానని తెలిపారు. తాను ఓడినా కూడా ప్రజలకోసం పనిచేస్తున్నానని, నీతి, నిజాయితీతో ఉంటేనే ఏదైనా సాధ్యమన్నారు. ఓటరు జాబితాలో కొత్తగా నమోదైన వారి వివరాలు తెలుసుకుని ఎమైనా తప్పిదాలు ఉంటే వెంటనే తనకు తెలియచేయాలని సూచించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడుముందుంటుందన్నారు. అనంతరం పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జి, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. అలాగే సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలను సోషల్‌మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అదేవిధంగా ప్రతీఒక్కరూ కూడా పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని కోరారు.



జనగామ
వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## రోడ్డుభద్రత నియమాలపై అవగాహన

*తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :*

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డుభద్రతా నియమాలను పాటించాలని ఎస్సై శ్రీదేవి అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తావద్ద రోడ్డు భద్రత మాస ఉత్సవాలలో భాగంగా వాహనదారులకు శనివారం అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈసందర్భంగా ఎస్సై శ్రీదేవి మాట్లాడుతూ వాహనదారులు మద్యంసేవించి వాహనాలు నడప రాదని, పదేపదే




వాహనాలను అధిగమించి ప్రయాణం చేయవద్దని, అలా చేస్తే ప్రమాదాలు సంభవిస్తాయని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో ఫోన్ మాట్లాడవద్దని, మూలమలపుల వద్ద జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. అకస్మాత్తుగా బ్రేక్‌వేయడంతో ప్రమాదాలు చోటుచేసు కుంటాయని తెలిపారు. చిన్నచిన్న ప్రయాణ తప్పిదాల వల్ల ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, కనకరాజు, సురేష్,వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ చౌరస్తాలో బారాస శ్రేణుల బైఠాయింపు

*పాలకుర్తి, జనవరి 11 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గకేంద్రంలో శనివారం బారాస శ్రేణులు రాస్తారోకో, నిరసన ప్రదర్శనలు చేపట్టాయి. ప్రధాన రోడ్డుపై బైఠాయించి సర్కార్కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ పై సోషల్ మీడియాలో అభ్యంత కరరీతిలో పోస్టులు పెట్టాడంటూ ఓ యూట్యూబర్ పై కేసు నమోదుచేసి



రిమాండుకు తరలించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్థానిక కాంగ్రెస్ బడా నేతలు ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. గిరిజన జర్నలిస్టులను టార్గెట్ చేసి ఇబ్బందులు పెట్టడం ఆయా నేతలకు తగదన్నారు. చౌరస్తాలో రహదారికి చుట్టుపక్కల కార్యకర్తలు నిర్బంధంచేస్తూ రోడ్డుపై బైఠాయించారు. యూట్యూబర్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. నేతల ఆందోళన నేపథ్యంలో పెద్దసంఖ్యలో పోలీసులను పాలకుర్తిలో మొహరించడంతో ప్రశాంతంగా కార్యక్రమం ముగిసింది.

## గీత కార్మికుడి కుటుంబానికి గోపా చేయూత

*రఘునాథపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :*

మండలకేంద్రానికి చెందిన గీతకార్మికుడు మల్కాపురం మహేందర్ గౌడ్ (42) తాటిచెట్టుపై నుంచి కిందపడి మృతి చెందగా గోపా ఆధ్వర్యంలో బాధితకుటుంబానికి రూ.25వేల ఆర్థిక సాయం అందజేసి దాతృత్వం చాటింది. శనివారం గోపాజిల్లా అధ్యక్షుడు మేకల పోతుల అంజనేయులుగౌడ్ జిల్లా, మండల గోపా ప్రతినిధులతో రఘునాథపల్లికి చేరుకొని మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. రోదిస్తున్న మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఈసందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గోపామండల అధ్యక్షుడు పుల్ల రవిగౌడ్, మండలప్రధాన కార్యదర్శి గైనిశ్రీనివాస్ గౌడ్, కోశాధికారి ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన రంగవల్లిక పోటీలు

చెన్నారావుపేట, జనవరి 11, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం నిర్వహించిన రంగువల్లిక పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక సిద్దార్థ గురుకులంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మహిళలు, యువతులు, విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ రకాల రంగులతో ఏర్పాటు చేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చాటిన పలువురికి బహుమతులు అందించారు. చెన్నారావుపేటకు చెందిన ఎం.సింధు ప్రథమ (రూ.3016), కుండె లావణ్య ద్వితీయ (2016), యాట శ్రావణి తృతీయ బహుమతి (1016)లు గెలుచుకున్నారు. అలాగే పులి మయూరి నిమ్మ మౌనిక సీహెచ్ రచనలకు కన్సోలేషన్ బహుమతులు 516లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ కంది విజయగోపాల్‌రెడ్డి, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, రిటైర్డ్ ఉపాధ్యాయులు మూర్తి తదితరుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పాపయ్యపేటలో....**

మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని గుడ్‌షఫర్డ్ ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చేపట్టిన ముగ్గుల పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జోసఫ్ విజయ్ మాట్లాడుతూ మహిళల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు ముగ్గుల పోటీలు దోహదపడుతాయన్నారు. విద్యార్థినీలు చదువులతో పాటు ఇలాంటి పోటీ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, రత్నం, శ్రీనివాస్, శంకర్, బాబు, రవీందర్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.





## పీడిత ప్రజల విప్లవ పోరాట మహాయోధుడు లెనిన్

**-సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి**

నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త

ప్రపంచ పీడిత ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన విప్లవ మహా యోదుడు లెనిన్ అని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ చిన్న సూరి అన్నారు. శనివారం సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జనవరి 21న హైదరాబాద్‌లో జరుగు లెనిన్ శత వర్ధంతి సభ జయప్రదం చేయాలని పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం చిన్న సూరి మాట్లాడుతూ రష్యాలో జార్ చక్రవర్ దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా మట్టి మనుషులైన రష్యన్ ప్రజలను విప్లవకారులుగా మార్చి, ప్రపంచంలో మొట్టమొదటి విప్లవ సోషలిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేశాడని అన్నారు. చిన్నతనం నుండి కష్టపడుతూ ఉన్నత విద్యను అభ్యసించి తాడిత పీడిత ప్రజల కోసం అనేక విలువైన పుస్తకాలను అద్భుతంగా రచనలు చేశారని గుర్తు చేశారు. లెనిన్ జీవితాంతం చేసిన కృషి, రచనలు ప్రపంచ పీడిత ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. భారతదేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న సామ్రాజ్యవాద నయా ఉదారవాద ఆర్థిక విదానాలు దేశ ప్రజల మూలుగులను జలగాళ్ల పీల్చుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాడి మంది శ్రమ జీవులు తమ శ్రమను అమ్ముకొన్న వస్తున్న సంపాదను తమ కుటుంబాల పోషణకే సరిపోవడం లేదని అప్పుల పాలై ఆత్మహత్యలు లేదా వలసలు పోవడం జరుగుతుందన్నారు. మరోవైపు దేశంలో క్రోనీ కాపిటల్ లీస్టులు దేశ సంపదలో 80 శాతం తమ సొంత సంపాదనగా మార్చుకోవటానికి మోడి సర్కార్ సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు మైదం పాణి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, డివిజన్ నాయకులు దార లింగన్న, జవహార్‌లాల్, జీ.రవి, పృత్వీరాజ్, శేఖర్‌కుమార్, అశోక్, వెంకన్న పాల్గొన్నారు.



## ఆదర్శవాణి పాఠశాలలో ముగ్గుల పోటీలు

దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త

మండల కేంద్రం ఆదర్శ వాణి పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముందస్తుగా ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నగబోయిన రవి మాట్లాడుతూ విద్యార్థులు వివిధ రంగులతో పాఠశాల ఆవరణంలో ముగ్గులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. సంక్రాంతి పండుగను విద్యార్థులకు వివరించారు. ఎడ్లబండిని, ఆవులను బోగి మంటలను పచ్చని మామిడి ఆకుల తోరణాలను ఎందుకు ఉపయోగిస్తారు. తెలుగు సాంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఇంటిముందు ఆవరణంలో ముగ్గులు వేసి ముగ్గుల్లో బొమ్మెమ్మలు, పిండిపూలు, నవదాన్యాలు, రేగుపండ్లు వేస్తారని తెలిపారు. ఉదయం బసవన్న నాట్యాలు, కోడిపందెలు, ఊర్లో ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఈ పండుగ పరమ శివుడు గజాషూరుడు కడుపులోంచి వస్తాడు కనుక సంక్రాంతి పండుగను జరుపుకుంటారని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బిక్షపతి, ఎగ్జిక్యూటీవ్ ప్రిన్సిపాల్ మణికంఠ, ప్రిన్సిపాల్ స్రవంతి, పీఈటీ దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలను పాటించని విస్‌డమ్, సెయింట్ మేరీ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్‌ఎఫ్, టీడీవీవీ, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, టీడీవీవీ జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్యలు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలు అయినటువంటి విస్‌డమ్ హైస్కూల్, సెయింట్ మేరీ స్కూల్లో యాజమాన్యలు ప్రభుత్వం ఇచ్చిన సంక్రాంతి సెలవుల ఆదేశాలు పాటించకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని ట్టి విషయంపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారికి, మండల విద్యాశాఖ అధికారికి సమాచారం అందించిన కూడా పట్టించుకోక పోవడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. వెంటనే అధికారులు స్పందించిన ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఘనంగా రంగవల్లులు, భోగిమంటలు

నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త

రాభోయే బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని ముందస్తుగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలబాలికలచే రంగవల్లులు, బోగిమంటల కార్యక్రమం శనివారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీవిద్యానికేతన్ హైస్కూల్‌లో



సంక్రాంతి పర్వదిన విశిష్టతను ప్రజలకు వివరించే విధంగా సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్ధలతో ఆయా కాలాలకు సంబంధించిన దేవతలను, వాటికి సంబంధించిన విషయాలను తెలియజేస్తూ పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదర్శ వాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ ఆంగ్ల సంవత్సర ప్రారంభంలో వచ్చే మొదటి పండుగ సంక్రాంతి అని అదేవిధంగా అందరికి అన్నం పెట్టే అన్నదాతల చేతికి పంటలు వచ్చే గొప్ప సీజన్ అని ఆయన గుర్తు చేశారు. సంక్రాంతి పండుగ అంటే సైన్స్‌కు ప్రతిరూపం అని అలాగే సూర్యుడు మకర రాశిలో ప్రకాషించే రోజు ముందు రంగవల్లులు వేయడంతో పాటు గంగిరెద్దుల ఆటలు, బోగిమంటల కార్యక్రమం చేసుకోవడం ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయమని ఆయన గుర్తు చేశారు. అనంతరం సంక్రాంతి పండుగ మానవ హారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కవిత, బిక్షపతి, ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండవీటి శౌరయ్యకి నివాళ్లర్పించిన పిసిసి సభ్యులు

నెక్కొండ, జనవరి 11, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన కొండవీటి శౌరయ్య అనారోగ్యంతో మృతిచెందగా పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**భూపాలపల్లి మాజీ**

**ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

*గణపురం జనవరి 11 ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సంవత్సర కాలంలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని, రైతులకు, రైతుబంధు ఇవ్వడం లేదు, రుణమాఫీ చేయక రైతులను నట్టేట ముంచారు, అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, మహిళలకు ప్రతి నెల 2500 / , పింఛను 4000/ ఇస్తానని చెప్పి అందరినీ మోసం చేశారని, ప్రజలు ప్రభుత్వానికి బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేసే పరిస్థితి లేదని, ఏ ఎన్నికలు జరిగిన బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.... కార్యకర్తలకు అండగా ఉంటాఎన్నికల తర్వాత గెలిచిన పార్టీకి ఒక సంవత్సరం సమయం ఇవ్వాలని ఇన్ని రోజులు ఓపికతో ఉన్నానని , ఇకపై నన్ను నమ్ముకున్న వాళ్లపై కేసులు పెడితే సహించేది లేదని, కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాయకులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో అంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని అన్నారు. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు, మాజీ ఎంపీటీసీ చెన్నూరి రమాదేవి మధుకర్, మాజీ మర్కెట్ ఛైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, మాజీ సొసైటీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, మండల పార్టీ మహిళ అధ్యక్షురాలు మేకల రజిత, మాజీ ఉప సర్పంచ్ రజియా, నాయకులు దాసరి రవి, అరె సాంబరెడ్డి, రాందాస్ రాజు, హన్మంతరావు, చీటి శంకర్, పొన్నం రమేష్, విజయ, మోకిరాల తిరుపతి రావు, తోట శ్రీనివాస్, పిరాల దేవేందర్ రావు, రాజయ్య, నవీన్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస రావు, ఆంజద్, దొగ్గేల సుధాకర్, యూత్ నాయకులు, చీటి కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా పాక ఆలయ అభివృద్ధికి కృషి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**ఆలయంలో ప్రత్యేక పూజలు.**

*చిట్యాల, జనవరి 11 ప్రభాతవార్త:*

మండలంలోని నైన్ పాక గ్రామంలో ఉన్న అతి పురాతనమైన నా పాక ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ సర్వతోభద్ర నాపాక ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి, వివిధ కార్యక్రమాలు ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయాన్ని అర్చకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ఆలయ ప్రాశస్త్యాన్ని ప్రభుత్వం, దేవాదాయ శాఖ ల దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, నాయకులు నక్క భాస్కర్, ఆలయ కమిటీ చైర్మన్ , డైరెక్టర్లు, జిల్లా, మండల నాయకులు చిలుకల రాజ కొమురయ్య, గడ్డం కొమురయ్య, రవి, ప్రధాన అర్చకుడు ప్రభాకరాచార్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజీఎం హైస్కూల్‌లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

*గణపురం జనవరి 11 ప్రభాతవార్త*




రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల లకు సంక్రాంతి సెలవులు ప్రకటించ గా మండలం లోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరిం చుకొని పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం రంగవల్లి, పతంగి పోటీలు నిర్వహించి, విద్యార్థులకు భోగి పళ్ళు పోసి రంగ వల్లులతో, హరిదాసులతో, భోగిమంటలతో, వివిధ రకాల నృత్య ప్రదర్శనలు చేస్తూ, గాలిపటాలు ఎగురవేస్తూ పండుగ వాతావరణం నెలకొల్పారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలుగువ ఆచార వ్యవహారాల సంపద సంక్రాంతి అని, విద్యాసంస్థకు విద్యార్థుల తల్లిదండ్రులు పోషక మహాశయులు అని అన్నారు. పాఠశాలలో నిర్వహించిన రంగవల్లులు, పతంగిలో గెలుపొందిన పాఠశాల పేరెంట్స్ కోడగాని అపర్ణ మొదటి బహుమతి 2116/, రఘుసాల రమాదేవి రెండవ బహుమతి 1116, దుంప ఉమాదేవి, మూడవ బహుమతి 516/గా వారికి అందజేశారు. అనంతరం బొమ్మలకొలువు ఏర్పాటు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కాగ్రెస్ తో నే పేదవాడి సొంతింటి కల

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*రేగొండ, జనవరి 11 ప్రభాతవార్త :*



పోయే నాలుగేళ్లలో కాంగ్రెస్ పార్టీతోనే పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు. శనివారం రేగొండ మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు వేదికలో రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 23 లక్షల 2 వేల 668 విలువ కలిగిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఐదు లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందా అనే సందేహం ప్రజల్లో నెలకొన్న నేపథ్యంలో.. అట్టి సందేహాన్ని నివృతి చేసేందుకే ఈరోజు .5 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించనునన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసిన రోజు నుండి కేవలం 20 రోజుల్లోనే అన్ని హంగులతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, ఏ సి హెచ్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, ఎంపీడీవో, వెంకటేశ్వర్లు, నాయకులు సాయిని విజయ, పున్నం రవి, మొట్టె కిరణ్,పంగ ఐలయ్య, ముడుతనపల్లి శంకరయ్య, జోరు సుదర్శన్, ఏనుగు రవీందర్ రెడ్డి, పోనుగోటి బ్రహ్మం కార్యకర్తలు ఉన్నారు.

## డిపిఎం 38 ద్వారా సాగునీటిని విడుదల చేయాలి

**బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్**

*చిట్యాల, జనవరి 11 ప్రభాతవార్త:*

యాసంగి పంటల కోసం డిబిఎం 38 కాల్వల ద్వారా సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ కోరారు. యాసంగిలో మండలంలోని రైతులు వరి, మొక్కజొన్న, ఇతర పంటలను సాగు చేసినట్లు చెప్పారు. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయని, రాబోయే రోజుల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లు స్పందించి, డిబిఎం 38 కాలువల ద్వారా ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని ఆయన కోరారు.

జయశంకర్ వార్త

## డైరీ ని ఆవిష్కరించిన ఉన్నతాధికారులు

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*

తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా 2025 నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ను ఉన్నతాధికారులు ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ,ఎస్పీ కిరణ్ కరే, అదనపు ఎస్పీ బోనాల కిషన్, డిఎస్పి సంపత్ రావు ,ఆర్డీవో మంగీలాల్ తదితరులు ఆవిష్కరించడం జరిగింది. అసోసియేషన్ అధ్యక్షులు కట్ట రామచంద్ర మూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య ,నాయకులు గాదం పోచయ్య ,దన్సింగ్ నాయక్, రామ్ నాయక్ ,రామారావు, విక్రమ్ సింగ్, వెంకటేశ్వర్లు, అంకన్న పాల్గొన్నారు.

## బత్తుల వెంకటేశ్వర్లకు సిఎండి ఘన సన్మానం

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*



సింగరేణి రెస్క్యూ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ అవార్డు ను సింగరేణి ఎండి బలరాం భూపాలపల్లికి చెందిన బత్తుల వెంకటేశ్వర్లకు శాలువతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీ అండ్ ఎండి బలరాం మాట్లాడుతూ ఇకముందు కూడా మంచి మంచి అవార్డు తీసుకోవాలని అన్నారు . గతంలో బత్తుల వెంకటేశ్వర్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా నేషనల్ అవార్డు ,సింగరేణి రెస్క్యూ సిల్వర్ జూబ్లీ అవార్డు తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సిల్వర్ జూబ్లీ అవార్డు ప్రోత్సహించిన సింగరేణి సి అండ్ ఎండి గౌరవ శ్రీ బలరాం గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కేటీపీపీలో టీఈఈ 1104 యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ

*గణపురం జనవరి 11 ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్ లోని కాకతీయ థర్మల్ ప్రాజెక్టు లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అధ్యక్షులు ఊరుగొండ సమ్మయ్య. ప్రధాన కార్యదర్శి కనకరాజు ఆధ్వర్యంలో 1104 యూనియన్ డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ ను కేటిపీపీ సిఈ ప్రకాష్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఎస్ ఈ ఐవిల్.కోటేశ్వర్ రావు, పీవీవీ. మురళీ మోహన్, వేంకటేశ్వర రావు,రామకృష్ణ , ముత్యాల రావు. యూనియన్ ఉపాధ్యక్షులు వంగ. కుమారస్వామి. వర్కింగ్ ప్రెసిడెంట్ తుల శ్రీనివాస్, కోశాధికారి సంపత్ కుమార్,సెక్రటరీ.దొడ్డ అనంత రామయ్య. పాతూరి. తిరుపతి. దవర్ల సురేష్. రవీంద్ర చారి. జెలెందర్. మేకల. రమేష్. ముమీన. అనిత. సరస్వతి. వసంత. చంద్రమోళి పాల్గొన్నారు.

## సింగరేణి క్యాలెండర్ను ఆవిష్కరించిన ఐఎన్టీయూసీ నాయకులు

*కోల్ బెల్ట్, జనవరి 11, ప్రభాతవార్త*

భూపాల్ పల్లి ఏరియాలోని కేటీకేఓసిపి టుప్రాజెక్ట్ నందు శనివారం కేటీకేఓసిపి టు ప్రాజెక్ట్ పిట్ సెక్రటరీ(2025 )ఆవిష్కరించిన భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నాయకులు సీనియర్ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, చేరాలు ,కుమారస్వామి, సందీప్ సింగ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై కన్నేసి ఉంచాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాద్ కేకన్**

మహబూబాబాద్,జనవరి11,(ప్రభాతవార్త): పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పింపించొద్దన్నారు. ఈత నేర్పించాలనుకుంటే స్వయంగా వారికి తోడుగా వెళ్లాలని అన్నారు. మైనర్‌లకు బైక్‌లు ఇవ్వొద్దని



వారికి తాళాలు కనిపించకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొబైల్‌ఫోన్‌లు, టాబ్‌లు ఇవ్వొద్దన్నారు. స్నేహితులకు కలిసి దూర ప్రాంతాలకు పంపొద్దని, ఇంట్లోని పెద్దలతో ఎక్కువ సమయం గడిపేలా చూడాలన్నారు. పిల్లలను కాలిగా ఉంచకుండా వారికి ఆసక్తిగల అంశాలపై అవసరమైన శిక్షణ ఇప్పించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రేపటి పౌరులుగా తీర్చిద్దాలన్నారు.

## సింగు సత్తమ్మ ఆశయాలను కొనసాగించాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి11,(ప్రభాతవార్త):



స్వాతంత్ర సమరయోధురాలు సింగు సత్తెమ్మ ఆశయాలను వారసులు ముందుకు తీసుకెళ్లాలని అఖిల భారత స్వాతంత్ర్య సమరయోధుల వారసుల కమిటీ సభ్యులు మాల్‌రెడ్డి రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సింగు నర్సయ్య సారథ్యంలో నిర్వహించిన అనేక పోరాటాల్లో తెరవెనుక ఉండి ఉద్యమాల విజయవంతంలో కీలకపాత్ర పోషించిందన్నారు. పేద ప్రజల కోసం సింగు దంపతులు ఆశయ సాధన కోసం స్వాతంత్ర్య సమరయోధులు, వారసులు, యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు సింగు శ్రీనివాస్, తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుల వారసుల సంఘం రాష్ట్ర ప్రతినిధి, చిన్న కుమారుడు సింగు రమేష్, సిపిఐ రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-మహబూబాబాద్ టౌన్ సిఐ దేవేందర్**

మహబూబాబాద్,జనవరి11,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం నిషేదించిన చైనా మంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీ చేసి పతంగుల దారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనామాంజాలో నైలాన్, సింథటిక్ దారాలు ఉంటాయని అవి చాలా ప్రమాదకరమన్నారు. వాటి వల్ల మనుషులకే కాకుండా పక్షుల ప్రాణాలు పోవడమే కాకుండా వాతావరణానికి పెను ముప్పు సంభవిస్తుందన్నారు. ఎవరైనా చైనా మంజా విక్రయించినట్లు తెలిస్తే డయల్ 100ద్వారా తమకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి

కురవి,జనవరి11,(ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఆసరా పెన్షన్‌లు ఏళ్లతరబడి ఇవ్వకుండా తత్సారం చేశారని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సంవత్సరం పూర్తి అయినా వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పార్టీ శతజయంతి ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాలను, సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరణం రాజన్న, తురక రమేష్, కన్నె వెంకన్న, బొల్లం ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



## భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో పవర్ స్ప్రేయర్‌ల పంపిణీ

మహబూబాబాద్,జనవరి11,(ప్రభాతవార్త):



భారతదేశ రెండవ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రీ 59వ వర్ధంతి, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం 11గ్రామాల 11 గ్రామాల రైతు సంఘాలకు అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో పవర్ స్ప్రేయర్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సతీష్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నముక అని వారి లేనిదే దేశాభివృద్ధి లేదని చెబుతూ వారిని సంఘటిత పరచడం కోసం కొంతమంది రైతులను సమూహంగా ఏర్పర్చి వారికి ఉచితంగా పవర్ స్ప్రేయర్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని, నైతిక విలువలను పెంపొందించేందుకు జాతీయ బృంద గీతాల పోటీలు, భారత్ కో జానో క్విజ్ పోటీల నిర్వహణ, అనీమియా ముక్తభారత్, సాయిల్ టెస్టింగ్ పరికరాల సప్లై, వికలాంగుల సహాయకయోజన, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల గురించి సేవలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో బివిపి సౌత్ ఇండియా రీజినల్ సెక్రటరీ నాగేందర్, బివిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కందుల నాగరాజు, ఓబిలిశెట్టి రామకృష్ణ, ప్రకాష్‌లోయ, ఆవుల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, గణేష్, కృష్ణ, విశ్వనాథం, పున్నమ్ చంద్ మల్పాని, జానకిరామ్, కాలినాథ్, గోపాల్ గిలడ, మురళి, లెనిన్ బాబు, శ్రీధర్, దాస్ జవర్, గోవింద్ మంటోలియా, వెంకట్రావు, నర్సింహారెడ్డి, ముకుంద్ శార్ధ, 100మంది రైతులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

మహబూబాబాద్,జనవరి11,(ప్రభాతవార్త):



మున్సిపాలిటి పరిధిలోని 26వ వార్డులో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాపాక పద్మ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రూరల్ ఎస్సై దీపికరెడ్డి, టౌన్ ఎస్సై వెంకటేష్‌లు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని వారు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. నేటి పోటీ రంగంలో మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో పోటీ పడుతున్నారన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి 2500 సీతంపెల్లి స్వప్న , 2000 ద్వితీయ బహుమతి దండం ఉదయ్‌దేవి, 1500 మద్దెల స్వప్న తృతీయ బహుమతి, కన్సోలేషన్ బహుమతి దాసరి అక్షరలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా జాయింట్ సెక్రటరీ సూరనేని రాము, పట్టణ ఉపాధ్యక్షులు బట్టు దేవ్‌సింగ్, 26వ అధ్యక్షుడు బండి వెంకన్న, భూక్య శ్రీను, భూక్య సురేష్, కూరపాటి శోభ, వంగూరి పరుశురాములు, రమణబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## పాకాల నుండి లిఫ్టుద్వారా నీటిని వదిలితే బయ్యారాన్ని సస్యశ్యామలం చెయొచ్చు

**-సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి**

బయ్యారం,జనవరి11,(ప్రభాతవార్త):



పాకాల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా పందిపంపుల వాగుకు నీటిని మళ్లించి గ్రావిటీ ద్వారా బయ్యారం,గార్ల మండలాల లింకు గల పెద్దచెరువులను సస్యశ్యామలం చేయవచ్చని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నెలవంచ, ఇతర వాగులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల చెరువు నుండి నీరు అందిస్తే రైతులు రెండు పంటలను నిరాటకంగా సాగుచేసుకోవచ్చన్నారు. మండలంలోని బీరోనిమడివ అటవీ ప్రాంతంలో పులిమడుగు ప్రదేశంలో రెండు గుట్టల మధ్యలో ఒక కిలోమీటర్ మేర ఆనకట్ట నిర్మించినట్లైతే రెండు టీఎంసిల నీటిని నిల్వచేసుకునే సామర్థ్యం ఉంటుందన్నారు. ఈ నీటిని అవసరం మేరకు బయ్యారం చెరువకు పందిపంపుల వాగు ద్వారా ప్రవహింప చేస్తే గార్ల, బయ్యారం పెద్దచెరువు, ఇతర కుంటలు జలకళతో సంతరించుకుంటాయన్నారు. దీనిపై ములుగు ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి సీతక్క, మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యల సహకారంతో సంబంధిత ఇరిగేషన్ అధికారులకు నీటిలభ్యత తరలింపు విషయాలపై సమగ్ర విచారణ జరిపించి ఏజెన్సీ ప్రాంతంలోని నీటిని ఒడిసి పట్టి సక్రమంగా వినియోగించుకున్నట్లైతే సాగు, త్రాగునీరు మహబూబాబాద్ జిల్లాకు, బయ్యారం మండలానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అదేవిధంగా ప్రభుత్వం నడిచే ఎమ్మెల్యేలు కూడా ఈ ప్రాంతానికి ఎన్నిక కావడంతో వారు దృష్టిపెడితే అభివృద్ధి సులభతరం అవుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తిరుమల ప్రభాకర్‌రెడ్డి, పగడాల శ్రీను, వీరబోయిన సంపత్, మండ నాగరాజు, రాసమల్ల నాగేశ్వరరావు, రైతులు సదాశివం, మల్లేష్, లద్దుబాబు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆదివాసి ప్రజాప్రతినిధుల శిక్షణ

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి11,(ప్రభాతవార్త):



నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో ఏర్పాటు చేసిన ఆదివాసి గిరిజన ప్రజా ప్రతినిధుల శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసిందని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ తెలిపారు. ట్రైకార్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్యనాయక్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా శిబిరంలో శనివారం ముగింపు సమావేశానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, కొప్పుల రాజులు పాల్గొని ప్రసంగించినట్లు తెలిపారు. శిక్షణ శిబిరానికి రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి గిరిజన ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతానికి కృషిచేసిన వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఏక్ కా డబుల్ పేరుతో 1.50,000టోకరా

మరిపెడ,జనవరి11,(ప్రభాతవార్త): ఏక్ కా డబుల్ పేరుతో సుమారు రూ.1,50,000మోసం జరిగిన సంఘటన మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని గ్యామతండాలో శనివారం వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం ఆన్‌లైన్‌లో వివాహితకు సైబర్ నేరగాడి ఆఫర్ ఇచ్చి నమ్మబలికి అనేక దఫాలుగా నగదును బదిలీ చెయించుకున్నాడు. ఆన్‌లైన్ మోసంతో వివాహిత మహిళ మనస్తాపం చెంది పురుగుల మందు త్రాగడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జర్నలిస్టుపై కేసును వెంటనే తొలగించాలి

తొర్రూరు,జనవరి 11,ప్రభాతవార్త

డిజిటల్ మీడియా జర్నలిస్టుపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు,మాజీ జెడ్పిటిసి,ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాసు మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్యలు సంయుక్తంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కొరకు పని చేస్తుందని ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే గెలిపించిన ప్రజల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అన్నారు.ప్రజల పక్షాన ఉండి ప్రశ్నించే గొంతుకులను అరెస్టు చేయించి కేసులు




బనాయించి భయబ్రాంతులకు గురి చేయడం సరికాదని విమర్శించారు.ఆర్ జి డిజిటల్ మీడియా జర్నలిస్ట్ అయిన రాజ్‌కుమార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించినందుకు అతనిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయించడం సిగ్గుచేటని ఆరోపించారు.ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలనుప నెరవేర్చకుండా ఆ హామీలను రైతులు,ప్రజలు మరిచిపోయే విధంగా ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు బనాయించి తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై,రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలల్లో పూర్తి వ్యతిరేకత మొదలైందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగంటి సోమేశ్వరరావు, యన్నమనేని శ్రీనివాసరావు,కర్నే నాగరాజు, బిఆరెస్ పార్టీ నాయకులు బిందు శీను,కుర్ర శ్రీవాస్,శీలంలింగన్న గౌడ్,అంకుస్,స్వామి నాయక్,కాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్యాల సేవలు మరువలేనివి

తొర్రూరు,జనవరి 11,ప్రభాతవార్త



మాజీ శాసనసభ్యులు దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి నియోజకవర్గానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు రామసహాయం కిషోర్‌రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌లు అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో డీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్‌తూరు మల్లేశం ఆధ్వర్యంలో దుగ్యాల శ్రీనివాసరాఉ 4వ వర్ధంతి సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమాని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై వారు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ వారు చేసిన సేవలు మరువలేనివని నియోజక వర్గంలో వందలమంది అంగన్వాడీ టీచర్లు ఉన్నారంటే కారణం దుగ్యాలే అని అన్నారు.ఆయన చనిపోయి నాలుగు సంవత్సరాలు అయినా కూడా మా అందరి మదిలో బ్రతికే ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మిట్టకోల లక్ష్మణ్, శ్రీనివాస్, వెంకన్న, రవి, సురేందర్, ఉమేష్, మురళి ,ఈశ్వర్,ప్రశాంత్,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో కనుల పండువగా కూడారై మహోత్సవం

గార్ల, జనవరి11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవెంకటేశ్వరస్వామి, భూ, నీలా అమ్మవారలకు భక్తులచే కూడారై మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ధనుర్మాసవ్రత మహోత్సవాలలో భాగంగా ప్రతియేటా ఆనవాయితి ప్రకారం శనివారం ఉ.గం.11లకు అర్చకులు రామాయణం అచ్యుతాచార్యులు స్వామివారికి, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం జరిపించి, పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు సమర్పించి గజమాలలతో అలంకరించారు. భూ, నీళా, సమేత శ్రీవెంకటేశ్వర స్వామికి భక్తులు గోవిందా నామస్మరణాలు, మేళతాళాలు నడుమ అర్చకులు వేదమంత్రోస్ రణాలతో పూజామండపంలోకి వేంచేపుచేశారు. ఈసందర్భంగా భక్త దంపతులు వేమిశెట్టి శ్రీనివాస్, కవిత, పూజలో కూర్చోగా అర్చకులు అచ్యుతాచార్యులు, రామయ్యస్వామి, యాదగిరిస్వామి అర్చకులతో కలిసి వేదమంత్రోత్స రణాలతో స్వామివారికి, అమ్మవారలకు లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీఅష్టోత్తర, గోదా అష్టోత్తర శతనామార్చనాలు చేసి 51 గంగాళములలో దివ్య పాయసాన్ని అమ్మవారికి, స్వామివారికి నైవేద్యం ఉంచారు. మంగళ శాసన ంచే ఈనాటి అనుపాశురాన్ని భక్తులందరిచే పాడించి పాశుర విశిష్టతను వివరించారు. దివ్య పాయసాన్ని భక్తులు గోవింద నామస్మరణాలతో స్వీకరించారు. ఈకార్యక్రమంలో మాజి సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పర్చూరి కుటుంబరావు, కనకమ్మ, వేమిశెట్టి సాయి మణికంఠ, శ్రావణి, ఉప్పల అనుప్రియ, భజనమండలి జక్కుల పాండురంగారావు, బేతి వెంకటేశ్వర్లు, కళావతి, రమాదేవి, కవిత, భజనమండలి సభ్యులు, అధికసంఖ్యలో మహిళా భక్తులు తదితరులున్నారు.

## అతిథి అద్యాపక పోస్టుకు ధరఖాస్తులు చేసుకోవాలి

గార్ల, జనవరి11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25విద్యాసంవత్సరంలో వాణిజ్యశాస్త్రం పోస్టు భర్తికి అర్హులు, అర్హత కలిగిన అభ్యర్థులు ధరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజు శనివారం ఒక ప్రకటనలో పెర్కోన్నారు. వాణిజ్యశాస్త్రం సబ్జెక్టులలో మాస్టర్ డిగ్రీలో జనరల్, బిసి కెటగిరి అభ్యర్థులు 55శాతం మార్కులు, ఎస్సి, ఎస్టి అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉండాలని, పిహెచ్‌డి, నెట్, స్లెట్, బోధన అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఇవ్వబడునని, బోధానానుభవం ఉన్నవారు సర్వీస్ సర్టిఫికెట్ ధరఖాస్తులకు జతచేయాలని పెర్కోన్నారు. కమీషనర్ ఇచ్చిన ఆదేశాల మేరకు వేతనాలు ఇవ్వబడునని, ఆసక్తి ఉన్నవారు జీరాక్సులు జతచేసి ఈనెల 16వతేది సాయంత్రం 4గం.ల లోపు ధరఖాస్తులను గార్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందజేయాలని, ఈనెల17న ఉదయం గం.10.30ని.లకు ఇంటర్వూలు నిర్వహించబడునని ఆయన పెర్కోన్నారు.

## చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు

-బయ్యారం సిఐ రవికుమార్

బయ్యారం,జనవరి11,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిషేదించిన చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటా మని గార్ల,బయ్యారం సిఐ రవికుమార్ హెచ్చరించారు. శనివారం మండల వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చైనా మాంజతో మనషులతో పాటు పక్షులకు ప్రమాధం పొంచి ఉందని దాంతో తలెత్తె అనర్ధాలపై అందరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నైలాన్, సింథటిక్ దారాలతో పక్షులకు, పర్యావరణానికి, మనషులకు హాని కలుగుతుందని జాతీయ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో చైన మాంజను పూర్తిగా నిషేదించడం జరిగిందన్నారు. అదేవిధంగా పండగలకు ఊరు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. చైనా మంజా అమ్మినా, అక్రమంగా రవాణా చేసిన డయల్100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్రాంతి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి

-కురవి ఎస్సై సతీష్

కురవి,జనవరి11,ప్రభాతవార్త:

సంక్రాంతి సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కురవి ఎస్సై సతీష్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఊరు వేళ్లేవారు ఇంటి పక్కన వారికి, పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. డోర్‌లకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇంట్లో విలువైన వస్తువులను ఉంచరాదన్నారు. సెలవుల సమయంలో పిల్లలపై కన్నెసి ఉండాలని తెలిపారు.

## తొర్రూరు వార్త

## వేం నరేందర్‌రెడికి స్వాగత,సన్మానం

నెల్లికుదురు, జనవరి 11, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు,కేసముద్రం మండలం అర్పనపల్లి ముద్దుబిడ్డ వేం నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ శ్రేణులు శనివారం ఘనస్వాగతం ఫలికి,శాలువాలతో సన్మానం చేశారు.వేం నరేందర్‌రెడ్డి కేసముద్రంలో రాష్ట్ర స్దాయి కబడ్డీ పోటీల ప్రారంభోత్సవానికి నెల్లికుదురు మండలం రామకృష్ణ క్రాస్‌రోడ్డు మీదుగా కేసముద్రం వెళ్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు క్రాస్‌రోడ్డు వద్దకు చేరుకుని ఘనస్వాగతం ఫలికి,శాలవాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మహబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,నెల్లికుదురు మండల పార్టీ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు శ్రీఫాల్‌రెడ్డి,మునిగలవీడు మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు,పెరుమాండ్ల జగన్,బండ ఉపేందర్,సోషల్ మీడియా ఇంచార్జీ రాకేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తొర్రూరు,జనవరి 11,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రంలోని హైస్కూల్‌లో 2005,06 బ్యాచ్ పదవ తరగతికి చెందిన 72 మంది పూర్వ విద్యార్థినీ విద్యార్థులు 12 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం తొర్రూరు హైస్కూల్‌లో ఏర్పాటు చేశారు.పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు,నడుమ 18 సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు.ఒకరినొకరు యోగక్షేమాలె అడిగి తెలుసుకున్నారు.అనందరం విద్యా బుధ్ధులు నేర్పిన ఆనాటి గురువులు హైస్కూల్ హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, సంజీవరెడ్డి, కరుణసాగర్, అంకం శ్రీనివాస్, కృష్ణమూర్తి, లచ్చిరెడ్డి, ఆలీ, బ్రహ్మయ్య,మౌలానా,శేషవల్లి లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లచేస్తున్నవృత్తి ఉద్యోగాలు,కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు.ఆవరణ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు,చిన్నరులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌స్టార్ బ్లడ్‌డోనర్స్ ఆద్వర్యంలో నేడు రక్తదాన శిభిరం

గార్ల, జనవరి11 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆదివారం రెడ్‌స్టార్ డోనర్స్ ఆద్వర్యంలో రక్తదానశిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు క్లబ్ కన్వీనర్ చింత కొండల్‌రావు, కోకన్వీనర్ వంగూరి ప్రణయ్‌కృష్ణ,లు శనివారం ఒక ప్రతికా ప్రకటనలో పెర్కోన్నారు. రెడ్‌స్టార్ బ్లెడ్‌డోనర్స్ 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఉదయం11గంటలకు వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈవేడుకల సందర్బంగా తలసీమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో యువత, అన్నిరాజకీయపార్టిల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన సంఘాల నాయకులు, ప్రతిఒక్కరు విధిగా పాల్గొని చిన్నారులకు రక్తదానం చేయుటకు ముందుకు రావాలని వారు కోరారు.

## ఏజెన్సీ ప్రాంతంలోని భూములు అన్ని సర్వే చేసి వాస్తవ హక్కుదారులయిన గిరిజనులకు భూ హక్కు కల్పించాలి.

*కొత్తగూడ జనవరి 11 ప్రభాతవార్త*

గంగారం మండలం పుట్టల భూపతి గ్రామంలో ఏజెన్సీ ప్రాంత భూ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భూములు భూ రికార్డులు, హక్కులు, చట్టాలపై పూనేం సందీప్ అధ్యక్షతన మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ న్యాయవాది,ఎట్టి వెంకన్న ఎలక్ట్రిసిటీ డి ఈ హాజరై మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామంలో రూరల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ భూమి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 2014 నుంచి 2016 వరకు ఈ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి భూ సమస్యలు ఏమున్నాయని తెలుసుకోగా ఈ గ్రామంలో దాదాపు 200 ఎకరాలకు పట్టా భూములు ఉండగా కేవలం నలుగురు పేర్ల మీదనే భూ రికార్డులు నమోదయి ఉండటంతో క్షేత్రస్థాయి పారలిగల్, అదేవిధంగా గ్రామంలో చదువుకున్న యువతకు భూములు రికార్డులపై అవగాహన కల్పించి ఎవరైతే వాస్తవ సాగు దారులు, కుటుంబ సభ్యులు అమ్మకాలు కొనుగోలు జరిగిన భూములను ఇంటింటి సర్వే చేసి రెవెన్యూ అధికారులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో 70 కుటుంబాలకు గాను ప్రతి కుటుంబానికి ఎకరము రెండు ఎకరాలు చొప్పున పట్టా పాస్ పుస్తకాల పంపిణీ 2016 సంవత్సరంలో చేయడం జరిగిందన్నారు.ఈ గ్రామం పూర్తిగా ఆదివాసులతో నిండి ఉన్న ఏజెన్సీ గ్రామం, ఈ పుస్తకాల పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం అనంతరం బ్యాంకులలో లోన్లు తీసుకోగా 18 లక్షల రూపాయలు లబ్ధి సాగుదారులకు లబ్ధి చేకూరిందన్నారు.అప్పటినుంచి ఇప్పటివరకు రైతుబంధు, రైతు భరోసా, రైతు బీమా, కిషన్ యోజన, పంట నష్ట పరిహారం వంటి వాటికి పూర్తిస్థాయిలో రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు.ఈ గ్రామంలో పోడు వ్యవసాయం సాగు చేసుకుంటున్న కుటుంబాలకు దాదాపుగా 300 ఎకరాలకు గాను హక్కు పత్రాలు వచ్చాయి. ఎలాంటి భూ సమస్యలు లేకుండా హద్దులు కచ్చితంగా నిర్దేశించబడిన రికార్డులలో వాస్తవ సాగుదారుల పేర్లు వస్తూ వివాదాలు లేని ఏకైక గ్రామం ఈ తెలంగాణలో పుట్టల భూపతికే దక్కుతుంది. ఈ గ్రామం దేశంలోని 17 రాష్ట్రాలకు దిక్సూచిగా నిలబడింది. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ట్రైబల్ వెల్ఫేర్ మరియు ప్రభుత్వ యంత్రాంగం ఏజెన్సీ అన్ని గ్రామాలలో ఈ విధమైన క్షేత్రస్థాయి హక్కు దారుల గుర్తింపు ప్రక్రియచేసి ప్రతి రైతుకు ప్రతి వ్యవసాయ కుటుంబానికి లబ్ధి చేకూరేలా చేయాలన్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో హక్కు పత్రాలు వచ్చిన భూములకు త్రీ పేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించి గిరి వికాస్ పథకం కింద బోర్లు బావులకు అవకాశం కల్పించి రెండు పంటలు నీరు లభించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ఆర్ఓఎఫ్ఆర్ 2025 భూభారతి చట్టంలో ఏజెన్సీ ప్రాంతంలో భూముల రక్షణ కోసం ప్రత్యేక కాలాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో అమలులో ఉన్న భూ బదలాయింపు నిబంధనలు 1959 నుండి 1970 చట్టాలకు లోబడి భూ హక్కులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు పడిగే నగేష్, ఎస్ టి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మడే బిక్షపతి, గ్రామ పెద్దలు కల్తీ గాదయ్య, సోలం రాజయ్య, నరేష్, సాయి, ప్రవీణ్, ఈసం మహేష్ తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు అవసరం

### సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

### పాల్గొన్న ఎంపి బలరాంనాయక్

*కేసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త*


విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని తద్వారా మనో వికాసం కలుగుతుందని ముఖ్యమంత్రి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో దివంగత వేం వెంకటకృష్ణారెడ్డి, వేం పురుషోత్తంరెడ్డిల జ్ఞాపకార్థం శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలంలో అనేకమంది పలు క్రీడల్లో ప్రతిభావంతులుగా ఎదిగినవారు ఉన్నారని, గతంలో రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో అనేక క్రీడాపోటీలు నిర్వహించిన అనుభవం తాను మరిచిపోలేదన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం సిఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నదన్నారు. దీని ద్వారా వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు ఎదిగే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ, మండల ప్రజల ఆశీస్సులతో రాష్ట్ర ప్రభుత్వంలో తనకు మంచి స్థానం లభించిందని, ఈ ప్రాంత అభివృద్ధిలో ప్రజలు అండగా ఉంటానని అన్నారు. కేసముద్రం మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతున్నదని, ఇందుకొరకు పలు కళాశాలల ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. మండల కేంద్రంలో చేపడుతున్న రోడ్ల విస్తరణ పనులు ప్రజల అభివృద్ధి కోసమేనన్న విషయం గ్రహించాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లల్లో జరిగే విధంగా చూస్తామన్నారు. అందరు కలిసికట్టుగా రాజకీయలకు అతీతంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడోత్సవాల ప్రారంభ సూచకంగా తొలుత నరేందర్‌రెడ్డి మహబూబాబాద్ ఎంపి బలరాంనాయక్, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డిలతో కలిసి సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఇదే సందర్భంగా వెంకటకృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. నరేందర్‌రెడ్డి స్వయంగా ఈ క్రీడల్లో పాల్గొన్నారు. క్రీడోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో వ్యాపారవేత్త ఒద్దిరాజు కిషన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, గుగులోతు దస్రునాయక్, బండారు వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, కిసాన్‌సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న, ఎమ్యీఓ కె యాదగిరి, హెచ్‌ఎంలు రాజు, నరేందర్, పిఇటిలు కొమ్ము రాజేందర్, సిహెచ్ ఐలయ్య, కె శంకర్, మార్కెట్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గూడూరు-తొర్రూరు బస్సుకై వినతి

*గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త*

ఎజెన్సీ ప్రాంతంగా ఉన్న గూడూరు మండల కేంద్రం నుండి కేసముద్రం మీదుగా తొర్రూరు వరకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్‌ల ఆధ్వర్యంలో పలువురు నాయకులు విజ్ఞప్తి చేసారు. కేసముద్రం మండలాన్ని శనివారం వేం నరేందర్‌రెడ్డి సందర్శించిన క్రమంలో ఆయన నివాసగృహంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు గూడూరు నుండి తొర్రూరుకు ఆర్టీసి బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని చేసిన విజ్ఞప్తికి నరేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించి అక్కడి నుండే ఆర్టీసి అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే గూడూరు నుండి కేసముద్రం మీదుగా తొర్రూరుకు మళ్లీ అటు నుండి గూడూరుకు రెండు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు నట్లు కత్తి స్వామి, రమేష్‌నాయక్‌లు తెలిపారు. నరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 20 తేదీ వరకు గూడూరు-తొర్రూరు బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని ఆర్టీసి అధికారులు హామీ ఇచ్చారని తెలిపారు. వేంను కలిసిన వారిలో కాంగ్రెస్ మైనారిటీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్‌పాషా, శివకృష్ణ, ఇబ్రాహిం, సలీం, చందు, లింగన్న తదితరులు ఉన్నారు.






## తుడుందెబ్బ ఉమ్మడి జిల్లా మహా సభను జయప్రదం చేయాలి :

*తుడుందెబ్బ కొత్తగూడ జనవరి 11 ప్రభాత వార్త*

ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహా సభ ను విజయవంతం చేయవంతం చేయాలని రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని ఆదివాసీ ల ఆశా జ్యోతి పోరాట యోధుడు కొమరం భీమ్ కూడలి లో మహా సభ



కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ నెల 12 వ తేదీన నిర్వహణ చేయాల్సిన ఈ మహాసభ ను అనివార్యకారణాల వల్ల తేదిని మార్పు చేస్తూ ఈ నెల 23వ తేదీన ఉదయం 11:30 నిముషాలకు హన్మకొండ లోని గిర్జన భవన్ లో నిర్వహించడం జరుగుతుందని పిలుపు నిచ్చారు.ఉమ్మడి వరంగల్ జిల్లా లోని తుడుందెబ్బ నాయకత్వం ఈ కార్యక్రమం ను విజవంతం చేసేందుకు సంసిద్ధం కావాలని రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి,పిలుపునిచ్చారు కార్యక్రమం లో జిల్లా కో కన్వీనర్లు కుంజ నర్సింగరావు,వాసం రవి,అలెం జంపయ్య,మండల కన్వీనర్ ఈక విజయ్ కుమార్,కో కన్వీనర్ వజ్జ రవి,సిద్దబోయిన లక్ష్మి నారాయణ లు పాల్గొన్నారు.

## యువత మంచిమార్గం వైపు నడవాలి

*కేసముద్రం, జనవరి 11, ప్రభాతవార్త*

యువత చెడు మార్గాలవైపు పయనించకుండా మంచిమార్గాలను ఎంచుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, కాంగ్రెస్ నాయకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్‌లు అన్నారు. మండలంలోని బేరువాడ గ్రామంలో



అక్కడి ఏకలవ్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, సన్మార్గంలో నడిచేలా చేస్తాయన్నారు. యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. క్రీడాకారులకు ఈ సందర్భంగా నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి టీ షర్టులు అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జూకంటి బాలకొమురయ్య, ఎర్రంశెట్టి అశోక్, చిన్న సాంబయ్య, రామకృష్ణ, ప్రశాంత్, కళాధర్, యూత్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన నిందితుడు అరెస్టు

*ఖానాపురం, జనవరి 11, ప్రభాతవార్త*

మండలంలోని అశోక్‌నగర్ గ్రామానికి చెందిన కళ్లెపు వెంకటనారాయణ ఇంట్లో ఈ నెల మొదటి వారంలో దొంగతనం జరుగగా 13 గ్రాముల బంగారం, 32 తులాల వెండి ఆబరణాలు పోయాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దరఖాస్తు చేయగా శనివారం ఖానాపురం బస్టాండ్ వద్ద రాపోలు చింటు అనే వ్యక్తి అనుమానస్పదంగా ఉండగా అట్టి వ్యక్తిని విచారించగా అతని సంచిలో పదివేల రూపాయలు, 32 తులాల వెండి, ఆభరణాలు రికవరి చేసి, అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

# ఎస్పీ ఎదుట మావోయిస్టు నేత మచ్చ సోమయ్య లొంగుబాటు..

## సోమయ్యపై రూ.8లక్షల రివార్డు అందజేత

## మావోయిస్ట్‌లు లొంగిపోతే పునరావాసం కల్పిస్తామన్న ఎస్పీ కిరణ్ ఖరే

## సోమయ్య లొంగుబాటు వివరాలను వెల్లడించిన ఎస్పీ





ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

గత 32ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు మచ్చ సోమయ్య(62) అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ అలియాస్ సతీష్, డిసిఎస్ అండ్ ఇంచార్జ్ వ్యవసాయ విభాగం, సౌత్ బస్తర్ డివిసి, డికెయస్‌జడ్‌సి ఆఫ్ సీపీఐ మావోయిస్టు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఎదుట జిల్లా పోలీసు కార్యాలయంలో లొంగిపోయారు. ఈసందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే విలేకరుల సమావేశంలో మావోయిస్టు సోమయ్యకు సంబంధజంచిన వివరాలను వెల్లడించారు. మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్, అలియాస్ సతీష్(62)అనే మావోయిస్ట్ నేత జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందినట్లు తెలిపారు. జిల్లా కమిటీ సెక్రటరీ ర్యాంక్(డిసిఎస్) అండ్ ఇంచార్జ్ ఆఫ్ అగ్రికల్చర్ వింగ్, సౌత్ బస్తర్ డివిసి, డికెయస్‌జడ్‌సి ఆఫ్ సిపిఐ మావోయిస్ట్ల అని తెలిపారు. పార్టీ జీవితం..అప్పటి మహదేవపూర్ ఏరియా కమిటీ సెక్రటరీ గాలి ఆగయ్య అలియాస్ జనార్ధన్ ప్రేరణాత్మక మాటలతో సోమయ్య ప్రభావితం అయినట్లు తెలిపారు. 1990లో సిపిఐయం(యంఎల్) పిడబ్ల్యుజి యొక్క ఫ్రంటల్ ఆర్గనైజేషన్ అయిన రైతు కూలీ సంఘం(ఆర్‌సియస్)లో చేరినట్లు, 1992లో భూపాలపల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. జైలు నుండి విడుదలైన తర్వాత సోమయ్య 1993లో పెద్దారెడ్డి అలియాస్ వెంకన్న నేతృత్వంలోని మహదేవపూర్ ఏరియా కమిటీలో పార్టీ సభ్యునిగా సిపిఐ(యంఎల్) పిడబ్ల్యుజిలో చేరినట్లు తెలిపారు. 1995లో ఏరియా కమిటీ మెంబర్(ఏసియం)గా పదోన్నతి పొందినట్లు, 1998లో మహదేవపూర్ ఏరియా కమిటీలో కూకాటి వెంకటి అలియాస్ రమేష్ అలియాస్ వికాస్ నేతృత్వంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేసినట్లు తెలిపారు. సోమయ్య 2003ల 6 డివిజనల్ కమిటీ మెంబర్(డివిసియం) స్థాయికి పదోన్నతి పొందినట్లు, అదే సంవత్సరంలో మహదేవపూర్ ఏరియా కమిటీకా కార్యదర్శిగా నియమించబడినట్లు తెలిపారు. ఉత్తర తెలంగాణలో అణచివేత కారణంగా, 2007లో ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని దండకారణ్యంకు తమ షెల్టర్ జోన్‌గా మారినట్లు తెలిపారు. 2007లో ఉత్తర తెలంగాణ స్పెషల్ జోనల్ కమిటీ(ఎన్‌టిఎస్‌జడ్‌సి) నుండి దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ(డికెయస్‌జడ్‌సి)కి బదిలీ చేయబడినట్లు తెలిపారు. 2007లో సౌత్ బస్తర్ డివిసి, డికెఎస్‌జడ్‌సి యొక్క జనతన్ సర్కార్‌లో వ్యవసాయ విభాగం(కృషి విభాగ్) బాధ్యతలు అప్పగించబడ్డాయన్నారు. డికెఎస్‌జడ్‌సిలోని సౌత్ బస్తర్ ప్రాంతంలో ఆదివాసీల వ్యవసాయ పద్ధతుల పెంపునకు కృషి చేసినట్లు తెలిపారు. చెరువులను తవ్వడం ద్వారా నీటిపారుదల నీటి వనరులను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. జనతన్ సర్కార్ సభ్యులతో కూడిన చిన్న నీటి నిల్వలను సృష్టించి సౌత్ బస్తర్ డఅఈవీసీ ప్రాంతంలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు జనతన్ సర్కార్ కార్యకర్తల సహకారంతో దాదాపు 200బోర్‌వెల్‌లను తవ్వించినట్లు తెలిపారు. సోమయ్య మూడు దశాబ్దాల(32 సంవత్సరాలు) సుధీర్ఘ కాలంపాటు అండర్ గ్రౌండ్ క్యాడర్‌గా ఉద్యమంలో పని చేసినట్లు తెలిపారు.

### -నేరాలకు పాల్పడ్డ వివరాలు..

వివిధ నేరాల్లో పాల్గొన్నట్లు అందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ పూర్తిగా వెల్లడించారు. తెలంగాణ, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల్లో పలు హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు. 1998లో గండికామారం ఈఓఎఫ్‌లో పాల్గొన్నట్లు, ఘటనలో వెంకన్న అలియాస్ చిట్యాల దళం కమాండర్ మరణించినట్లు తెలిపారు. 2002లో సింగారం-పందిపంపుల ఈఓఎఫ్‌లో పాల్గొన్నట్లు, 2018లో ఈఓఎఫ్ దూలేడులో. 2024లో పాలగూడెం ఈఓఎఫ్‌లో పాల్గొన్నట్లు తెలిపారు.

### -ముఖ్యమైన బహిర్గతం..

60ఏళ్లపై బడిన సిపిఐ(మావోయిస్టు) సీనీయర్ కార్యకర్తలు చాలా మంది తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో పెరిగిన తీవ్రవాద వ్యతిరేఖ కార్యకలాపాల కారణంగా వైద్య సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో తగిన శ్రద్ధ లేదా చికిత్స పొందడంలేదని వివరించారు. ఇటీవలీ కాలంలో సిపిఃః(మావోయిస్ట్) ఆర్గనైజేషన్, ఎక్స్చేంజ్ ఆఫ్ ఫైర్ సంఘటనలు, అరెస్ట్‌లు మరియు క్యాడర్ యొక్క లొంగిపోవడం వంటి శ్రేణిలో కార్యకర్తల మరణం కారణంగా సౌనికంగా, సంస్థాగతంగా వెనుకబడిపోయినట్లు వివరించారు. పార్టీకోసం చాలా రిక్రూట్‌మెంట్‌లు దండకారణ్య(ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రం0 గిరిజన బెల్ట్‌ల నుండి జరుగుతాయని, ఇది కూడా పరిమాణాత్మకంగా మరియు గుణాత్మకంగా రోజురోజుకు తగ్గుతోందని అన్నారు. సిపిఐ మావోయిస్ట్ దాని మునుపటి బలమైన ప్రాంతాలపై నిరంతరం పట్టు కోల్పోతుందన్నారు. నిరంతర కూంబింగ్ ఈఓఎఫ్‌లు, అరెస్ట్‌లు మరియు లొంగిపోవడంతో మావోయిస్ట్ క్యాడర్‌ను కోల్పోవడం వలలన దాని పట్టు వేగంగా తగ్గుతోందన్నారు.

### -లొంగిపోవడానికి గత కారణాలు..

సిపిఐ(మావోయిస్ట్) సంస్థలో కొనసాగాడానికి సోమయ్య ఆరోగ్యం సహకరించపనందున, నవంబన్ 2023నెలలో, ఆరోగ్య సమస్యలు మరియు వృద్ధాప్యం కారణంగా లొంగిపోవడానికి ఎర్రాల్, ఎస్‌జడ్‌సియం, సౌత్ బస్తర్ డివిసి ఇంచార్జ్‌ని అనుమతి కోరినట్లు తెలిపారు. ఎర్రాల్, ఎస్‌జడ్‌సిఎం అదే ప్రతిపాదనను కేంద్ర కమిటీకి పంపినట్లు అప్పుడు కేంద్ర కమిటీ లొంగిపోవడానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకాల వైపు ఆకర్షితుడై కూడర్‌ను అప్పగించినట్లు తెలిపారు. తన కుటుంబ సభ్యులతో మంచి ఆరోగ్యంతో ప్రశాంతమైన జీవితాన్ని గడపడమన్నారు.

### -ముగింపు వ్యాఖ్యాలు..

60ఏళ్ల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సిపిఐ(మావోయిస్ట్)సీనీయర్ కార్యకర్తలు చాలా మంది తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని మరియు పెరిగిన ప్రజావ్యతిరేఖత కారణంగా వైద్య సదుపాపాయాలు అందుబాటులో లేకపోవడంతో తగిన శ్రద్ధ లేదా చికిత్స పొందడం లేదన్నారు.

### -ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో ఉగ్ర కార్యకలాపాలు..

సిపిఐ మావోయిస్ట్‌లో పనిచేస్తున్న యుజి క్యాడర్‌లు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందినవారు గాజర్ల రవి అలియాస్ గణేష్ అలియాస్ ఉదయ్ టేకుమట్ల మండలం వెళిశాల గ్రామానికి చెందిన వారు సిసిఎం, ఏఓబిఎస్‌జడ్‌సి కార్యదర్శి, సిఎంసి సభ్యుడు, గాజే రాజు అలియాస్ రవి చిట్యాల మండలం రామచంద్రాపూర్ గ్రామం, చెన్నూరి హరీష్ అలియాస్ రామన్న రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామానికి చెందినవారని తెలిపారు. అందరూ సిపిఐ మావోయిస్టు సాయుధ అండర్ గ్రౌడర్ క్యాడర్ అందరికీ ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న క్యాడర్ ప్రధానంగా జనజీవన స్రవంతిలో చేరాలని మరియు నిర్మాణాత్మక భాగస్వామ్యం మరియు తెలంగాణ రాష్ట్ర పునరావాస ప్రక్రియ నుండి ప్రయోజనం పొందడం ద్వారా రాష్ట్ర పురోగతిలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు.

మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అలియాస్ సురేందర్ అలియాస్ సతీష్(62)కు రూ.8లక్షల రివార్డు ఉందని అతనికి బ్యాంక్ చెక్కు ద్వారా పంపిణీ చేయబడుతుందని ఎస్పీ తెలిపారు. సరెండర్ పాలసీ ప్రకారం అతనికి తెలంగాణ రాష్ట్రం పూర్తి పునరావాసం కల్పిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ బోనాల కిషన్, డీఎస్పీ ఏ.సంపత్ రావు, భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల

# పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి



**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు, జనవరి 11, ప్రభాతవార్త :

కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి సంక్షేమ పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి, లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 16వ తేదీ నుంచి ప్రారంభించి 20వ తేదీ నాటికి పూర్తి చేయాలన్నారు. 16వ నుండి 18వ తేదీ వరకు ఫీల్డ్ పనులు పూర్తి చేసి, 19వ తేదీ నాటికి కార్యాలయంలో సమీక్ష జరిపి, తుది జాబితాను 20వ తేదీకి సమర్పించాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారు చేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి డిప్యూటీ తహసీల్దార్‌ను బాధ్యత వహించేలా నియమించాలని సూచించారు. డిప్యూటీ తహసీల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్, ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి, సరైన పద్ధతిలో సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపి ఓలు, ఈ డి ఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ స్థాయిలో మెరుగుపరచాలి...

## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు

ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, గోదావరి సంగమ తీరంలోని పుష్కర ఘాట్లను కాశి, హరిద్వార్, ప్రయాగ పుణ్యక్షేత్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. మే 15 నుంచి 26 వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి నది అంతర్వాహిని పుష్కరాల ఏర్పాట్ల పనులను సమీక్షించేందుకు శనివారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. పర్వదినాల సందర్భంగా చేసే ఏర్పాట్లలాగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలన్నిటిని అత్యాధునిక వసతులతో కళాత్మకంగా రూపొందిచాలని ఆదేశించారు. సరస్వతి పుష్కరాలు దేశంలో మరెక్కడా జరగవని, కాళేశ్వరం సంగమ స్థలంలో మాత్రమే వందల ఏళ్లుగా నిర్వహిస్తున్నారని ఆయన వెల్లడించారు. పుష్కరాల ఏర్పాట్లు, స్నాన ఘట్టాల ఆధునీకరణ, పారిశుద్ధ్య పనుల కోసం కేటాయించిన రూ.25 కోట్ల నిధులను సద్వినియోగం చేసి కాళేశ్వరం ప్రతిష్ఠ నలుదిశలా వ్యాపించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. తెలంగాణా, ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్రల కూడలిలో గోదావరి, ప్రాణహిత నదులు, అంతర్వాహినిగా సరస్వతి స్రవంతి కలిసే చోటు అత్యంత పవిత్రమైన సంగమమని ఆయన గుర్తు చేసారు. ´స్నాన ఘట్టాలను ఆధునికంగా నిర్మాణం చేయాలన్నారు. రోడ్ల పునర్మించడం, విస్తరించడం, మరమ్మతులు చేయాలని ఆదేశించారు. సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీము ను ఏర్పాటు చేయాలని సూచించారు. హెలికాప్టర్ జాయ్ రైడ్ల కోసం హెలిపాడ్లకు మరమ్మతులు చేసి మూడు హెలిప్యాడ్స్ సిద్ధం చేయాలని తెలిపారు. ఆలయ పర్యాటక ప్రదేశంగా కాళేశ్వరానికి చుట్టుపక్కల రాష్ట్రాల నుంచి ఏడాది పొడవునా భక్తులు వచ్చేలా రాజీ పడకుండా మౌలిక వసతుల నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. మంచి పేరున్న కన్సల్టెంట్ సంస్థలను నియమించుకునే స్వేచ్ఛ మీకుందని దేవాదాయ, నీటి పారుదల, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్, రెవిన్యూ, టూరిజం, ట్రాన్స్ కో, ఆర్టీసి అధికారులంతా సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లలో భాగస్వాములు కావాలని అన్నారు. కాళేశ్వరంలోని ఆర్టీసి బస్ స్టేషన్ ఉన్న ప్రదేశంలో అత్యాధునిక, ఆకర్షణీయమైన మోడల్ బస్ స్టేషన్ తయారు చేయాలని తెలిపారు. అత్యాధునిక వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేయాలని, వీటి ఏర్పాటు కోసం రూ.62 లక్షల నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. కొత్త జనరేటర్ లను కూడా కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. ఫిబ్రవరి 7 నుంచి 9 వరకు నిర్వహించనున్న కుంబాభిషేకం పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ కమిషనర్ ఇ.శ్రీధర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఎస్ ఈ దుర్గాప్రసాద్, టూరిజం ఎండీ ప్రకాశ్ రెడ్డి, ట్రాన్స్ కో ఎస్ ఈ మల్సూర్ నాయక్, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ నిర్మల, డిపిఓ నారాయణరావు, ఇరిగేషన్ ఇఇ తిరుపతి, డిపిఆర్వో శీలం శ్రీనివాసరావు, కాళేశ్వరం ఇఓ మారుతి, భూపాలపల్లి ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, డిఎం ఇందు, ఆర్టీసీ వరంగల్ రీజనల్ మేనేజర్ విజయభాను, దేవస్థానం పర్యవేక్షకులు శ్రీనివాస్, ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ పాల్గొన్నారు.



## ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాగుర్ల

*జనవరి 11, ప్రభాతవార్త బాలసముద్రం :*
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరె కులస్తుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్, ఆరె సంక్షేమ సంఘం



రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు కోరారు.ఆరెకుల విద్యావంతుల వేదిక క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడుతూ ఆరె కులస్తులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలె కృష్ణ, లడే శివ,జిల్లా నాయకులు నాగరాజు,శ్రీరామ్ తో పాటు పాల్గొన్నారు.

## 200 యూనిట్లు ఉచితం సరే...!

### అదనపు యూనిట్లకే చార్జీ విధించాలి

*జనవరి 11, పరకాల ప్రభాతవార్త*
అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో ఒకటైన 200 యూనిట్ల విద్యుత్ ఉచితం అని అమలు చేస్తోంది. ఇది సామాన్యులకు హర్షనీయమైంది. అందులో 200 యూనిట్లు దాటితే మొత్తం యూనిట్లకు చార్జీ వేస్తున్నారు. ఉచితంగా ఇస్తున్న 200 యూనిట్లు పోనూ, అదనంగా వాడిన యూనిట్లకు మాత్రమే చార్జీ విధించాలని మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉచిత యూనిట్లు పోనూ అదనపు యూనిట్ లకు చార్జీ వేస్తే సానుకూలంగా ఉంటుందని చెబుతున్నారు. ఒకవైపు ఉచిత విద్యుత్ అంటూ ఒక్క యూనిట్ పెరిగినా మొత్తం యూనిట్లకు చార్జీ వేయడం భారమవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో పాలకులు ఆలోచించాలని కోరుతున్నారు. అదనంగా పెరిగిన యూనిట్ల వల్ల ఖఉచితంఖ అనే అర్థతకు నోచుకోలేక పోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక్క పేరు మీద రెండు మీటర్లకు అనుమతించడం లేదని కొందరు చెబుతున్నారు. గతంలో ఎవరి పేరు మీద కరెంట్ మీటర్ పెట్టుకుంటే ప్రస్తుతం ఆ నివాసం ఉంటున్నవారు ఉచితానికి అర్హత కోలుపోతున్నారని సమాచారం. మీటరు ఎవరి పేరు మీద ఉన్నా నివాసస్థులకు వర్తింపజేయాలని అంటున్నారు. ప్రస్తుతం చలికాలం కావడంతో విద్యుత్ వినియోగం తక్కువగా అంటున్నారు. అదే మిగతా కాలాల్లో విద్యుత్ వాడకం పెరగడంతో భారమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. వేసవికాలంలో అయితే ప్రతి ఇంట్లో ఫ్యాన్ అత్యవసరమవుతుంది. కొందరు కూలర్లు, ఏసిలు లేనిదే ఉండలేని పరిస్థితి నెలకుంటుంది. కాగా పూర్వపరాలను పరిశీలించి అదనపు యూనిట్లకు మాత్రమే చార్జీ విధించాలని పలువురు వినియోగదారులు కోరుతున్నారు.

## డప్పు కళాకారుల కమిటీ ఎన్నిక.

*శాయంపేట,జనవరి 11, ప్రభాతవార్త:*
శాయంపేట మండలంలోని పత్తిపాక డప్పు కళాకారుల కమిటీని శనివారం శాయంపేట మండల ఎమ్మార్పీఎస్ శాయంపేట మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. డబ్బు కళాకారుల అధ్యక్షుడిగా తుడుం చంద్రమోళిని, ఉపాధ్యక్షుడిగా గజ్జి సాగర్, దైనంపెల్లి నిఖిల్, ప్రధాన కార్యదర్శిగా తప్పెట్ల మహేందర్ ని, సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డప్పు కళాకారులు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న నిరసన సభకి డప్పు కళాకారులం ఒక్కటై, మా డప్పుల మోతతో నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గజ్జి సదయ్య, పత్తిపాక ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు పోతుగంటి సాంబరాజు పాల్గొన్నారు



## క్యాష్ లెస్ ట్రీట్ మెంట్ స్కీమ్ పై హర్షం వ్యక్తం

*పరకాల జనవరి 11 (ప్రభాత వార్త )*
కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రవేశపెట్టిన రోడ్డు ప్రమాదాలకు సంబంధించి బాధితులకు, వారి కుటుంబాలకు ఆర్థిక



సహాయం కోసం క్యాష్ లెస్ ట్రీట్ మెంట్ స్కీమ్ పై బీజేపీ జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చుల్లో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ క్యాష్ లెస్ ట్రీట్ మెంట్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అయితే ఇది బాధితులకు ప్రమాదం జరిగిన మొదటి 7 రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇది పేద, బడుగు, బలహీన వర్గాల వారికి చాలా లాభదాయకంగా, ఉపయోగకరంగా ఉంటుందని ఇటువంటి మంచి పాలసీని తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, మంత్రి నితిన్ గట్కరీ కి పాలకుర్తి తిరుపతి ధన్యవాదాలు తెలిపారు.

## సంకీర్తన మండలి శోభాయాత్రను విజయవంతం చేయాలి

*పరకాల జనవరి 11 (ప్రభాత వార్త )*
ఈనెల 30న హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్ నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహించనున్న సంకీర్తన మండలి శోభాయాత్రను విజయవంతం చేయాలని వికాస



తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తి మార్గంలో ప్రయాణిస్తున్న వివిధ సంప్రదాయాలకు చెందిన కళారూపాలను పరిరక్షించుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని చిన్న జీయర్ స్వామి నిర్వహిస్తున్నారని అన్నారు.భక్తి కళా సంఘాలను సంఘటితం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో వికాస తరంగిణి బాధ్యులు ఆరుట్ల కేశవమూర్తి,ఆరుట్ల మాధవ మూర్తి, పోలు రాజేష్ కుమార్,నాగ బండి శివప్రసాద్, జనగాం సాంబయ్య, మునుకుంట్ల సతీష్ , పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

*పరకాల జనవరి 11 (ప్రభాత వార్త )*
స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పెద్ద మొత్తంలో సర్పంచులను గెలిపించుకొని, జిల్లాలో సత్తా చాటాలని పరకాల నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. శనివారం పరకాల పట్టణ, మండల నూతన అధ్యక్షుల విజయోత్సవ ర్యాలీ స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి బిజెపి కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాళీ ప్రసాదరావు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని స్థానిక ఎన్నికల గెలుపులో స్థానిక నాయకుల పనితీరుకు నిదర్శనమని అన్నారు. పార్టీలోని కార్యకర్తలు నాయకులు అందరూ కలిసికట్టుగా అభ్యర్థుల విజయానికి కృషి చేసి అత్యధిక పంచాయతి సర్పంచులు గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసర్ విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పి, నేడు ఖజానా ఖాళీ అని చెప్పడం సిగ్గుచేటన్నారు. భూమిలేని వారికి రూ.12 వేలు ఇస్తామని చెబుతున్న ముఖ్యమంత్రి, ఉపాధి హామీ కూలీలకూ వర్తింపచేయాలని డి మాండ్ చేశారు. ఆటోకార్మికులకు ఇస్తానన్న రూ.15వేలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అమలుకాని హామీలు ఇచ్చి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం కచ్చితంగా రైతుభరోసా రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, సీనియర్ నాయకులు మార్త రాజభద్రయ్య, మార్త బిక్షపతి, కుక్కల విజయ్ కుమార్, సంఘ పురుషోత్తం, ఆకుల రాంబాబు, యర్రం రామన్న, వెళిశెట్టి శారద,ఆర్ పి సంగీత, మిరుదొడ్డి నరేష్, శక్తి కేంద్రాల ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయండి నాభూమి లాక్కున్నారు....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*
మండలములోని దామెర గ్రామానికి చెందిన ఎండి.తహిరోద్దీన్ తండ్రి సర్వర్ మియా మరియు ఎండి అఫ్జల్ తండ్రి సర్వర్ మియా కు



సంబంధించిన 1:20 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన కొక్కో మల్లేశం కు గత 20 ఏండ్ల కింద 5ఖ26 ఐదు ఎకరాల. ఇరువైఆరు గుంటలు నా తండ్రి గారు వారి కి విక్రయించగా వారి కుమారులు శంకర్.రవి.తిరుపతి అనువారు నా తండ్రి అమ్మిన భూమి కంటే ఎక్కువ అనగా 1.20 దున్నుతున్నారని వారిని పెద్దమనుషుల సమీక్షాములో మాట్లాడిన వినిపించుకోవాడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ మా భూమి మాకు ఇప్పించాలని వారు మీడియా ద్వారా ఆవేదన వ్యక్తం చేస్తూ వివరించారు..

## ఎల్కతుర్తిలో ముగ్గుల పోటీలు....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*
మండల కేంద్రములో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కాకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గత వారం రోజుల నుండి సంక్రాంతి పండుగ పర్వ దిన ముగ్గుల పోటీలను నిర్వహించారు..ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్ర సేనా రెడ్డి తో పాటు శాంతాజి ఐకెపి సిబ్బంది మహిళా సంఘాల నాయకులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాలుగొని సంబరాలు చేసుకున్నారు గెలుపొందిన వారికి మొదటి రెండవ. మూడవ బహుమతులు అందించినట్లు వారు తెలిపారు....



# రోజుకో తీరు రోజుకో వేషం కడుపు తిప్పల కోసం "పగటి"బాగోతం....

ప్రభాతవార్త ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో గత పది రోజుల నుండి పగటి బాగోతం కళాకారులచే గ్రామంలో వివిధ వేషధారణతో గ్రామాల్లో




తిరుగుతూ డప్పు సప్పుల్లతో కులచారాల ప్రకారం పగటి బాగోతం కళాకారులుగా పిలవబడే వీరు సంవత్సరానికి ఒకసారి గ్రామాలలో తిరుగుతూ వివిధ వేషాదరణ అనగా. బాలనాగమ్మ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి లంబాడి పకీర్ వేషాలు దయ్యాలు చివరి రోజున కాళికాదేవి అమ్మవారి ఆశీస్సులతో గ్రామంలో తిరుగుతూ దయాభక్తితో అడుక్కొని జీవనోపాధి కోసం పాటుపడడం వారి యొక్క కులాచారణ అన్నట్లు వారు తెలిపారు... కొందరు గ్రామస్తులు వేషాధరన చూసి నివ్వరపోగా కొందరు డబ్బులు విస్తుంటే చివరి రోజున తీసుకుంటాం అనడం వారి ఆనవాయితీ గా వస్తుందని అని చెప్పుకొచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామ్ సింగ్ తో పాటు ఎడ్ల మహేందర్రెడ్డి కడారి బిక్షపతి నీ కలిసినట్లుగా వారు తెలిపారు

# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :

చేనేత కార్మికుల సంక్షేమ అభివృద్ధి కోసం ప్రభుత్వం 168కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని అమలు చేస్తున్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పద్మశాలి సంఘం మండలఅధ్యక్షుడు మచ్చ నిత్యానందం



ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిత్యానందం మాట్లాడుతూ పద్మశాలీ కార్మికుల ఆకలికేకలు లేకుండా తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం తీసుకున్న పద్మశాలి నేతన్నభరోసా, నేతన్నభద్రత, నేతన్నపొదుపు, నేతన్నభీమా ఇలాంటి పథకాలను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ఎల్లవేళలా పద్మశాలీల సహకారం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ మండలపార్టీ నాయకులు గోరంతల వీరన్న మాట్లాడుతూ బీదచేనేత కుటుంబాలకు చేయూత అందించేందుకు ముందుకు వచ్చిన రాష్ట్రా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సంబంధిత జిల్లా ఏ.డి స్థానిక బ్యాంకులలోనే కార్మికులు లావాదేవీలు చేసుకునే విధంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరి, పద్మశాలిసంఘ సభ్యులు అంకంసత్తయ్య, ఆనందం, బోగ శ్రీనివాస్, తలకొక్కుల రవీందర్, మాదాసు బిక్షపతి, సాంబారి నర్సింహులు, మడికొండ ఉప్పలయ్య, మామిడాల రాజు, బొల్లు యాదయ్య, పాము సత్యం, రామచంద్ర, గాజుల యాదగిరి, పిట్టలరాజేశం, గాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రజకసంఘం నూతన కమిటీ ఎన్నిక

బచ్చన్నపేట, జనవరి 11 ప్రభాతవార్త :

చాకలిఐలమ్మ పోరాట పటిమతో బచ్చన్నపేటలో మండలకేంద్రంలో రజకసంఘం నూతన కమిటీని నలభై మంది సభ్యులతో కార్యవర్గ నియామకం జరిగింది. రజక సంఘం అధ్యక్షులుగా మిల్లపురం చెన్నయ్య, ఉపాధ్యక్షులుగా పెల్లిమెల్లి సురేష్ బాబు, దేవరకొండ మల్లేష్, మిల్లపురం సిద్ధులు, దేవరకొండ లింగయ్య, ప్రధానకార్యదర్శిలుగా దేవరకొండ శ్రీనివాస్, పోచంపల్లి వెంకటేష్, కోశాధికారి మిల్లపురంరాజు, సలహాదారులు పోచంపల్లి రమేష్‌బాబు, పోచంపల్లి శ్రీనివాస్(బొంబాయి), దేవరకొండ బలరాం, యూత్ ప్రెసిడెంట్ పెల్లిమెల్లి భరత్, రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా, కమిటీ సమన్వయకర్త మినలాపురం సిద్ధులును ఎన్నుకున్నారు. ఈ మేరకు చాకలిఐలమ్మ నూతన రజకసంఘం అధ్యక్షులు మిల్లపురం చెన్నయ్య, ఉపాధ్యక్షులు పెల్లిమెల్లి సురేష్‌బాబు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే బచ్చన్నపేట మండలం రజకసంఘం గత 50సంవత్సరాల నుండి మంచి పేరు ప్రఖ్యాతలతో ముందుకు కొనసాగుతుంది కానీ కొద్ది రోజులుగా సంఘంలో జరుగుతున్న విభేదాల దృశ్య సంఘానికి అత్యంత సన్నిహితుడు చాలా కాలం సంఘానికి సేవలు అందించిన కీలక వ్యక్తి పోచంపల్లి అంజయ్య రెండు సంవత్సరాలక్రితం మరణించడంతో తనకు వారసులు లేకపోవడంతో ఇదే అదునుగా చేసుకొని ఓ వ్యక్తి సంఘంలోని కొంతమంది సభ్యులకు డబ్బులు, మద్యం ఆశ చూపించి వారిని తన వైపు తిప్పుకొని ఆస్తితోపాటు సంఘాన్ని తనగుప్పెట్లో తెచ్చుకున్నాడని వారు ఆరోపించారు. సంఘం పేరును భ్రష్టు పట్టించేలా సంఘంలోని కీలక వ్యక్తులుగా చలామణి అవుతున్న కొంతమంది రజక సంఘాన్ని తమ గుప్పెట్లో పెట్టుకోవడం కోసం వీరితోపాటు మరి కొంతమంది అండదండలతో డబ్బు, మద్యం, పరపతిని చూపించి వారిని మద్యానికి బానిసలుగాచేసి సంఘం సమస్యలపై ఎవరైనా మాట్లాడితే తాను చెప్పిన మాట వేదంగా ప్రశ్నించే వారిపై సంఘం నుండి బహిష్కరణ, జరిమానాలు వేస్తూ సంఘాన్ని ఏకచిత్రాధిపతిగా శాసిస్తున్నాడని ఆరోపించారు. బచ్చన్నపేట రజక సంఘంలోని సభ్యులు అందరూ కలిసి గతంలో సంఘం పేరుపై ఒక భవనం నిర్మించుకుంటే ఆ భవనం కూడా తన సొంతంగా భావించి సంఘంలోని సభ్యులని ఎవరిని అడగకుండా తన వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటూ ఆదిపత్యం చెలాయిస్తున్నాడని, ఎవరైనా అడిగితే వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ గత సంవత్సరంలో రజకుల కులదైవమైన ఈదమ్మ, మడేల్లయ్య గుడి నిర్మాణానికి జరిగిన లెక్కలు వచ్చిన విరాళాలు ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు చెప్పకుండా జాప్యం చేస్తూ కాలం గడిపేస్తున్నారు. దీనిపై ఎన్నిసార్లు ప్రశ్నించిన సమాధానం రాకపోవడంతో సంఘంలోని కీలక వ్యక్తులు అసంతృప్తితో చెంది చాకలి ఐలమ్మపేరు మీద బచ్చన్నపేట వీరనారి చాకలి ఐలమ్మ అనే పేరు మీద నూతన కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఇకనుండి ఈ సంఘానికి సంబంధించిన కార్యకలాపాలు కొనసాగిస్తామని సంఘానికి సంబంధించిన డబ్బులు లెక్కలు ఒక కమిటీ ఏర్పాటు చేసి దానిపై పూర్తి సమగ్ర విచారణ జరిపిస్తామని, రాబోయే కాలంలో సంఘం అభివృద్ధి కోసం రజకుల సమస్యలపై పోరాటం చేసి రజకుల హక్కులపై కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మినులాపురం కనకయ్య, పోచంపల్లి అంజయ్య, మినులాపురం శ్రీధర్, దేవరకొండ మల్లేష్,మేడ్చల్ మీ వెంకటయ్య, మినలాపురం రవి, మినలాపురం సాయిలు, మినలాపురం శ్రీహరి, మిలాపూర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# ఊర్లకు వెళ్లుతున్నారా... జరభద్రం..!

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి

రఘునాథపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :

సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులు ఉండడంతో చాలామంది ప్రయాణాలు చేస్తుంటారు.. అదే అదునుగా దొంగలు చేతివాడకం ప్రదర్శిస్తారు ఊర్లోకి వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని జనగామ రూరల్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతిపండుగ సందర్భంగా దొంగతనాలు జరగకుండా ఉండేందుకు నిరంతరం పోలీసులు అప్రమత్తంగా ఉంటున్నారని ఆయన అన్నారు. రాత్రి సమయంలో వీధుల్లో గస్తీని ముమ్మరం చేశామన్నారు. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. పోలీసుల సూచనలు దూర ప్రయాణాలకు వెళ్లేవారు తమఇంటి చిరునామా ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీస్ స్టేషను అధికారులకు తెలిపాలి. దీంతో వారు వెళ్లే పరిసర ప్రాంతాల్లో గస్తిని ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారుల రఘునాథపల్లి చిన్న పెండ్యాల, నిడిగొండ, నెల్లుట్ల బైపాస్ వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ద్విచక్ర వాహనాలు, కార్ల ఇంటి ఆవరణంలోనే పార్కింగ్ చేసుకోవాలని రోడ్డుపై ఉంచకూడదని, ప్రతిరోజు పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తూ మద్యం తాగి పట్టుబడిన వారిని జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా అనుమానితులు కనబడితే వెంటనే పోలీసులకు వందకు ఫోన్ సమాచారం అందించాలని కోరారు. ఇటీవల దొంగతనాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు.




# గ్రామంకోసం పాటుపడుతున్న యువతకు ఎమ్మెల్యే ప్రశంస

తరిగొప్పుల, జనవరి 11 ప్రభాతవార్త :

అక్కరాజుపల్లి రెయిన్బో యూత్ గ్రామ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ శాసనసభ్యుడు పల్ల రాజేశ్వర్‌రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి గ్రామానికి కావాల్సిన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంకోసం రెయిన్బో యూత్ చేసిన సేవలను ప్రశంసిస్తూ గ్రామానికి సంబంధించిన సమస్యలను తీర్చేందుకు సానుకూలంగా స్పందిస్తూ, ఎంఎల్ఏ యూత్ సభ్యులను శాలువాతో సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో జొన్నగోని రాజు, భోగం అనూప్, మంచినీళ్ల హరి, అక్తర్, పాల్గొన్నారు.



# గౌడకులస్తులు ఐకమత్యంతో ముందుకుసాగాలి

రఘునాథపల్లి, జనవరి 11 ప్రభాతవార్త :

గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకుసాగాలని గోపా జిల్లా అధ్యక్షుడు మేకలపోతుల అంజనేయులుగౌడ్ అన్నారు. మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శనివారం గోపాసభ్యులు, గౌడ సంఘం పెద్దలతో కలిసి ఆయన గోపా నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం గోపా మండల అధ్యక్షుడు పుల్ల రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో




అంజనేయులుగౌడ్ మాట్లాడుతూ గౌడకులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గోపా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదవ తరగతి గౌడ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తామన్నారు. సర్వాయి పాపన్న స్ఫూర్తిగా సమస్యల పరిష్కారం కోసం ఏకతాటిపై ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు. మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, నాయకులు మల్కపురం లక్ష్మయ్యగౌడ్, నామాల బుచ్చయ్యగాడ్, గైని శ్రీనివాస గౌడ్, ముప్పిడి శ్రీనివాస గౌడ్ కుర్ర సురేందర్ గౌడ్. కోళ్ల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**గూడూరు, జనవరి 11, ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశగా ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఎమ్మెల్సీ రవికుమార్, ఎస్టీఓ ఎండి రఫీలు కోరారు.



డిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో, వేతనాలు, ఇతర బిల్లుల విషయంలో ఎలాంటి సహకారం అవసరం ఉన్నా తమను సంప్రదించి సమస్యలు పరిష్కరించు కోవచ్చన్నారు. డిటిఎఫ్ మండల ప్రతినిధి గజ్జి మల్లేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న చరిత్ర డిటిఎఫ్‌కు ఉందని, తమది వృతి నిబద్ధత, సామాజిక భాధ్యత కలిగిన సంఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సదాశివ, సంఘ భాధ్యులు దూప్‌సింగ్, శ్రీనివాస్, హరిశంకర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ పీజీ మహిళాకళాశాలలో ముగ్గులపోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 11 ప్రభాతవార్త :**

యూనివర్సిటీ పీజీ మహిళా కళాశాలలో ముగ్గులపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్



డాక్టర్ మధుశ్రీ విచ్చేసి ముగ్గులపోటీలను పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానంచేశారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ మధుశ్రీ మాట్లాడుతూ రంగవల్లులతో కళాశాల ఆవరణలో సంక్రాంతి వాతావరణాన్ని



కళాశాలకు తీసుకొచ్చినట్లుందని చెప్పారు. యూత్ ఫెస్టివల్, సంక్రాంతిని దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ముగ్గులు ఎంతోచూడముచ్చటగా ఉన్నాయని అందర్నీ ఆకర్షించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మోకు దెబ్బ క్యాలెండర్‌ను ఆవిష్కరణ చేసిన ఎక్సైజ్ సీఐ

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంవత్సర 2025-26 క్యాలెండర్‌ను స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ నరేష్‌రెడ్డి శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రావని, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సోల్తి సారయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్యగౌడ్, సలహాదారులు రామగోని సుధాకర్‌గౌడ్, చీకటి చిరంజీవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పస్వామి ఇరుముడి కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో కన్యస్వామి వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్‌కుమార్, దుగ్గొండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు,



వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల్ల నరేష్‌ల ఇరుముడి కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, దుగ్గొండి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ద్యాగం శివాజీ, బండారి ప్రకాష్, మైదం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో రోడ్డు పనులను ప్రారంభించిన డా.మోహన్‌రావు

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**

పట్టణంలోని 11వ వార్డులో కూరగాయల మార్కెట్ పెద్ద కాలువ నుండి



సంజీవని ఆశ్రమం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను డా.మోహన్‌రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంప సునీత, రఘునాథ్, మున్సిపల్ ఏఈ, వరంగల్ జిల్లా గ్రంధాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, వేల్పుల కన్నయ్య, సంగెపు శ్రీధర్, యాదగిరి, గిరి, గంప రామకృష్ణగౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన వీరమల్ల వీరయ్య మృతి చెందగా మన బంధుత్వం అనే గ్రూప్ రూపకర్త కొండ రమేష్ విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు గ్రూప్ ద్వారా సేకరించిన రూ. 18500 శనివారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవ్వరికి ఏఆపద వచ్చిన, ఆదుకోని సంఘటన జరిగిన నిరుపేదలకు కచ్చితంగా సహాయం అందిస్తాం అంటున్నారు. ఇందుకు సహకరించిన బొమ్మెర మునీష్, చంద్రుగొండ వాస్తవ్యులు మామిడి రమేష్, చంద్రయ్యపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## సామాజిక బాధ్యతతో మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

**నర్సంపేట, జనవరి 11, ప్రభాతవార్త**

మానవ అక్రమ రవాణా ఘోరమైన నేరం అని దీనిని అరికట్టుటకు సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో చేయి చేయి కలిపి కలిసికట్టుగా కృషి చేయాలని సిఐ రమణమూర్తి అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన



దినోత్సవం సందర్భంగా స్వయం కృషి సోషల్ వర్క్, ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటి సహకారంతో సీఐ, ఎస్ఐ రవికుమార్‌ల చేతుల మీదుగా అక్రమ రవాణా అవగాహనకు సంబంధించిన కరపత్రాలు, వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో చేయి చేయి కలిపి కలిసికట్టుగా మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు కృషి చేయాలని, వ్యాపారంలో కొనేవారు, అమ్మేవారు, వస్తువులు ఉన్నట్లుగానే మనవ అక్రమ రవాణాలో మనుషులే వస్తువులుగా అమ్మకం చెంది మోసపోవడం చాలా దారుణమైన విషయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్యాకుమార్ జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి

**దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సందర్భంగా బందువుల ఇండ్లకు ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి దొంగల పట్ల జాగ్రత్తగా ఉండాలని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గృహ యజమానులు ఇంటికి తాళం వేసి, ఇంటి చుట్టు పక్కల వారికి సమాచారం తెలియజేయాలని అన్నారు. విలువైన వస్తువులను ఆభరణాలను తమ వెంట తీసుకెళ్లాలని అన్నారు. ఎవరైనా కొత్త వారు కనపడినా అపరిచిత వ్యక్తులు కనపడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వందకు కాల్ చేయాలన్నారు. దుగ్గొండి ఎస్ఐకి తెలుపాలన్నారు. 8712685022, 8712685232 నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## సంక్రాంతి పండుగలో జాగ్రత్తలు వహించాలి: ఎస్ఐ గోవర్ధన్

**నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ సెలవు దినాలను ప్రజలు జాగ్రత్తగా జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ వీ.గోవర్ధన్ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. పండుగ సెలవుల సందర్భంగా బంధువులు, చుట్టాల ఇండ్లకు వెళ్లే ముందు ఇంటికి తాళం వేసిన పిదప చుట్టు పక్కల వారికి తాము వెళుతున్నట్లు వారికి తెలియజేయాలని ఆయన కోరారు. ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను బంగారు ఆబరణాలను, డబ్బులను తమ వెంట తీసుకెళ్లాలని ఆయన సూచించారు. అపరిచిత వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలన్నారు. ఈ విషయాలపై మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు తెలియజేసే విధంగా దండోరా వేయించారు. మండల ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ కోరారు.



## ఘనంగా పతంగుల పండుగ

*నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కారుణ్యాజ్యోతి హైస్కూల్‌లో శనివారం సంక్రాంతి



సీజన్‌లో వచ్చే పతంగుల పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలోని సాంప్రదాయ బద్ధమైన రంగవల్లుల కార్యక్రమం ఏర్పాటు చేసిన అంనతరం విద్యార్థులచే పతంగులను ఎగురవేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మాంజా దారం వద్దు మన దేశ నూలు దారమే ముద్దు అనే నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, కరస్పాండెంట్ మరియాదాస్, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రంగు రంగుల పతంగులను ఆకాష విహారం చేయించడం పలువురిని ఆకట్టుకున్నాయి.

## 100 కాల్‌తో కాపాడిన పోలీసులు

*దుగ్గొండి, జనవరి 11, ప్రభాతవార్త*

ఆపదలో ఉన్న వ్యక్తి వంద ఫోన్ కాల్ చేయడంతో స్పందించిన



పోలీసులు ఆ వ్యక్తి ప్రాణాన్ని కాపాడిన సంఘటన మండల కేంద్రంలో శనివారం నెలకొంది. నల్లబెల్లి మండలం గుండ్లపహాడ్ బట్టుతండాకు చెందిన తేజావత్ ప్రకాష్ కుటుంబ గొడవలు కాగా దుగ్గొండి మండల కేంద్రం పెద్ద చెరువు వద్ద పురుగుల మందు తాగడానికి ప్రయత్నం చేశాడన్నారు. ఇది గమణించిన స్థానికులు 100 నెంబర్‌కు ఫోన్ కాల్ చేయగా వెంటనే స్పందించి 108కి సమాచారం ఇచ్చి అట్టి వ్యక్తిని ఆసుపత్రికి తరళించారన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన పెద్ది

*నల్లబెల్లి, జనవరి 11, ప్రభాతవార్త*

నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగాని



సూరయ్య నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్లను ముద్రించగా నల్లబెల్లిలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నివాసంలో ఆయన చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శరీర అవయవ దాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా పెళ్ళి ఉపేందర్ రెడ్డి నియామకం

*ప్రభాతవార్త ప్రతినిధి , వరంగల్*

తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల రాష్ట్ర అసోసియేషన్ ఏర్పాటు జరిగింది. ఈ సమావేశం అమీర్ పేట లోని అపోలో స్పెక్ట్ర హాస్పిటల్ లో జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల నుండి వచ్చిన సభ్యులు వారి వారి అభిప్రాయాలు తెలియజేశారు. రాష్ట్రం లో సంఘాన్ని బలోపేతం చేయాలని సభ్యులు అన్నారు. అనంతరం రాష్ట్ర కమిటీని నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా వరంగల్ కి చెందిన పెళ్ళి ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా గొంగళ్ళ అశోక్, కార్య నిర్వాహక అధ్యక్షులు గా కొన్ రెడ్డి మల్ల రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడు గా గంజి ఈశ్వర లింగం, గౌరవ అధ్యక్షులుగా డా. దాసరి ప్రసాద్ రావు, అసోసియేట్ అధ్యక్షులు గా నాగేశ్వర్ రావు, డా. పరికి పండ్ల అశోక్, చల్ల రాంచరణ్, కోశాధికారి గా లింగాల విజేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా చారు గుంట్ల నర్సింహ రావు, బానోత్ ప్రేమ్ లాల్, వెంకట్ రమణ, తాటి పల్లి జనార్ధన్ రెడ్డి, కొలను పాక లక్ష్మి నర్సయ్య, ఉపాధ్యక్షులు గా చంద్ర శేఖర్, భోగి సుజాత, మునిగాల పద్మ, నాగేశ్వర్ రావు, ఖుర్షీద్ పాషా, కరేటి శంకర్ రావు, మంద రవీందర్, ప్రచార కార్యదర్శి గా కామిడి సతీష్ రెడ్డి, వారణాసి మోహన్, నరేందర్, ఆడేపూ రాజేంద్ర ప్రసాద్ గౌరవ సలహా దారులు గా రాధా కృష్ణ నియామకం అయ్యారు. ఈ సంధర్భంగా డా ప్రసాద్ రావు మాట్లాడుతూ రాష్ట్రం లో కుల సంఘాల సహకారం తీసుకుని నేత్ర, శరీర అవయవ దాతల అసోసియేషన్ ను బలోపేతం చేయాలని అన్నారు. యువత కి అవగాహన కల్పించడానికి ముందు వుండాలని కోరారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మల్ల రెడ్డి గత రెండు ఏళ్ళ నుండి జరిగిన కార్యక్రమ నివేదికను ప్రవేశ పెట్టారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు సామాజికవేత్త పెండ్లి ఉపేందర్రెడ్డి పలువురు అభినందించారు




## ఓబన్న విప్లవ యోధుడు ఆయన పుట్టిన రోజు జరుపుకోవడం ఆనందదాయకం ...వల్లెపు యాదగిరి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలం వడ్డెర కులసంఘం మండల అధ్యక్షులు. వల్లేపు యాదగిరి. ఆధ్వర్యంలో.. వడ్డే ఓబన్న జయంతోత్సవం కేక్ కటింగ్ పండ్ల పంపిణీ. చేశారు. వడ్డెర సంఘం యాదగిరి మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఆనాటి స్వతంత్ర సమర యుద్ధ వీరుడు. 19వ శతాబ్దం. 19 45 1947 నాటి బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా వడ్డెర జాతి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న సమరకాలి పోరాటం భారతదేశంలో ప్రత్యేక వెలిగిన యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న గారి జయంతిని మన మండల కేంద్రంలో జరుపుకోవడం ఆనందదాయకమని సందర్భంగా అన్నారు ఈ వేడుకలకు ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ కుల సంఘాలు ఘనంగా తరపుకుని ఓబన్న పుట్టినరోజు వేడుకలలో భావాస్తులైనందుకు ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాలు చేసుకోవడం ఆనందదాయకమని వల్ల యాదగిరి సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బొంకూర్ రాజు కాంగ్రెస్ పార్టీ ఎలుకతుర్తి టౌన్ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ బిజెపి మండల నాయకులు మూషిక వెంకటేష్ యాదవ్ పండుగ వెంకన్న భవన నిర్మాణ సంక్షేమ మండలి మండల అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య బుద్ధిష్టు సొసైటీ రాష్ట్ర నాయకులు కామెర లక్ష్మణ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సాతూరి వెంకన్న వికలాంగుల సంక్షేమ మండలి మండల కన్వీనర్ అంబాల సంతోష్ ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు గోడిశాల ప్రదీప్ గౌడ్ బొల్లె పోగు ప్రణయమ రియు వడ్డెర సంఘం నాయకులు గండికోట జంపయ్య రాజయ్య కంది కొమ్మరాజుల వెంకటేషము హుస్నాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహూ సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు..



## స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న...

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

బ్రిటీష్ ప్రభుత్వ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన మహావీరుడు వడ్డే ఓబన్న...సంచార జాతులను ఒక్కతాటిపై నడిపిన మహావీరుడు, పోరాట యోధుడు వడ్డే ఓబన్న...తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధులను ప్రజలకు తెలియజేయాలని గొప్ప ఉద్దేశంతో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతి వేడుకలను జిల్లా కలెక్టరేట్ (ఐడిఓసి) భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సభా కార్యక్రమాన్ని బి.సి. సంక్షేమ అధికారి రవీందర్ ఓబన్న చిత్ర పటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ అధికారి మాట్లాడుతూ. సంచారజాతి వడ్డెర కులానికి చెందిన ఓబ న్నబ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీనంలో ఉన్న సమయంలో ప్రారంభమైన ఘర్షణలు, సాయుధ పోరాటాలుగా మారాయన్నారు. పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో, వడ్డెర్లు, బోయలు, చెంచులతో కూడిన సంచార తెగలసైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న వీరత్వం సంచారజాతి వడ్డెరకులానికి కాకుండా, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభించిందన్నారు. ఈసందర్భంగా నివాళులుఅర్పిస్తూ అతని త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శివరాత్రి సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు శివరాత్రి కుమార్, కార్యదర్శి పల్లపు యాదగిరి, వడ్డెర కుల సంఘం సభ్యులు నాయిబ్రాహ్మణ కుల సంఘం వైస్ ప్రెసిడెంట్ అభిలాష్, జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయాలి

*మరిపెడ,జనవరి11,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను చర్చించి పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రాష్ట్ర రెండవ మహాసభలను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. శనివారం మున్సిపాలిటిలోని విశ్రాంతి భవన్‌లో సంబందిత వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19న మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి అహర్నిశలు కృషిచేస్తున్న మున్సిపల్ కార్మికులను పట్టించుకున్న వారే లేరన్నారు. పాలకుల సన్మానాలు, సత్కారాలతో కార్మికుల పొట్ట నిండదని, వారి వేతనాలు పెంచి రెగ్యులర్ చేసినప్పుడే వారికి నిజమైన సంతోషం అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలన్నారు. ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ. 26000అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు బానోత్ రాంలాల్, బిక్షం, వెంకన్న, హరి, బావ్‌సింగ్, రాములు, మోహన్, వెంకన్న, శివాజి, ప్రసాద్, మహేందర్, నీలమ్మ, పద్మ, విజయ, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

<u>*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*</u>

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లాలోని క్యాంపుకార్యాలయంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, సంబంధిత జిల్లా అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్‌లతో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు (రేషన్‌కార్డులు), ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్తఆహార భద్రతకార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా, మండల స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని, క్రియాశీల పాత్రను పోషించాలని పేర్కొన్నారు.

**-రైతు భరోసా పథకం..:**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు రూ.6వేల చొప్పున రెండు విడతలుగా రూ. 12వేల భూభారతి (ధరణి) పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా చెల్లిస్తుందని, అలాగే ఇళ్లు (లేదా) కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్ భూములు, లేఅవుట్ చేసిన భూములు, నాలా కన్వర్షన్ చేసిన భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, గోదాములు నిర్మించిన భూములు, వివిధ ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములు, రాళ్ళు, రప్పలు, గుట్టలతో నిండి, సాగుకు అనువుగా లేని భూములను గుర్తించి, తొలగించాలని సూచించారు. ఈ నెల 14, 15వ తేదీల్లో ఈ భూముల వివరాలను సేకరించాలని, 16వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామాల వారీగా ఏఈఓ, ఆర్ఐ, సర్వేయర్ లు ఒక బృందంగా ఏర్పడి, కలిసికట్టుగా పనిచేయాలని, ఇందుకోసం ఆయా మండలాల తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి బాధ్యులుగా ఉంటారని, వారు సంయుక్తంగా జాబితాలోని అన్ని సర్వే నంబర్ లను క్షేత్రస్థాయిలో సందర్శించి, వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను ధృవీకరించుకోవాలని ఆదేశించారు. 3 లేదా 4 గ్రామాలకు కలిపి ఒక మండల స్థాయి క్లస్టర్ నోడల్ అధికారిని నియమించాలని, అలాగే ఈ ప్రక్రియ మొత్తాన్ని మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులన్నీ క్రోడీకరించుకోవడంతో పాటు గ్రామాల మ్యాపులను పరిశీలించాలన్నారు. ఈయోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా రూపొందించాలని, ఈ జాబితాను గ్రామ సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతనే వెల్లడించాలని తెలిపారు.

**-ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం..:**

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపథకంకింద భూమిలేని వ్యవసాయకూలి కుటుంబానికి రూ.6వేల చొప్పున రెండు విడతలుగా రూ.12వేల నగదుసాయం అందించనున్న నేపథ్యంలో 2023-24 సంవత్సరానికి గాను కనీసం 20రోజులు ఉపాధిహామీ పని దినాలు పూర్తిచేసుకున్న భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇందుకోసం రాష్ట్రస్థాయి నుంచి జిల్లాల వారీగా వచ్చిన ముసాయిదా అర్హుల జాబితాలో లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో భాగంగా ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును, ఆధార్ కార్డుతో లింక్ చేయాలని, లేని వాటిని నవీకరించాలని, ఈ ప్రక్రియకు బాధ్యులుగా ఎంపిడిఓ ఉంటారని, ఎంపిడిఓలు, ఎంపిఓలు సమన్వయంతో పనిచేయాలని, అలాగే ప్రతి గ్రామ సభల్లో ఈ జాబితాను ప్రచురించాలని, చదివి వినిపించాలని, ఎలాంటి అపోహలు తలెత్తకుండా గ్రామ సభల్లో చర్చించి, ఆమోదించడం జరుగుతుందని సూచించారు. ఒకవేళ ఏమైనా అభ్యంతరాలు గ్రామ సభల్లో వస్తే, వాటిని స్వీకరించి, పరిశీలించి, పది రోజుల్లోగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**-కొత్త రేషన్ కార్డులు..:**



కొత్తఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (1,78,000) గ ్ ృ ఎ ్ ౌ ల ు ఉన్నాయన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం పరిశీలించాలని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), డీసీఎస్ఓ పర్యవేక్షకులుగా వ్యవహరించాలని, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపాలిటీలో మునిసిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా ఉంటారని, అలాగే భూములు, ఆదాయం తదితర అంశాలను రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు గుర్తించాలని, పంచాయతీ కార్యదర్శులు కుటుంబాల వివరాలను సేకరించాలని సూచించారు. అందుకు సంబంధించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫార్మ్ లో కుటుంబాల సమగ్ర వివరాలను తప్పులు లేకుండా నమోదు చేసి, ఈ ముసాయిదా జాబితాను గ్రామ, వార్డు సభల్లో ప్రదర్శించాలని, చదివి వినిపించాలని, చర్చించిన తర్వాతే అమోదించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

**- ఇందిరమ్మ ఇళ్ల పథకం..:**

ఇందిరమ్మ ఇళ్లపథకం కింద జీఓ నంబర్ 7ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న గృహాలు, ఇళ్లు లేనివారు, పూరిగుడిసెలు ఉన్నవారు, అద్దె ఇళ్లలో నివాసం ఉన్నవారు, నిర్మాణానికి స్థలం ఉన్నవారు అర్హులను తెలిపారు. ఇందులో భాగంగా మట్టి గోడలు, పైకప్పు లేని గృహాలు, వితంతువులకు, భూమిలేని వ్యవసాయ కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో సర్వే చేసిన దానిలో మొత్తం (32,448) కుటుంబాలను అర్హులుగా గుర్తించామని పేర్కొన్నారు. ఇందుకోసం ఈ నెల 18లోగా ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్ లాగిన్ లలో ఎటువంటి లోపాలు దొర్లకుండా సూపర్ చెక్ ను పూర్తిచేయాలని ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒకటే ఇల్లు కేటాయించేందుకు గాను ఏఐ, జియో ట్యాగింగ్ ద్వారా డీడూప్లికేషన్ చేయాలని సూచించారు. అలాగే ఏమైనా పొరపాట్లు ఉంటే పీడీ హౌసింగ్ కు పంపించాలని, వివరాలను సరిదిద్దేందుకు ఎడిట్ ఆప్షన్ కల్పించినట్లు వివరించారు. అదే విధంగా గ్రామ సభల నిర్వహణకు యాక్షన్ ప్లాన్ ను తయారు చేయాలని, గ్రామ సభలకు ఆర్ఐ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి బృందంగా ఏర్పడాలని, వార్డు సభలకు వార్డు అధికారి, డిప్యూటీ తహసీల్దార్, ఏఈ బృందంగా ఉండాలని, 4 (లేదా) 5 గ్రామాలకు కలిపి క్లస్టర్ వారీగా ఎంపిడిఓ, తహసీల్దార్, సూపరింటెండెంట్ సమన్వయ బృందంగా నియమించాలని సూచించారు. ఈ మొత్తం సంక్షేమ పథకాల ప్రక్రియలు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ ప్రక్రియకు సరిపడా కంప్యూటర్ లను ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్ లను అందుబాటులోకి తీసుకోవాలని, ప్రతి క్లస్టర్ వారీగా ఒక సిస్టమ్ ఉండాలన్నారు. అలాగే ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రతులను, గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ జూమ్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే అండ్ ల్యాండ్స్ మన్యంకొండ, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిప్యూటీ తహసీల్దార్ లు, ఆర్ఐలు, ఏఈఓలు, సర్వేయర్‌లు, పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

<u>*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*</u>

తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మికులకు శుభవార్త తెలిపి వారి జీవితాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి యావత్ చేనేత (నేతన్నల )బిడ్డల తరపునా వ్యక్తిగతం గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కరీంనగర్ జిల్లా చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ ఒక ప్రకటనలో తెలిపారు. త్రిఫ్ట్ పథకాన్ని ఫిబ్రవరి 1 వ తేదీనుండి అమలు జరిగేలా జిఓ పునః ప్రారంభిస్తూ ఇచ్చినందుకు, త్రిఫ్ట్ పథకంలో ఉండి మగ్గం నేస్తున్నా చేనేత కార్మికులకి వయస్సు తో సంబంధం లేకుండా 5 లక్షల భీమా వర్తింప చేస్తున్నందుకు, నేతన్నకు భరోసా కార్యక్రమం ద్వారా మగ్గానికి 24 వేలు, నేత కార్మికునికి 18 వేలు, అనుబంధ పనులు చేసే కార్మికులకు 6 వేలు సంవత్సరానికి ప్రకటించి చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మా కార్మికుల విన్నపాలు విని ముఖ్యమంత్రి కి వివరించి ఈ పథకాలు ప్రవేశపెట్టుటకు కృషి చేసిన మంత్రి కొండా సురేఖకి కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి పథకాలకు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చేనేత పద్మశాలి సమాజ అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## పార్టీ కోసం పనిచేసే నాయకులకు పదవులు ఇవ్వాలి

### -- అధిష్టానాన్ని కోరిన బిజెపి నాయకులు

<u>*కమలాపూర్, ప్రభాత వార్త:*</u>

పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు మాత్రమే పార్టీ పదవులు ఇవ్వాలని కమలాపూర్ మండల బీజేపీ



నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేస్తున్న వ్యక్తులను నియమించవద్దని వారు పార్టీ నాయకత్వాన్ని కోరారు. కమలాపూర్ లోని కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కమలాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం మండల పార్టీకి సంబంధించిన వ్యక్తులతో సంబంధం లేకుండా పేర్లు ఖరారు చేయవద్దని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే వారికే పదవి అప్పగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మోటం సంపత్, కొండం శ్రీనివాస్, చేలిక శ్రీనివాస్, రాజేందర్, సమ్మిరెడ్డి, పిల్లి సతీష్, లీడర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి...

### -- కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య

<u>*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*</u>

హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం కౌశిక్ రెడ్డి పైన దాదాపు 30 తప్పుడు కేసులు నమోదు చేశారని అసత్య ఆరోపణలు చేయడం జరిగిందని, ఆయన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వానికి భేషరతుగా క్షమాపణ




చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షుడు మొలుగూరి సదయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ ను పేల్చేస్తానని అనగా ఆరోజు తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ శాసనసభ్యులుగా ఎన్నికల ప్రచారంలో నియమాలు ఉల్లంఘించినందుకు శాసనసభ్యులుగా గెలిచిన తర్వాత ఒక శాసనసభ్యులు మాట్లాడే విధంగా కాకుండా అన్ పార్లమెంటరి విధానాన్ని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, రాష్ట్ర ముఖ్యమంత్రి పై తప్పుడు ఆరోపణలు చేసి అతడు చట్టాన్ని ఉల్లంఘించినందుకు మాత్రమే అతనిపైన ప్రవర్తన పైననే కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.

## బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా కొలకాని రాజు

<u>*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*</u>

జమ్మికుంట బిజెపి పార్టీ పట్టణ నూతన అధ్యక్షుడిగా కొలకాని రాజును నియమించారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ నూతన అధ్య క్షుడిగా నియామకమైన కొలకాని రాజు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పట్టణ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి,



బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డికి, జమ్మికుంట బూత్ అధ్యక్షులందరికీ, సినియర్ నాయకులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.